అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
గురువారం 23-2-2023
సంపుటి : 9 సంచిక : 53
Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar
www.navatelangana.com
12 పేజీలు వెల : 6.50

రూ.4 లక్షల కోట్ల సంపద ఆవిరి



సెన్సెక్స్ 928 పాయింట్లు ఫట్

- బేరుమన్న మదుపర్లు
- అథమ స్థాయికి అదానీ స్టాక్స్



ముంబయి : భారత స్టాక్ మార్కెట్లు అమ్మకాల ఒత్తిడితో కుప్పకూలాయి. అంతర్జాతీయ ప్రతికూలాంశాలకు తోడు ఆర్థిక కార్యకలాపాల్లో అనిశ్చిత్తి, ఎఫ్ఐఐలు తరలిపోవడం, రూపాయి విలువ పతనం తదితర అంశాలు వరుసగా నాలుగు రోజూ సూచీల పతనానికి ప్రధాన కారణమయ్యాయి. బుధవారం ప్రారంభం నుంచి తుది వరకు సూచీలు ఒత్తిడిలోనే కొనసాగాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 1000 పాయింట్ల మేర క్షీణించి.. 60వేల మార్క్ దిగువకు చేరడంతో.. మదుపర్ల సంపద లక్షల కోట్లు ఆవిరయ్యింది. బీఎస్ఈ సెన్సెక్స్ తుదకు 928 పాయింట్లు ...5లో



ఆధార్‌తోనే బువ్వ...

మిడ్ డే మీల్స్‌లో మోడీ సర్కార్ కోత!

- విద్యార్థుల ఆధార్ వివరాలు కోరిన కేంద్రం
- బడుగుల బిడ్డలపై సదువుల బండ
- ఆ ఆలోచనే విరమించుకోవాలి : సామాజిక కార్యకర్తలు



బతుకుబండి లాగటమే కష్టమవుతుంటే..సర్కారు బడుల్లో పెట్టే మధ్యాహ్న భోజనమైనా తిని బిడ్డలు బాగుపడతారు..అని అనుకుంటున్నారు పేదలు. కానీ మోడీ ప్రభుత్వానికి ఇవేం పట్టవు. పైసలుంటే కార్పొరేట్ బడుల్లో చదువుకోండి. అంతేకానీ మీకు సబ్సిడీలు,సంక్షేమ పథకాలు అమలు చేయటం అసాధ్యమంటోంది. ఎన్నికలొచ్చిపుడు మాత్రం కటాఫ్ డేట్లు పెట్టి మరీ పేదల ఓట్లేసుకోవటం కామన్ అయిపోయింది. తాజాగా ఆధార్ లింకు చేసి..మీడ్ డే మీల్స్‌ను ఎత్తేసే కుట్రలకు దిగుతోంది. ఇది పేద కుటుంబాలను చదువులనుంచి దూరం చేయటమే నని సామాజికవేత్తలు ఆక్షేపిస్తున్నారు



న్యూఢిల్లీ : దేశంలోని అనేక ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో మిడ్‌డే మీల్స్ అమలు ఇప్పటికీ సమస్యగానే మిగిలి ఉన్నది. ఈ పథకం అమలులో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కొన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అందించడంలో యంత్రాంగాలు విఫలమవుతున్నాయి. ఇలాంటి తరుణంలో కేంద్రం చర్య ఇప్పుడు కలవరానికి గురి చేస్తున్నది. ఈ పథకాన్ని ఆధార్‌తో అనుసంధానం చేసే యోచనలో ఉన్నట్టు తెలుస్తున్నది.

దేశంలోని ప్రతి ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో ఆధార్‌తో ప్రామాణీకరించబడిన విద్యార్థుల సంఖ్య మరియు ప్రతి ఒక్కరికి అందించే భోజనాల సంఖ్యపై కేంద్రం నెలవారీ అప్‌డేట్‌లను కోరింది. ఇప్పుడిదే పేద వర్గాలకు చెందిన విద్యార్థులు, వారి కుటుంబాలలో భయాలను రేకెత్తిస్తున్నది. కేంద్రానికి చెందిన పీఎం పోషణ్ పోర్టల్‌లో తప్పనిసరిగా డేటాను అప్‌లోడ్ చేయాలనే ప్రభుత్వ ఆదేశంతో ఆందోళనలు నెలకొన్నాయని నిపుణులు, సామాజిక కార్యకర్తలు అంటున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) కింద ఆధార్ ఆధారిత వేతన చెల్లింపులపై ఇటీవల కేంద్రం తీరు నేపథ్యంలో మిడ్ డేమీల్స్‌పై ఈ అనుమానాలు బలపడుతున్నాయని తెలిపారు.

ఇటు ఆధార్ అనుసంధానంపై ఆందోళనలు వెలువడుతున్నప్పటికీ సంబంధిత విభాగాలు మాత్రం స్పష్టతను ఇవ్వడం లేదు. పాఠశాల విద్యా కార్యదర్శి సంజయ్ కుమార్‌కు ఈ విషయంలో ఈ-మెయిల్ పంపినా సమాధానం లేదని సామాజిక కార్యకర్తలు అన్నారు. మధ్యాహ్న భోజనానికి ఆధార్ లింక్ చేయడం వినాశకరమైనదని సామాజిక కార్యకర్త నిఖిల్ డే అభిప్రాయపడ్డారు. దేశంలో చాలా మంది పిల్లలు ఇంకా ఆధార్ కోసం నమోదు చేసుకోలేదని తెలిపారు. ఉచిత పాఠశాల విద్య ఒక హక్కు అనీ, దాన్ని లాభదాయకంగా చూడొద్దని సుప్రీంకోర్టు స్పష్టం చేసిన విషయం విదితమే. అయినా మోడీ ప్రభుత్వం మీడ్ డే మీల్స్ కు ఆధార్ లింక్ చేయటం లాంటి చర్య.. ఏదైనా చట్ట విరుద్ధం అని, ఏ పాఠశాల ప్రయోజనం అయినా ఆధార్‌పై షరతులు విధించబడదని ఆర్థికవేత్త, పబ్లిక్ పాలసీ నిపుణుడు జీన్ డ్రేజ్ అన్నారు.

ఆధార్-ప్రామాణీకరించబడిన విద్యార్థుల సంఖ్య, జిల్లా అధికారుల నుంచి ప్రతి పాఠశాలకు వచ్చిన నిధులు, నెలలో ఖర్చు చేసిన నిధులు, ఈనెలలో వడ్డించిన భోజనం ...2లో



చివరికి..



గతేడాది కంటే రెండింతల సాగు

- రెండోస్థానంలో తెల్ల బంగారం
- మిగతా పంటలపై ఆసక్తి చూపని అన్నదాత
- ప్రభుత్వ ప్రోత్సాహకాలు, భరోసా ఏది?
- దెబ్బతింటున్న పంటల సమతుల్యత

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో దారులన్నీ వరి సాగు వైపే పోతున్నాయి. గతేడాది యాసంగి సీజన్‌తో కంటే ఈసారి రెండింతల విస్తీర్ణంలో వరి సాగైంది. ఇది రికార్డు స్థాయిలో నమోదైనట్టు ప్రభుత్వం లెక్కలు చెబుతున్నది. ఆ తర్వాతి స్థానంలో తెల్లబంగారంగా పిలువబడుతున్న పత్తి పంటపై అన్నదాతలు మక్కువ చూపుతున్నారు. మిగతా మొక్కజొన్న, జొన్న, సజ్జ, పప్పుధాన్యాలు, మిల్లెట్స్, పండ్లు, కూరగాయల సాగువైపు అంతగా ఆసక్తి చూపడం లేదు. ఇటువంటి పరిస్థితులకు రాష్ట్ర ప్రభుత్వ అనుసరిస్తున్న వైఖరే కారణమని వ్యవసాయ నిపుణులు అంటున్నారు. ఒకవైపు ప్రభుత్వ ప్రోత్సాహకాలు కొరవడటం, మద్దతు ధరలు లేకపోవడం...మరోవైపు అడవి పందులు, కోతుల బెడద తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. దీంతో రాష్ట్రంలో పంటల సమతుల్యత దెబ్బతింటున్న పరిస్థితులు నెలకొన్నాయి.

పంటల ప్రణాళిక ఏది?

రాష్ట్ర ప్రభుత్వానికి శాస్త్రీయమైన పంటల ప్రణాళిక లేదనే చెప్పవచ్చు. రాష్ట్రంలో నేల స్వభావం, ఏయే నేలల్లో ఏ పంటలు వేయాలో, ఏ పంటలకు కావాల్సిన ప్రోత్సహకాలను ఇస్తుందో ముందుగా ప్రణాళిక రూపొందించాల్సి ఉన్నది. ఇవేవీ పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం 2018-19లో వరి, పత్తి సాగుపై విస్తృత ప్రచారాన్ని నిర్వహించిన సంగతి తెలిసిందే. దీంతో రైతులు ఆ పంటలను సాగు చేశారు. వరి, పత్తి విషయంలో యంత్రీకరణ, కలుపుతీత మిషన్లు, కలుపు మందుల వినియోగం, వాటికి ధర గ్యారంటీ ఉన్నది. పత్తి వాణిజ్య పంట కూడా కావడంతో రైతులు సాగు చేస్తున్నారు. గతంలో మొక్క జొన్నను మార్క్‌ఫెడ్ కొని పౌల్ట్రీ రైతులకు సరఫరా చేసేది. కోళ్ల దాణా ...5లో



ఢిల్లీ మేయర్ షెల్లీ

- 15 ఏండ్ల తర్వాత బీజేపీని ఊడ్చేసిన చీపురు

న్యూఢిల్లీ: ఢిల్లీ నగరపాలిక పీఠం ఆమ్ ఆద్మీ పార్టీకి దక్కింది. ఆప్ మేయర్ అభ్యర్థిగా షెల్లీ ఒబెరాయ్ ఎన్నికయ్యారు. కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య బుధవారం జరిగిన ఢిల్లీ మేయర్ ఎన్నికలో ఆప్ అభ్యర్థి ...5లో

వందమంది మోడీ, షాలు వచ్చినా అడ్డుకోలేరు



- వచ్చేది కాంగ్రెస్ పాలనే : ఖర్గే

కొహిమా : వందమంది మోడీ, షాలు అడ్డుపడినా కాంగ్రెస్ ప్రభుత్వం అందించే ప్రజాస్వామ్యయుత పాలనను అడ్డుకోలేరని పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ...5లో

వేధింపులు తట్టుకోలేక...



- ఎంజీఎంలో పీజీ వైద్య విద్యార్థిని ఆత్మహత్యాయత్నం
- ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని తల్లిదండ్రుల ఆరోపణ

వివరాలు 7లో

కుల వివక్షపై తొలి అడుగు

- వివక్షను నిషేధిస్తూ ప్రవాస భారతీయురాలి ప్రతిపాదన..ఆమోదం
- అమెరికా చరిత్రలోనే ప్రథమ నగరంగా నిలిచిన సియాటెల్



వివరాలు 5లో



భౌ..భౌ

వీధికుక్కల స్వైర విహారం

- పిల్లల రక్తం చూస్తున్న శునకాలు
- హైదరాబాద్, రంగారెడ్డి, కరీంనగర్ జిల్లాల్లో ఘటనలు
- తీవ్రంగా గాయపడుతున్న బాలలు

నవతెలంగాణ-ఎల్బీనగర్ / బోడుప్పల్/ రాజేంద్రనగర్

వీధి కుక్కల దాడులు ఎక్కువవయ్యాయి. మూడ్రోజుల కిందట హైదరాబాద్ అంబర్‌పేటలో బాలునిపై దాడి చేసి లాక్కెళ్లిన దారుణ ఘటన కండ్ల ముందు కదలాడుతుండగానే.. బుధవారం మూడు జిల్లాల్లో పిల్లలు, వృద్ధురాలిపై కుక్కలు దాడులు చేశాయి. వివరాలిలా ఉన్నాయి.. హైదరాబాద్ కొత్తపేట డివిజన్ మారుతినగర్‌లో ఆడుకుంటున్న పిల్లలపై నాలుగు వీధి కుక్కలు దాడి చేయగా రిషి అనే నాలుగేండ్ల బాలుడు గాయపడ్డాడు. కుటుంబసభ్యులు వెంటనే అతన్ని ఆస్పత్రికి తరలించారు. ఆ తర్వాత అధికారులకు ఫిర్యాదు చేయగా.. బుధవారం రెండు కుక్కలను పట్టుకున్నారు. అయితే, జంతు ప్రేమికులమంటూ కొందరు వచ్చి వారికి డబ్బులు ఇవ్వడంతో ఆ రెండు కుక్కలను పక్క గల్లీలో వదిలేసి ...5లో

కాళేశ్వరం తరహాలో పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు



తెలంగాణకు గుజరాతీ కంపెనీలు

- ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కేంద్రంగా సీతారాంపూర్
- త్వరలో సీఎం కేసీఆర్ భూమి పూజ : ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్

నవతెలంగాణ- షాబాద్

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాను సస్యశ్యామలం చేసే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును కాళేశ్వరం తరహాలో పూర్తి చేస్తామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. బుధవారం రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం చందనవల్లిలో వెల్‌స్పన్ టెక్స్‌టైల్స్ పరిశ్రమలో వెల్సన్ అడ్వాన్స్ మెటీరీయల్స్ సెకండ్ యూనిట్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. గుజరాత్‌లో ప్రారంభించాల్సిన కంపెనీలు చందనవల్లిలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సీతారాంపూర్ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కేంద్రంగా మారబోతోందని చెప్పారు. ఐదేండ్ల కింద చందనవల్లిలో ఎలాంటి కంపెనీలు లేవని, ప్రస్తుతం రాష్ట్రంలోనే అతి పెద్ద కంపెనీలు చందనవల్లిలో ఏర్పాటు అవుతున్నాయని, భవిష్యత్‌లో మరిన్ని కంపెనీలు రాబోతున్నాయని చెప్పారు. సీతారంపూర్‌లో ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కంపెనీకి త్వరలో సీఎం కేసీఆర్ భూమి పూజ చేయనున్నారని తెలిపారు. వెల్సన్ కంపెనీలో 25 వేల మంది వరకు ఉపాధి లభిస్తుందన్నారు. కొత్తగా ప్రారంభించిన యూనిట్‌తో మరో 10వేల మందికి ఉపాధి లభిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో రూ.3వేల నుంచి 5వేల కోట్ల పెట్టుబడులు ...5లో


పశుమిత్రలను వర్కర్లుగా గుర్తించాలి

- పని భద్రత, బీమా సౌకర్యం కల్పించాలి : రాష్ట్ర పశుమిత్రల వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు జె.వెంకటేష్



నవతెలంగాణ - అడిక్‌మెట్

పశుమిత్రలను వర్కర్లుగా గుర్తించి పనికి తగిన వేతనం ఇవ్వాలని తెలంగాణ పశుమిత్రల వర్కర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జె.వెంకటేష్ డిమాండ్ చేశారు. తెలంగాణ పశుమిత్రల రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో వ్యవసాయ రంగం అత్యంత కీలకమైందని, వ్యవసాయానికి పాడి పరిశ్రమ ...5లో



అదానీ మోసాలకు అంతేలేదయా..!.



ఆస్ట్రేలియాలోనూ బాధితులు

- ప్రజల రిటైర్మెంట్ పొదుపులు ప్రభావితం
- పెద్ద ఎత్తున పెట్టుబడులతో భారీగా నష్టం
- అదానీ గ్రూపు స్టాక్స్‌లో ఏర్పడిన క్షీణతే కారణం
- వెల్లడించిన 'ది గార్డియన్' పత్రిక

న్యూఢిల్లీ : అదానీ బాధితుల చిట్టా భారత్‌కు మాత్రమే పరిమితం కాలేదు. కేంద్రం సాయంతో ఆయన వ్యాపారాలు విదేశాలకు పాకిన విధంగానే.. అక్కడ కూడా బాధితులు పెరుగుతున్నారు. హిండెన్ బర్గ్ పరిశోధక నివేదిక బయటకు వచ్చిన అనంతరం అదానీ గ్రూపు కంపెనీ నష్టాల్లో కొట్టుమిట్టాడుతున్న విషయం విదితమే. ఫలితంగా భారత్‌లోని పెట్టుబడుదారులు లక్షల కోట్ల రూపాయల మేర నష్టపోయారు.



ఈ విషయం ఇటు భారత పార్లమెంటులో తీవ్ర చర్చకు దారి తీసింది. ప్రతిపక్షాలు మోడీ సర్కారును ప్రశ్నించాయి. సుప్రీంకోర్టు సైతం దేశంలోని పెట్టుబడిదారుల రక్షణ విషయంలో కేంద్రం స్పందనను కోరిన విషయం తెలిసిందే. ఈ తరుణంలో 'ది గార్డియన్' పత్రిక అదానీ కంపెనీకి సంబంధించిన ఇంకో విషయాన్ని బయటకు తీసుకొచ్చింది. అదానీ బాధితులు భారత్‌కు మాత్రమే పరిమితం కాలేదనీ, ఆస్ట్రేలియాలోనూ ఉన్నారని వివరించింది.



పెట్టుబడులకు భారీ దెబ్బ

'ది గార్డియన్' పత్రిక కథనం ప్రకారం.. మోడీ సర్కారు ఇచ్చిన విపరీతమైన స్వేచ్ఛ అదానీ వ్యాపార విస్తరణకు కారణమైంది. దేశీయంగానే కాదు.. విదేశాల్లోనూ పెట్టుబడులు పెట్టడం.. పోర్టులు చేజిక్కించుకోవడం.. ఆకాశమే హద్దుగా విపరీతమైన లాభాలను గడించింది. ఆస్ట్రేలియాలను బొగ్గు గనులతో పాటు ఒక పోర్టును సైతం అదానీ గ్రూపు నిర్వహిస్తున్నది. దీంతో అదానీ గ్రూపు కంపెనీలకు మంచి పేరు వచ్చింది. ఆస్ట్రేలియా నుంచి అదానీ సంస్థల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయి. అయితే అదానీ గ్రూపు కంపెనీ స్టాక్స్‌లో ఏర్పడిన క్షీణతతో ఆస్ట్రేలియా ప్రజల రిటైర్మెంట్ పొదుపులు ...2లో

అనర్థాలను అరికట్టడంలో కనిపించని భారతీయత

మొన్న దేశ ప్రధాని మోడీ బెంగుళూరులో మాట్లాడుతూ రక్షణ విమాన రంగంలో దేశం స్వాలంబన దిశగా ఉందని అన్నారు. దిగుమతుల స్థాయి నుండి ఎగుమతుల స్థాయికి చేరుకున్నామని సెలవిచ్చారు. ఫిబ్రవరి 14 వాలంటైన్ డే అని, ఇది ప్రాశ్చాత్య దేశాలు ఆచరిస్తున్న సంస్కృతి దీనికి భిన్నంగా కౌ హగ్ డే నిర్వహించాలని సర్క్యులర్ జారీ చేసి విమర్శలు రావడంతో తర్వాత ఉపసంహరించుకోవడం జరిగింది. వాస్తవానికి దేశం అగ్రగామిగా ఉన్నది నిరుద్యోగం, పేదరికం, నీచత్వం, దారిద్ర్యం, జీవన ప్రమాణాలు దిగజారడం, అనారోగ్యం, అవిద్య, దివాళాకోరుతనం, అజ్ఞానం, కాలుష్యం, అభద్రతా భావం, ఆహార కల్తీ, విదేశీ వస్తువులను దిగుమతి చేసుకోవడంలో, మేధో వలసలు ఎక్కువగా ఉన్న సంగతి ప్రపంచానికి మనం చెప్పక్కర్లేదు. అధిక ద్రవ్యోల్బణం గరిష్ట స్థాయికి నిరుద్యోగం, ప్రజాస్వామ్యం అణచివేత విద్వేష రాజకీయాలు రూపాయి విలువ భారీగా పతనం కుప్పకూలిన ఆర్థిక వ్యవస్థ సమాజంలో విభజన దేశ భద్రతలో వైఫల్యం ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, సహనం లేకుండా పోవడం ఈ నవ వసంతాలలో ఎక్కువగా ఉన్న సంగతి ప్రజలు తెలుసుకుంటున్నారు. ప్రతి అడ్డమైన పనికి దేశభక్తి, దేశ సంస్కృతి ముడిపెట్టి ప్రచార ఆర్భాటాలకు పరిమితమైన ప్రభుత్వాన్ని చూస్తున్నాం. సంవత్సరానికి తృణధాన్య సంవత్సరంగా నామకరణం చేశారు. తృణధాన్యాలు పండించే రైతుకు ప్రోత్సాహకం లేకుండా చేసి వినియోగ పంటల నుండి వాణిజ్య పంటలకు మారే దుస్థితి వచ్చింది. దేశ రాజధానిలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 500 దాటింది. ప్రపంచంలో నివాసయోగ్యం కాని నగరాలు ఏవైనా ఉన్నవా అంటే దీనికి సమాధానం ఢిల్లీ అని చెప్పవచ్చు. గత ఎనిమిది సంవత్సరాలుగా ఇదే పరిస్థితి. ఢిల్లీ, యూపీ, హర్యానా పంజాబ్ రాష్ట్రాలలో పంటలను తగులపెట్టడం వలన అలాగే పరిశ్రమల నుండి వెలువడుతున్న విష వాయువుల వల్ల విపరీతమైన దుస్థితి ఏర్పడింది. ఈ పాపం నాది కాదు అంటే నాది కాదని రాష్ట్రాలు ఒకరి మీద ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నాయి. దేశ సాగు భూముల్లో సేంద్రియ కర్బనం తగ్గిపోతున్నది. మితిమీరిన క్రిమిసంహారక మందులు వాడటం వలన భూములు నిస్సారం అవుతున్నాయి. భూసారం గురించి మంచి వ్యవసాయ పద్ధతులు పాటించే వారు కరువయ్యారు. కలుపు నివారణకు బ్యాన్ చేసిన గ్లైసిల్, పెండ మీథేన్, స్టాంప్ లాంటి భయంకర రసాయనాలు వాడటం జరుగుతున్నది. ప్రజల ఆరోగ్య అలవాట్లలో మార్పు తీసుకురావాల్సిన ప్రభుత్వాలు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నాయి. మనం తీసుకునే ఆహారమే మన ఆరోగ్యానికి పునాది'- వాటిలో ప్రొటీన్స్, కార్బోహైడ్రేట్స్, విటమిన్స్, మినరల్స్ వంటి పోషకాలన్నీ ఉండాలి. మనిషి మానసికంగా శారీరకంగా ఎదిగేందుకు ఎంతో ఉపకరిస్తాయి. ఈ రకమైన సమతుల ఆహారాన్ని తీసుకోలేని స్థితే పోషకాహార లోపానికి దారితీస్తుంది. పోషకాహార లోపం కేవలం ఆరోగ్యపరమైన సమస్య మాత్రమే కాదు వ్యక్తి, కుటుంబం, సమాజంపైనా ఇది విస్తృత దుష్ప్రభావాన్ని చూపుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది. ఈ లోపాలు అధికోత్పత్తిని దెబ్బతీసి పేదరికాన్ని పెంచుతాయి. ప్రతిరోజూ సమతుల ఆహారం అందితేనే ప్రజలు ఆరోగ్యంగా ఉన్నట్లు. పోషకాహార లోపం లోపిస్తే ప్రజల జీవన ప్రమాణాలు క్షీణిస్తాయి.

దేశంలో పౌష్టికాహార సమస్య

పౌష్టికాహార లోపాన్ని జయించడానికి దేశంలో ప్రజలు భజనలు చేయాలని పిలుపునిచ్చారు మోడీ. దేశంలో సరైన తిండిలేక చిన్నారులు పిట్టల్లా రాలిపోతున్నారు. పిల్లలకు మూడు పూటలా తిండిలేక దీనస్థితిలో కడు పేదరికంలో బతుకీడుస్తున్న కుటుంబాలు కోకొల్లలు. కేంద్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలన కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నామని గొప్పగా ప్రచారం చేస్తున్నది. కానీ చిన్నారులు పొత్తి కడుపుల్లోనే చిదిమిపోతున్నారనే నిజం చాలా మందికి తెలియదు. ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాల్లో పోషకాహార లోపం సమస్య ఉంది. కానీ ఈ సమస్య తీవ్రత మన దేశంలో అధికంగా ఉంది. ఉండవలసిన బరువుకంటే తక్కువ బరువు ఉన్న పిల్లలు 40శాతం ఇండియాలోనే ఉన్నట్లు సర్వేలు చెబుతున్నాయి. ప్రతి ఏటా మన దేశంలో సగంవరకూ




శిశుమరణాలు పౌష్టికాహార లోపంవల్లే సంభవిస్తున్నాయి. మహిళల్లో కూడా పౌష్టికాహార లోపం సమస్య తీవ్రంగా ఉండి, 56శాతం మంది రక్తహీనతతో బాధపడుతున్నట్లు సర్వేలు తెలియజేశాయి. దీనికి కారణం పేదరికం, నిరక్షరాస్యత, ఎక్కువగా ఉన్న కుటుంబాల పిల్లల్లో పౌష్టికాహార లోపాలు ఎక్కువగా ఉన్నాయి.

రాజకీయ లబ్ధితోనే ఆర్థిక సంక్షోభం

ప్రపంచ ఆకలి సూచికలో 129వ స్థానం, ఆర్థిక సూచికలో 108వ స్థానం, మానవ అభివృద్ధి సూచికలో, సంతోష సూచిక, ఆరోగ్య సూచిక ఎప్పుడూ వంద స్థానానికి తక్కువ లేకుండా చేసుకుంటున్నాం. రూపాయి విలువ దిగజారలేదని డాలర్ విలువ పటిష్టమైందని ఆర్థిక మంత్రి సెలవిస్తారు. ఆర్థిక సంక్షోభం అంటే కొన్ని ద్రవ్యపరమైన ఆస్తులు ఉన్నట్టుండి తమ నామమాత్ర మూల్యాన్ని కోల్పోయే విస్తృతమైన పరిస్థితి. స్టాక్‌మార్కెట్లు కుప్పకూలిపోవడం, ఆర్థిక బుడగలు పేలిపోవడం, ద్రవ్య (కరెన్సీ) సంక్షోభం, ప్రభుత్వం తాము చేసిన అప్పులు చెల్లించకపోవడం మొదలైనవి ఆర్థిక సంక్షోభం కిందికి వస్తాయి. చాలామంది ఆర్థికవేత్తలు ఆర్థిక సంక్షోభాలు ఎందుకు ఏర్పడతాయి, వాటిని ఎలా నివారించాలనేందుకు అనేక సిద్ధాంతాలు ప్రతిపాదించారు. కానీ వాటి శాస్త్రీయత మీద ఆర్థికవేత్తలకు ఏకాభిప్రాయం లేదు. అప్పుడప్పుడు ఆర్థిక సంక్షోభాలు ఏర్పడుతూనే ఉన్నాయి. ఆర్థిక నిర్వహణలో శ్రీలంక ప్రభుత్వం చేసిన తప్పిదాలే ఆ దేశాన్ని ఇవాళ అత్యంత దీన స్థితిలో నెట్టాయి. రాజకీయ లబ్దే ప్రధానంగా జాతీయ ప్రయోజనాలను మరుగుపడిన చోట ఇలాంటి ఉత్పాతాలే మిగులుతాయి. పాఠం నేర్వకపోతే ఏ దేశమైనా మునగక తప్పదు. మన దేశంలో ఆర్థికవృద్ధి అంచనాలు గత రెండు సంవత్సరాలుగా పేలవంగా ఉన్నాయి. ఉద్యోగాలు సృష్టించటమనేది ప్రభుత్వానికి ఎదురయ్యే అతి పెద్ద అవరోధంగా ఉంటుంది. జనాభా రీత్యా ప్రపంచంలో రెండో అతిపెద్ద దేశంగా భారతదేశం తన యువ కార్మిక శక్తిని ఇముడ్చుకోవాలంటే ఏటా 1.20కోట్ల ఉద్యోగాలు సృష్టించాల్సి ఉంటుంది. అయితే 2016 నవంబర్‌లో చేసిన పెద్దనోట్ల రద్దు దెబ్బకు కుదేలైన చిన్న వ్యాపారాలపై జీఎస్‌టీ అమలుతో మరోసారి గట్టి దెబ్బతిన్నాయి. వాటిలో చాలా వ్యాపారాలు మూతపడ్డాయి. ఫలితంగా లక్షలాది మంది, ప్రత్యేకించి అసంఘటిత రంగంలో వారు ఉద్యోగాలు కోల్పోయారు. దేశంలో వ్యవసాయం, నిర్మాణ రంగం, చిన్న పరిశ్రమలు అతిపెద్ద ఉద్యోగ రంగాలు. ఎందుకంటే కార్మికశక్తి ఎక్కువ అవసరమైన రంగాలవి. కానీ ఈ మూడు రంగాలూ ఇటీవలి సంవత్సరాల్లో ఉద్యోగాలు సృష్టించలేక పోతున్నాయి. మన దేశానికి స్వతంత్రం వచ్చాక వృత్తిదారుల బతుకులు ఉన్నత స్థితికి చేరాల్సిందిపోయి, నీచ స్థితికి చేరడం మొదలయింది. కాదేదీ కల్తీకి అనర్హం. దేశంలో రోజు రోజుకూ ఆహార కల్తీ ఎక్కువ అయిపోయింది. ఏది కొనాలి అన్నా, తినాలి అన్నా భయపడే రోజులు వచ్చాయి. వారి వ్యాపారం పెంచుకోవాలి అని ప్రజల ఆరోగ్యాలతో ఆడుకుంటున్నారు, దీంతో వారి వ్యాపారమే కాదు ఆస్పత్రులు కూడా నిండిపోతున్నాయి. డాక్టర్లకు కూడా ఈ ఆహార కల్తీ బాగా కలిసి వస్తుంది అని చెప్పాలి. టీ, కాఫీ, పాలు, తేనె, పిండి, నూనెలు, మాంసం, కంది పప్పు, మిరియాలు, జీలకర్ర, బియ్యం ఇలా నిత్యం వినియోగించుకునే అన్ని పదార్థాలు కాదేది కల్తీకి అనర్హం అన్నట్టుంది పరిస్థితి. కాసుల కక్కుర్తితో కొందరు వ్యాపారులు సరుకులు కల్తీ చేస్తుండడం, వినియోగదారుల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతీస్తోంది. నకిలీ వస్తువులను నియంత్రించాల్సిన విభాగాలు బలోపేతం చేయడంలో ప్రభుత్వం విఫలమవుతూ ఆహార పదార్థాలపై పన్నుల రూపంలో వసూలు చేస్తున్న మొత్తంలో నామ మాత్రపు సొమ్మునైనా కల్తీ నియంత్రణ, నిరోధానికి ఖర్చు పెట్టడం లేదన్న ఆరోపణలున్నాయి. నకిలీ సరుకులపై న్యాయ స్థానాలు స్వయంగా కేసుల్ని స్వీకరించి, మొట్టికాయలు వేసినా, అధికార యంత్రాంగం మందగమనం వీడలేదు. కల్తీ వస్తువులను విక్రయించే వారిపై దాడులు తూతూ మంత్రమే అవుతున్నాయి. ఈ అనర్థాలను అరికట్టినప్పుడే దేశం ఆరోగ్య సమాజంగా నిలబడుతుంది.

- డాక్టర్ యం. సురేష్‌బాబు



'చేతిలో సెల్ - హెల్‌లో హెల్త్'

నేటి ప్రపంచానికి పెను సవాలుగా పరిణమించిన నూతన నిశబ్ద సమస్య సెల్ వినియోగం. ఎంతో మందికి దోహదం చేస్తుంది అని భావించిన సెల్‌ఫోన్ నేడు ఇదో పెద్ద హెల్ ఫోన్‌గా మారుతుంది. ముఖ్యంగా యువత జీవితాలను ప్రభావితం చేస్తోంది. శారీరక మానసిక అనారోగ్యాలకు కారణమవుతున్నది. మనదేశంలో సగటున యువత రోజుకు 9గంటలకు పైగా సెల్ వాడుతున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. 5 గంటలు దాటి సెల్‌ఫోన్ వాడితే "సెల్ అడిక్షన్"గా భావించాలని మానసిక వైద్య నిపుణులు సూచిస్తున్నారు. 8-12 సంవత్సరాల పిల్లలు రోజుకు 8గంటలు సెల్‌ఫోన్ వాడుతున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. దేశంలో 4.7శాతం జనాభా రోజుకు 9గంటలు పైబడి సెల్‌ఫోన్ మత్తులో జోగుతున్నారు. దీంతో భవిష్యత్తులో యువత శారీరక, మానసిక అసహజ లక్షణాలతో అనారోగ్యాలకు గురవుతున్నారు అని వైద్యులు హెచ్చరిస్తున్నారు. భవిష్యత్తులో భారత్‌లో ప్రజలు 12శాతం సెల్‌ఫోన్‌కు అడిక్టెడ్‌గా మారనున్న నేపథ్యంలో ఇకనైనా తల్లిదండ్రులు తమ పిల్లల సెల్‌ఫోన్ వినియోగంపై దృష్టి సారించాలి. లేకపోతే పెను అనారోగ్యాలకు తోపాటు, చెడు ప్రభావాలకు గురయ్యే అవకాశం కనపడుతుంది. ఇప్పటికే బ్రిటన్‌లో 10శాతం జనాభా సెల్‌ఫోన్ అడిక్టెడ్ అయ్యారని సమాచారం.

సెల్‌ఫోన్ వినియోగంతో ప్రపంచ కుగ్రామంగా మారి, అనేక సదుపాయాలు, నూతన ఆవిష్కరణలు మనకు అందుబాటులోకి వచ్చాయి. కానీ అదే సమయంలో యువత, పిల్లలు సోషల్ మీడియాలో సంచరిస్తూ వారి భవిష్యత్తును పణంగా పెట్టడం వలన కెరీర్ పాడుచేసుకుంటున్నారు. కరోనా కాలంలో "ఆన్‌లైన్ చదువులు" పేరిట సెల్‌ఫోన్ ప్రతీ ఒక్కరికీ చేరువైంది. ముఖ్యంగా విద్యార్థుల చేతిలో ఆయుధంగా మారింది. చదువుల మాట అలా ఉంచితే, ఎక్కువ మంది వీడియో గేమ్స్, రకరకాల వెబ్ సైట్లు చూస్తూ కాలక్షేపం చేయటం జరుగుతుంది. దీంతో చాలా కుటుంబాల్లో తల్లిదండ్రులు తమ పిల్లల అలవాట్లు, స్నేహాలపై శ్రద్ధ పెట్టకపోవడం పెద్దలోపం. తల్లిదండ్రులతో కలిసి ఉన్నా ఎవరి సెల్‌ఫోన్‌తో వారు కాలక్షేపం చేయడంతో వారి మధ్య ఉండే ప్రేమ, అనురాగం, మానవీయ, కుటుంబ సంబంధాలు క్షీణించి చివరికి ఒంటరి జీవితాలుగా దుర్భరం అవుతున్నాయి. చివరికి "పెళ్ళిళ్ళు వద్దు, ఒంటరి జీవితాలు ముద్దు" అనే స్థాయికి నేటి యువత దిగజారడం బాధాకరమైన విషయం... అలాగే ఇతరులు వ్యక్తిగత జీవితంలో ప్రవేశించి, అనేక జీవితాలను అస్తవ్యస్తం చేయడం జరుగుతుంది. వివాహేతర సంబంధాలు, సైబర్ క్రైమ్, టెర్రరిజం, మత్తు దందాలకు సెల్‌ఫోన్ ఆలంబనగా మారుతోంది. ఫేక్ న్యూస్, ఫ్లాష్ న్యూస్ వంటి సమాచారాలతో తప్పుడు ప్రచారం చేయడం సమాజంలో రకరకాల ఉద్రిక్తతలకు కారణం అవుతుంది. ఆపదలో ఉన్నవారిని అందుకోవడంలో ముఖ్యంగా కరోనా కాలంలో సెల్‌ఫోన్ ఎంతో ఉపయోగపడింది. సరైన పద్ధతిలో వాడకపోతే అంతకంటే ప్రమాదాలకు కారణం అవుతుందని అందరూ గ్రహించాలి. వాట్సప్, ట్విట్టర్, ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రాం వంటి సామాజిక మాధ్యమాల్లో సంచరిస్తున్న పిల్లలు, యువత తమ కెరీర్ మలచుకోవడంలో ఈ నూతన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఉన్నత స్థాయిలో ఉండే విధంగా తమ జీవితాలను తీర్చి దిద్దుకోవాలి. ఇప్పటికే కొంతమంది సృజనాత్మకతతో ముందుకు సాగటం అభినందనీయం. అయితే, ఎక్కువ మంది సెల్ దుర్వినియోగం చేస్తున్నారు. బాత్‌రూంలో కూడా నూటికి 40శాతం మంది, పడుకునే వరకు 71శాతం మంది సెల్ వాడకం చేస్తున్నారు అని సమాచారం. దీంతో శారీరక మానసిక అశాంతికి లోనవుతున్నారు. ముఖ్యంగా తరచూ చికాకు, కోపానికి గురవుతున్నారు. సెల్‌ఫోన్ వినియోగం కూడా చట్టానికి అనుగుణంగా ఉండాలి. లేనట్లయితే శిక్షలకు గురయ్యే పరిస్థితి ఉంది అని ప్రతీ వినియోగదారులు గ్రహించాలి. ఫేక్‌న్యూస్, వివక్షత, ఉద్రిక్తతలకు కారణం అయ్యే సమాచారం, విద్వేష ప్రసంగాలు ప్రసారం చేయరాదు. ఫార్వర్డ్ చేయరాదు. ప్రభుత్వం నిషేధించిన వెబ్‌సైట్లు, యాప్‌లు, వ్యక్తులు, సంస్థలతో సంబంధాలు కలిగి ఉండరాదు. ముఖ్యంగా మనకు తెలియని వారితో సమాచార సంబంధాలు కలిగి ఉండరాదు. ఏమైనా తప్పుడు సమాచారం, బెదిరింపులు మన దృష్టికి వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. అవసరమైన న్యాయపరమైన సలహాలు సూచనలు తీసుకోవాలి. "నేటి బాలలే రేపటి పౌరులు" అని అంటారు. నేటి తరాన్ని సక్రమ మార్గంలో పయనించడానికి, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి, మంచి మేధావులుగా తయారవడానికి తల్లిదండ్రుల బాధ్యత. ఉపాధ్యాయులు, మీడియా, స్వచ్ఛంద సంస్థలు, విద్యా సంస్థలు తమదైన రీతిలో కీలక పాత్ర వహించాలి. అప్పుడే భవిష్యత్తు దేశ నిర్మాణానికి తగిన కృషి చేసినవారమవుతాం.

-ఐ.పి.రావు

మాతృభాషల ద్వారానే ఆలోచనలకు పదును

మాతృభాష ప్రాముఖ్యత అనేక అంశాల ద్వారా ప్రభావితం అవుతోంది. ఏ భాష నేర్చుకోవడానికైనా బాల్యం, కౌమార దశల్లోనే ఎక్కువగా అవకాశం ఉంటుంది. చిన్నతనంలో కానీ, యుక్త వయస్సులో కానీ కొత్త భాష నేర్చుకోవడం వల్ల మెదడు అత్యంత చురుగ్గా పనిచేస్తోంది. మెదడు, మెదడులోని వివిధ భాగాల పనితీరు వేగవంతం అవుతాయి. ఫలితంగా సంబంధిత వ్యక్తులు కొత్త భావనలకు, ఆలోచనలకు పదునుపెట్టే అవకాశం ఉంటుంది. ఇదే వయస్సులో వివిధ భాషలను సులువుగా నేర్చుకోవడానికి మెదడు సహకరిస్తోంది. మనం ఎదుర్కొనే వివిధ సామాజిక సమస్యలకు పరిష్కార మార్గాలను కనుగొనడానికి సులువుగా ఉంటుంది. ఈ అంశాలు మన జీవితంపై తీవ్ర ప్రభావాన్ని చూపడమే గాకా, ప్రపంచాన్ని సరైన దృష్టితో చూసేందుకు తోడ్పడుతోంది.



ప్రపంచ వ్యాప్తంగా ప్రాబల్యం కలిగిన భాషలను చూసినట్లయితే.. లాటిన్ అమెరికాతో పాటు ఐరోపాలోని కొన్ని ప్రాంతాలలో స్పానిష్, ఫ్రెంచ్ భాషలు అత్యంత ప్రజాదరణ పొందిన భాషలుగా గుర్తింపు పొందాయి. ఇటాలియన్, జపనీస్, రష్యన్ భాషలకు సైతం రోజురోజుకి ఆదరణ పెరుగుతోంది. భారతీయ భాషలు కూడా ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఆధిపత్య భాషగా ఉన్న తెలుగు 60శాతానికి పైగా మాట్లాడుతున్నారు. ఈ భాష విభిన్న సంస్కృతి, చరిత్ర గొప్పగా ఉండటంతో తెలుగు సమాజం శక్తివంతమైన సమాజంగా గుర్తింపు పొందుతోంది.

ప్రతి భాష కూడా ప్రత్యేక లక్షణాలను కలిగి ఉంటుంది. ప్రజలు ఆలోచించే, కమ్యూనికేట్ చేసే విధానానికి సహకారాన్ని అందిస్తుంది. భారతదేశంలో 700కంటే విభిన్న భాషలు మాట్లాడుతున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న నేపథ్యంలో, ప్రపంచీకరణ మరింత వేగంగా విస్తరిస్తున్న క్రమంలో మాతృభాషలకు ప్రాధాన్యత తగ్గుముఖం పడుతోంది. ఈ ప్రభావంతో చాలా వరకు మాతృ భాషలు మనుగడ లేకుండా పోయాయి. ముఖ్యంగా ప్రభుత్వ, ప్రయివేటు విద్యా సంస్థలలో మాతృభాషలను వినియోగించే అవకాశాలు లేకపోవడంతో భవిష్యత్తులో ప్రమాదం పొంచి ఉంది. ప్రపంచంలో మనం ఎన్ని భాషల్లో మాట్లాడినా మాతృభాషలోనే ఆలోచనలకు పదునుపెడతాం. అయితే ఇతర భాషలను నేర్చుకుంటూనే మాతృభాషను గౌరవించుకోవాల్సిన, కాపాడుకోవాల్సిన అవసరం మనపైనా, ప్రభుత్వాలపైనా ఉంది. లేకుంటే, మాతృభాషల మనుగడకే ప్రమాదం.

- డాక్టర్ మాగి వెంకన్న, 9030899902

ఆధార్‌తోనే బువ్వ...

(మొదటిపేజీ తరువాయి)

గురించి నెలవారీ డేటాను కోరుతూ కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ గత నాలుగు నెలల్లో అన్ని రాష్ట్రాలకు రెండు లేఖలు రాసింది. ప్రతినెలా పది లోపు ప్రధాన మంత్రి పోషణ్ పోర్టల్‌లో డేటాను అప్‌లోడ్ చేయాలని జాయింట్ సెక్రెటరీ ప్రాచీ పాండే తన లేఖలో పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి ఆధార్ ఫీడ్ చేసిన తర్వాతే మధ్యాహ్న భోజనం పథకంలో ఆధార్ అనుసంధానం విజయవంతం అవుతుందని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో కనెక్టివిటీ, నెట్‌వర్క్ పనితీరు తక్కువగా ఉండటం, ప్రభుత్వ పాఠశాలల్లో సిబ్బంది కొరత కారణంగా చాలా పాఠశాలలు జిల్లా అధికారులకు డేటాను పంపడానికి ఇబ్బంది పడతాయని విశ్లేషకులు అన్నారు. ప్రధాన మంత్రి పోషన్ పథకం 11 లక్షల ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 1 నుంచి 8వ తరగతుల వరకు 11 కోట్ల మంది పాఠశాల విద్యార్థులకు ప్రతి రోజు మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నట్టు ప్రభుత్వ గణాంకాలు తెలిపాయి. అయితే, వీరిలో పేద, అణగారిణ వర్గాల ప్రజలు అధికంగా ఉంటారనీ, ఆధార్ అనుసంధాన ప్రక్రియ వారిని ఈ పథకం నుంచి దూరం చేస్తుందని సామాజిక కార్యకర్తలు, విశ్లేషకులు అన్నారు. ఈ ఆలోచనను కేంద్రం వెనక్కి తీసుకోవాలని సూచించారు.

నగరాలు, పట్టణాలలో గ్రీనరీ అభివృద్ధికి ప్రాధాన్యత :సీఎస్ శాంతి కుమారి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు శివారు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున అర్బన్ పార్కుల ఏర్పాటు, గ్రీనరీ గణనీయంగా పెరిగిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. ఇదే మాదిరిగా రాష్ట్రంలోని అన్ని నగరాలు, పట్టణాల్లోనూ వాటి అభివృద్ధికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌లో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖపై సీఎస్ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. హెచ్ ఎండీఏ, జీహెచ్ ఎంసీ, జలమండలి, హైదరాబాద్ మెట్రో రైల్, రేరా విభాగాల ఆధ్వర్యంలో అమలవుతున్న వివిధ అభివద్ధి పథకాలపై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా సంబంధిత అధికారులు సీఎస్‌కు వివరించారు. అనంతరం శాంతికుమారి మాట్లాడుతూ, దేశంలోనే అత్యధిక నగర జనాభా ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ నాలుగో స్థానంలో ఉందనీ, రాష్ట్రంలోని నగరాలు, పట్టణాలలో తాగునీటి సరఫరా, హరిత హారం, అంతర్గత రహదారుల నిర్మాణం, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు, కనీస మౌలిక సదుపాయాల కల్పన తదితర ఎన్నో కార్యక్రమాలు విజయవంతంగా అమలవుతున్నాయని చెప్పారు.. గ్రేటర్ హైదరాబాద్ తోపాటు శివారు ప్రాంతాల్లో 14 అర్బన్ పార్కులను ఏర్పాటు చేయడం, హరిత హారం కింద పెద్ద ఎత్తున గ్రీనరీని అభివృద్ధి చేయడాన్ని ఆమె అభినందించారు. రాష్ట్రంలో హరిత హారంకింద భారీ ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగుతున్నదనీ, పట్టణ ప్రాంతాల్లో దీన్ని మరింత అధికంగా చేపట్టేందుకు ప్రాధాన్యత నివ్వాలని ఆదేశించారు. మే లోగా హైదరాబాద్‌లో చేపట్టిన నాలా అభివృద్ధి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. మున్సిపల్ శాఖకు సంబంధించిన పెండింగ్ అంశాలపై సవివరమైన నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఈ సందర్భంగా సీఎస్ ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్, జలమండలి ఎండీ దాన కిషోర్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్, మున్సిపల్ శాఖ కమీషనర్ డా.సత్యనారాయణ, హైదరాబాద్ మెట్రో రైల్ ఎండి ఎన్.వి.ఎస్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు

మనీ లాండరింగ్ కేసులో నగల వ్యాపారి సుఖేశ్ గుప్తాను విచారించిన ఈడీ

నవతెలంగాణ - ప్రత్యేక ప్రతినిధి

మనీ లాండరింగ్ కేసులో ప్రముఖ నగల వ్యాపారి ఎంబీఎస్ జ్యువెల్లర్స్ అధినేత సుఖేశ్ గుప్తాను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు బుధవారం విచారించారు. గతంలో కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఎంఎంటీఎస్ నుంచి భారీ మొత్తంలో బంగారు నగలను రుణంగా తీసుకొని మోసం చేసినట్టు సుఖేశ్ గుప్తాపై నగర సీసీఎస్ పోలీసులు కేసును నమోదు చేసి విచారించారు.

అదానీ మోసాలకు అంతేలేదయా..!.

(మొదటిపేజీ తరువాయి)

ప్రభావితం అయ్యాయి. వారు అదానీ సంస్థల్లో పెద్ద ఎత్తును పెట్టుబడులు పెట్టడంతో నష్టపోయారని 'ది గార్డియన్' వెల్లడించింది. ముఖ్యంగా, క్వీన్స్ లాండ్ ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కామన్‌వెల్త్ సిబ్బందికి సంబంధించిన ఫండ్‌పై ఎక్కువ ప్రభావం చూపినట్టు పేర్కొన్నది.

ఆస్ట్రేలియాలో వ్యాపార సామ్రాజ్యం

అదానీ గ్రూపునకు ఆస్ట్రేలియాలోనూ వ్యాపార సామ్రాజ్యము ఉన్నది. అక్కడ కార్మైకేల్ బొగ్గు గనితో పాటు అబాట్‌పాయింట్ పోర్టును అదానీ గ్రూపు నిర్వహిస్తున్నది. ఈ సంస్థలు అక్కడ మంచి వృద్ధిని నమోదు చేశాయి. ఈ కారణంగా అక్కడ ఈ కంపెనీలకు పేరు వచ్చింది. దీంతో అనేక సూపర్ యాన్యుయేషన్ ఫండ్‌లు వీటిలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టాయి. కామన్‌వెల్త్ బ్యాంకు దీర్ఘకాలిక ఆర్థిక స్థితిని బలోపేతం చేయడానికి రూ. 20.12 లక్షల కోట్లు (243 బిలియన్ డాలర్లు)తో ఒక ఫ్యూచర్ ఫండ్‌ను ఆస్ట్రేలియా ఏర్పాటు చేసింది. అదానీ గ్రూపులోని రెండు కంపెనీల్లో అది పెద్ద ఎత్తున పెట్టుబడి పెట్టింది. పెట్టుబడితో పోలిస్తే ప్రస్తుత స్టాక్ విలువ దారుణంగా పడిపోవడం గమనార్హం.

భారీగా పెట్టుబడులు

బ్రిస్బేన్‌కు చెందిన ఆస్ట్రేలియన్ రిటైర్మెంట్ ట్రస్టుకు రూ. 16.56 లక్షల కోట్ల (200 బిలియన్ డాలర్ల)ఆస్తులున్నాయి. అది కూడా అదానీ గ్రూపులోని దాదాపు ఆరు కంపెనీల్లో లక్షలాది డాలర్లను పెట్టుబడులుగా పెట్టింది. హెల్త్, కమ్యూనిటీ సర్వీస్ వర్కర్లకు సేవలందించే రూ. 5.79 లక్షల కోట్ల (70 బిలియన్ డాలర్ల) విలువైన హెస్టా ఫండ్ కూడా వీటిలో పెట్టుబడి పెట్టినట్టు గార్డియన్ పేర్కొన్నది. నార్వేకు చెందిన సావరిన్ వెల్త్ ఫండ్‌కు సైతం పెద్ద ఎత్తున ఈ కంపెనీల్లో పెట్టుబడులు ఉన్నాయి. కానీ.. హిండెన్‌బర్గ్ నివేదిక వెలువడే కొంత కాలానికి ముందే.. తన మొత్తం వాటాలను విక్రయించి బయటపడిందని గార్డియన్ వివరించింది. గార్డియన్ కథనం నేపథ్యంలో ఆస్ట్రేలియాలోనూ అదానీ వ్యవహారం తీవ్ర చర్చకు దారి తీసింది.

అదానీకి కాపలాకుక్కల్లా కేంద్ర దర్యాప్తు సంస్థలు

రాజ్యాంగ వ్యవస్థల్ని నిర్వీర్యం చేశారు

- వైఎస్ జగన్ దుర్మార్గ ముఖ్యమంత్రి
- సీపీఐ జాతీయ కార్యదర్శి కే నారాయణ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు అదానీకి కాపలాకుక్కల్లా వ్యవహరిస్తున్నాయని సీపీఐ జాతీయ కార్యదర్శి కే నారాయణ అన్నారు. సెబీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సీబీఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలు ఆయనపై ఎందుకు కేసులు పెట్టట్లేదని ప్రశ్నించారు. బుధవారంనాడిక్కడి మఖ్దూం భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో సీపీఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటీ నర్సింహాతో కలిసి మాట్లాడారు. అదానీ వ్యవహారంపై ప్రపంచమంతా సీరియస్‌గా ఉంటున్నా, కేంద్ర ప్రభుత్వం కనీస చర్యలు కూడా తీసుకోలేదన్నారు. అదానీకి వ్యతిరేకంగా మాట్లాడేవారి నోళ్లు మూయించే పనిలో ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్‌షా ఉన్నారని ఎద్దేవా చేశారు. అదానీకి వ్యతిరేకంగా మాట్లాడితే కేసులు పెట్టడం ఏంటని ప్రశ్నించారు. దీనిపై తక్షణం జాయింట్ పార్లమెంటరీ కమిటీ లేదా సుప్రీం కోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 25 నుంచి 27వ తేదీ వరకు పాండిచ్చేరిలో జరిగే సీపీఐ జాతీయ సమితి సమావేశాల్లో దేశంలోని రాజకీయ పరిస్థితులు, ఎన్నికలపై చర్చిస్తామని చెప్పారు. ప్రధాని నరేంద్రమోడీ మద్దతు లేకుండా అదానీ ప్రపంచ కుబేరుల జాబితాలో ఎలా చేరుతారని అన్నారు. తాలిబన్లు పండించే గంజాయిని అదానీకి చెందిన ముంద్రా పోర్టు ద్వారా దిగుమతి చేసుకొని దేశమంతా సరఫరా చేస్తున్నారనీ, దీనికి వీలుగా గంగవరం, కష్ణపట్నం, కాకినాడ, మచిలీపట్నం తదితర పోర్టుల్ని ఆయనకు



కట్టబెట్టారని అన్నారు. దండకారణ్యంలోని ఖనిజాలను దోచుకొనేందుకే ఛత్తీస్‌గఢ్ నుంచి దక్షిణాదిలో పోర్టులు, హైవేలు నిర్మిస్తున్నారని చెప్పారు. ప్రధాని నరేంద్రమోడీ హయాంలో రాజ్యాంగ వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని విమర్శించారు. న్యాయవ్యవస్థ నుంచి రిటైరైన వారికి గవర్నర్, నామినేటెడ్ పదవులు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. ఈ తరహా ప్రలోభాల నివారణకు చట్టాలు రావాలని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అత్యంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. బాధితులనే నిందితులుగా చూపిస్తూ కేసులు పెట్టడాన్ని గతంలో ఎప్పుడూ చూడలేదన్నారు. టీడీపీ నేత పట్టాభిపై దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. రాజకీయపార్టీల కార్యాలయాలపై దాడులు మానుకోవాలని హితవు చెప్పారు. ఖమ్మంలో ధర్నా చేసి వస్తూ యాధృచ్ఛికంగా సీపీఐ శ్రేణులు పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పాదయాత్రలో కలిశాయనీ, దాన్ని చూపి, కమ్యూనిస్టులు కాంగ్రెస్‌తో పోతున్నారనే ప్రచారం చేయడం హాస్యాస్పదమన్నారు. కమ్యూనిస్టులకూ ఎమ్మెల్యేలు, ఎంపీలు కావాలనీ, దానికోసం ఆయా రాష్ట్రాల్లో పరిస్థితులను బట్టి రాజకీయ ఎత్తుగడలు ఉంటాయని స్పష్టం చేశారు.

పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి

మంత్రి హరీశ్‌రావుకు కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కాలేజీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కళాశాలల కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం (టీఎస్ జీసీసీఎల్‌ఏ-475) డిమాండ్ చేసింది.

ఈ మేరకు ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుకు బుధవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి రమణారెడ్డి, డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ ఆన్‌లైన్ ద్వారా వినతిపత్రాన్ని పంపించారు.

గత డిసెంబర్‌కు సంబంధించి కాంట్రాక్టు అధ్యాపకుల వేతనాలను ఆయా జిల్లాల కోశాధికారులు ఆమోదించి ఈ కుబేర్‌లో అప్‌లోడ్ చేశారని తెలిపారు. వాటికి టోకెన్ నెంబర్లు కూడా వచ్చాయని పేర్కొన్నారు. ఆర్థిక శాఖ నిధులు మంజూరు చేయకపోవడంతో వేతనాలు వారి అకౌంట్లలో జమ కాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. రెండు నెలలుగా వేతనాల్లేకపోవటం వల్ల బ్యాంకు అప్పులకు సంబంధించి నెలవారి చెల్లింపులు, ఇంటి అద్దెలు చెల్లించటానికి, ఆరోగ్యం, పిల్లల చదువుల కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఆర్థిక శాఖ మంత్రి జోక్యం చేసుకుని టోకెన్ నెంబర్లు వచ్చిన కాంట్రాక్టు అధ్యాపకుల వేతనాలు చెల్లించడానికి చొరవ చూపాలని కోరారు. శాసనసభ, శాసనమండలిలో ఏప్రిల్ ఒకటో తేదీన కాంట్రాక్టు అధ్యాపకులు, ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామంటూ ఆర్థిక మంత్రి ప్రకటనను స్వాగతిస్తూ సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

యూపీ విధానసభలో జర్నలిస్టులపై భౌతికదాడి : ఎన్ఏజే ఖండన

నవతెలంగాణ - హైదరాబాద్

ఉత్తరప్రదేశ్ విధానసభలో మంగళవారం జర్నలిస్టులపై భౌతికదాడి చేసి తవ్రంగా కొట్టడాన్ని జాతీయ జర్నలిస్టుల కూటమి(ఎన్ఏజే) తీవ్రంగా ఖండించింది. అసెంబ్లీ ప్రాంగణంలో సమాజ్‌వాదీ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమాలను కవర్ చేయడానికి తెల్లవారుజామున వెళ్లిన రిపోర్టర్లు, కెమెరాపర్సన్‌లపై మార్షల్స్ దాడికి పాల్పడటం దారుణమని ఆ సంఘం జాతీయ అధ్యక్షులు ఎస్.కె పాండే, సెక్రెటరీ జనరల్ ఎన్. కొండయ్య అన్నారు. శివపాల్ యాదవ్, అతని పార్టీ ఎమ్మెల్యేలు దాదాపు వంద మంది చౌదరి చరణ్ సింగ్ విగ్రహం పక్కన ఆందోళన చేశారని వివరించారు. సాధారణంగా నిరసన జరిగే ప్రాంతం నుంచే మీడియా కవరేజీ ఇస్తుందని చెప్పారు. అసెంబ్లీ మార్షల్స్ ఇంటి బయట ఉండే ప్రాంతంలో కాకుండా లోపల ఆర్డర్‌ను అమలుచేయాలని ఆదేశించారు.

పోలీసులు సమన్వయం చేయలేకపోయారని గుర్తు చేశారు. మార్షల్స్ ఆందోళనకారులు, జర్నలిస్టు లను కొట్టడానికి భవనం నుండి బయటకు వచ్చారని గుర్తు చేశారు. మీడియా ప్రతినిధులపై ఉద్దేశపూర్వకంగా దాడి చేశారనడానికి తగిన వీడియో ఆధారాలు సైతం ఉన్నాయని అభిప్రాయపడ్డారు. యూపీ జర్నలి స్టులను అసెంబ్లీలోకి వెళ్లకుండా అడ్డుకుకోవడం పట్ల నిరసన తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లో మీడియాపై పెరుగుతున్న దాడులు చాలా దారుణంగా ఉన్నాయని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

విద్యాబోధన, పరిశోధనకు వర్చువల్ ల్యాబ్స్ ఉపయోగం

- కర్నాటక నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రొఫెసర్ కెవి గంగాధరన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించి విద్యార్థులకు మరింత సులభంగా విద్యాబోధన, పరిశోధనలకు వర్చువల్ ల్యాబ్స్ ఉపయోగకరమని సూరత్‌కల్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కర్నాటక ప్రొఫెసర్ కెవి గంగాధరన్ చెప్పారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 'వర్చువల్ ల్యాబ్స్ పరిచయ వెబినార్' అనే అంశంపై బుధవారం వెబినార్ నిర్వహించారు. అధ్యక్షత వహించిన అంబేద్కర్ వర్సిటీ వీసీ కె సీతారామారావు మాట్లాడుతూ తమ విశ్వవిద్యాలయాన్ని వర్చువల్ ల్యాబ్స్ నోడల్ కార్యాలయంగా ప్రకటించడం సంతోషమని చెప్పారు. ఇవి దూర విద్యావిధానంలో అభ్యసించే విద్యార్థులకు, పరిశోధకులకు చాలా ఉపయోగమని అన్నారు.

దేశంలోని అనేక విద్యాసంస్థల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసి అందుబాటులోకి తెస్తున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో ఆయా సంస్థలతో నేరుగా తమ వర్సిటీ అనుసంధానం కావడం శుభసూచకమని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూరత్‌కల్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కర్నాటక వర్చువల్ ల్యాబ్స్ అవుట్ రీచ్ కోఆర్డినేటర్ షీనా, అంబేద్కర్ వర్సిటీ ఫ్యాకల్టీ ఆఫ్ సైన్సెస్ డీన్ పుష్పచక్రపాణి, పరీక్షల నియంత్రణాధికారి పరాంకుశం వెంకటరమణ, కంప్యూటర్ సెంటర్ ఇంచార్జీ వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ కామర్స్‌కు ఉజ్వల భవిష్యత్ : జయేష్‌రంజన్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో డిజిటల్ కామర్స్ ఓపెన్ నెట్‌వర్క్ (ఓఎన్‌డీసీ) చిన్న వ్యాపారాలకు గేమ్ ఛేంజర్‌గా ఉపయోగపడుతుందని ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్‌రంజన్ అన్నారు. మంగళవారంనాడిక్కడ రెడ్ హిల్స్‌లో ఎఫ్‌టీసీసీఐ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. దేశంలో 25 వేల రకాల వర్తక, వాణిజ్య సంస్థలు ఓఎన్‌డీసీ ప్లాట్‌ఫారమ్‌లో ఉన్నాయని తెలిపారు. గృహ ఆధారిత తయారీదారులు, వ్యవస్థాపకులు ప్లాట్‌ఫారమ్ యొక్క గరిష్ట ప్రయోజనాన్ని పొందవచ్చని అన్నారు.

అరె కులస్తులను ఓబీసీ జాబితాలో చేర్చాలి

- అరె కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టిపల్లి శివాజీ డిమాండ్



హైదరాబాద్ : అరె కులస్తులను ఓబీసీ జాబితాలో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని అరె కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టిపల్లి శివాజీ కోరారు. ఈ డిమాండ్ సాధనకు ఐక్య పోరాటానికి సిద్ధమవుతున్నట్టు తెలిపారు. దీనికి అందరూ కలిసిరావాలని విజ్ఞప్తి చేశారు. కాచిగూడ తూల్జా భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం స్టీరింగ్ కమిటీ చైర్మన్ దిగంబర రావు, ప్రధాన కార్యదర్శి తిరుపతి పటేల్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్జోడు రాంబాబు, రైతు సంఘం అధ్యక్షుడు మొర్తా ల చందర్ రావు, తదితరులతో కలిసి ఆయన మాట్లాడారు. సంఘం, కులస్థులను తప్పుదోవ పట్టించేందుకు సంఘం స్టీరింగ్ కమిటీ మాజీ చైర్మన్ లింగంపల్లి కిషన్ రావు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర నేత కోలా కృష్ణస్వామి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు దోనే కిషన్ రావు పాల్గొన్నారు.

ఆ విద్యార్థినీలను హాస్టల్‌లో కొనసాగనివ్వాలి

- ఆల్ ఇండియా డెంటల్ స్టూడెంట్స్ అసోసియేషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

త్వరలో ఇంటర్న్‌షిప్ కోసం ఎదురు చూస్తున్న 2018 బ్యాచ్ ప్రభుత్వ దంత విద్యార్థినీలను హాస్టల్ లోనే కొనసాగనివ్వాలని ఆల్ ఇండియా డెంటల్ స్టూడెంట్స్ అసోసి యేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మహమ్మద్ మంజూర్ బుధ వారం ఒక ప్రకటన విడుదల చేశారు. హాస్టల్ ఖాళీ చేసి వెళ్లాల్సిందే అంటూ కళాశాల ప్రిన్సిపాల్ ఆదేశిస్తుం డటంతో విద్యార్థినీలు మానసిక వేదనకు గురవుతున్నారని చెప్పారు. తాజాగా విద్యార్థులకు చెందిన 12 రూముల తాళాలను వారు లేని సమయంలో పగులగొట్టి సామాన్లు బయటపడేశారని తెలిపారు. ఇలాంటి చర్యలు సరి కావని అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా వారి పట్ల మానవీయంగా వ్యవహరించాలని కోరారు. దంత విద్య ను అభ్యసి స్తున్న విద్యార్థి నీలకు బయటి హాస్ట ళ్లలో ఉండ టం సాధ్యప డదని స్పష్టం చేశారు.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర / Bank of Maharashtra

స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, 4-3-448 నుండి 460& 465 నుండి 468, మొదటి అంతస్తు, వినూత్న పిట్టీస్ మెజెస్టి, గోపాల్ బాగ్, బ్యాంక్ వీధి దగ్గర, కోఠి, హైదరాబాద్-500001.

ప్రకటన

(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంకస్సీ కోడ్, 2016 ప్రకారం)

ఐబీసీ-2016లోని సెక్షన్ 95ప్రకారం దిగువ పేర్కొన్న కార్పొరేట్ డెటార్ల యొక్క వ్యక్తిగత హామీదారులకు వ్యతిరేకంగా పర్సనల్ ఇన్సాల్వెన్సీ రెజల్యూషన్ ప్రాసెస్ చేయబడింది. గౌరవ ఎన్‌సిఎల్‌టి, హైదరాబాద్ వారి నిర్దేశానుసారం వ్యక్తిగత చిరునామాపై అప్లికేషన్ డెలివరీ కానందున సంబంధిత హామీదారును నోటిపై చేయాల్సిందిగా పిటిషనర్ బ్యాంక్ అయినటువంటి బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (ఫైనాన్షియల్ క్రెడిటార్) వారిని నిర్దేశించడం జరిగింది. ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ ప్రారంభమైనట్టుగా తెలియజేయాల్సిందిగా నిర్దేశించింది. కాబట్టి ఈ నోటీసు ఇవ్వబడింది.

క్రసం	వ్యక్తిగత హామీదారు	కార్పొరేట్ డెటార్	కేసు రిఫరెన్స్ నెంబర్	తదుపరి విచారణ తేది
1	శ్రీ గాలి నిరంజన్	రెక్స్ కాంట్రాక్టర్స్ & ట్రేడర్స్ ప్రైవేట్ లిమిటెడ్	C.P. (IB) - 43/95/HDB/2023	24.03.2023
2	శ్రీ మారెళ్ల శ్రీనివాస రెడ్డి	మావెన్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్	C.P. (IB) - 45/95/HDB/2023	24.03.2023
3	శ్రీమతి దొంకెన పూర్ణశ్రీ	మావెన్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్	C.P. (IB) - 47/95/HDB /2023	24.03.2023
3	శ్రీ దొంకెన యాదగిరి	మావెన్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్	C.P. (IB) - 49/95/HDB /2023	24.03.2023

పూర్తి వివరాల కోసం మరియు, సంబంధిత హామీదారులకు సంబంధించి దయచేసి బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, ఎస్‌ఏఎం బ్రాంచ్, కోఠి, హైదరాబాద్ వారిని సంప్రదించాలి.

తేది:23-02-2023

అధీకృత అధికారి,
బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (pnb)

సర్కిల్ శాస్త్ర- హైదరాబాద్, రీజెన్సీ ప్లాజా, మైత్రి విహార్ ఏరియా, గాయత్రి నగర్, ప్లాట్‌నెం.3, అమీర్‌పేట్, హైదరాబాద్ 500 038. ఇ-మెయిల్: cs4732@pnb.co.in

అనుబంధం-4 (రూల్ 8(1) ప్రకారం)

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కోసం)

దిగువ పేర్కొన్న పంజాబ్ నేషనల్ బ్యాంక్ (ఇ-ఓబీసీ) యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(12) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3 ప్రకారం సంక్రమించిన అధికారాల అమలులో ... రూ.24,42,278.74/- ... 01-07-2022 ... 19-07-2022 ... రూ.25,96,635.74 ... 01-02-2023 ...

స్థిరాస్తి సంబంధించిన వివరాలు:

... ప్లాట్ నెం.8-1-399/11 ... 300 చ.గ. ...

తేది:21-02-2023
ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్ (ఇ-ఓబీసీ), హైదరాబాద్

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (Chola)

కార్పొరేట్ ఆఫీస్: 1వ అంతస్తు, 'డేర్ హౌస్', నెం.2, ఎన్.ఎస్.సి బోస్ రోడ్, చెన్నై-600 001.
బ్రాంచ్ చిరునామా: 102. 1వ అంతస్తు, ... -59/2. 59/6, హైదరాబాద్-500016

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ నోటీసు

...

	రుణం మొత్తం	బాకీపడిన మొత్తం
రుణ ఖాతా నెం.లు .HE01HYD00000020849 డిమాండ్ నోటీసు తేది:08-02-2023 ... 10-2-347/ ... -328/1 మరియు	Rs. 1,60,00,000/-	07-02-2023 నాటికి రూ.1,64,51,533.00/- దానిపై వడ్డీతోసహా

... నెం.సి, 16వ ఫ్లోర్(కొత్త మున్సిపల్ నెం.8-1-328/ 1/2, మాగ్నస్ ఎ ప్రాజెక్ట్, సలర్‌పురియా ద్వారా ప్రాజెక్ట్ ... 2245చ.అ. ... నెం.1602, ... నెం.1604 ...

తేది: 23-02-2023, ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

ప్రకటన మరియు ఇ-వేలం అమ్మకం

భారత ప్రభుత్వం, ఆర్థిక మంత్రిత్వశాఖ - ఆర్థిక సేవల శాఖ

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-2- హైదరాబాద్ వద్ద

1వ అంతస్తు, ప్రివేట్ కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్-500001. ఫోన్:040-24756467.

ఆర్‌సి నం.238 ఆఫ్ 2019 — తేది: 13.02.2023

... 38.52(2) క్రింద అమ్మకం యొక్క ప్రకటన.

... ఫెడరల్ బ్యాంక్ ... హైదరాబాద్-500059 ... రూ.21,78,020.06 ... 29.03.2023 ... రూ.15,50,000/- ... hydlcrd@federalbank.co.in ... https://bankauctions.in ...

అమ్మకంకు పెట్టిన స్థిరాస్తుల వివరణ

రంగారెడ్డి జిల్లా, మల్కాజిగిరి సర్కిల్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దయానంద్ నగర్ వద్దగల సర్వే నం.లు871, 872/1 మరియు 873 ద్వారా కవరుచేయబడు 233.9చ.మీ.లుకు సమానమైన 266.66చ.గ.లు విస్తీర్ణపు స్థలమునకుగాను 35చ.గ.లు లేదా 29.26చ.మీ.ల విడదీయలేని భాగంతో ప్లాట్ నం.126 పై ఆవరణ నం.20-121 వద్ద "సూరజ్ అపార్టుమెంట్స్" అనే నివాసిత కాంప్లెక్స్ యొక్క నాల్గవ అంతస్తులో 1065చ.అ.ల సూపర్ బిల్టప్ ఏరియా కలిగియున్న మున్సిపల్ నం.20-121/4ఎఫ్-2, నివాసిత ఫ్లాట్ నం.4ఎఫ్-2 మొత్తం. మరియు సరిహద్దులు: తూర్పు: కారిడార్, మెట్లు & యూనిట్ నం.4ఎఫ్-1/రోడ్డు 27.0వెడల్పు, పడమర: ఓపెన్ టు స్కై/ ప్లాట్ నం.138, ఉత్తరం: ఓపెన్ టు స్కై/ ప్లాట్ నం.127, దక్షిణం: ఓపెన్ టు స్కై/25'0" వెడల్పు.

వేలం వివరాలు వేలం తేది	బిడ్ దాఖలుచేయు చివరి తేది	వేలం సమయం	రిజర్వు ధర	10% ధరావత్తు మొత్తం	బిడ్ పెంపుదల మొత్తం
29.03.2023	27.03.2023	11:30 AM to 12:00 Noon	15,50,000/-	1,55,000/-	50,000/-

సం/- (ప్రశాంత్ కంగ్రానియా)
రికవరీ ఆఫీసర్
డెట్ రికవరీ ట్రిబ్యునల్-2, హైదరాబాద్-500001

ప్రకటన మరియు ఇ-వేలం అమ్మకం

భారత ప్రభుత్వం, ఆర్థిక మంత్రిత్వశాఖ - ఆర్థిక సేవల శాఖ

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-2- హైదరాబాద్ వద్ద

1వ అంతస్తు, ప్రివేట్ కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్-500001. ఫోన్:040-24756467.

ఆర్‌సి నం.2685 ఆఫ్ 2017 — తేది:21.02.2023

... ఐడిబిఐ బ్యాంక్ ... రూ.31,80,055.80 ... 29.03.2023 ... 8142000061 ... info@bankauctions.in ... qudipallikalyani@jobnet.co.in ... రూ.37,00,000/- ... https://bankauctions.in ...

13. ఆస్తిని "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది" షరతుపై విక్రయించబడుతుంది. 14. క్రింది సంతకందారు ఏ కారణం చూపకనే సరైనది కాదని భావించినట్లైతే, వేలంను మరియు ఏదేని బిడ్‌ను లేదా బిడ్లన్నిటినీ వాయిదావేయు లేదా రద్దుచేయు అధికారాలు కలిగియుంటారు.

అమ్మకంకు పెట్టిన స్థిరాస్తుల వివరణ

ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.302,మూడో అంతస్తు, నిర్మిత విస్తీర్ణం 1275చ.అ. (కామన్ ఏరియా మరియు బాల్కనీలను కలుపుకొని) రెండింటిని కలుపుకొని అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో స్థలం యొక్క వాటా 33చ.గ. మొత్తం విస్తీర్ణం 316చ.గ. సదరు నిర్మాణం ప్లాట్ నెం.48, సర్వేనెం.329/1, 330/1 మరియు 331/1పై ఉన్నది, "సాయి ఆర్కేడ్" భవనం, చందానగర్ గ్రామం, శేరిలింగంపల్లి జీహెచ్‌ఎంసి మరియు మండలం, రంగారెడ్డి జిల్లా, దీని యొక్క హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై.

క్రమ సంఖ్య	వివరాలు	
a)	వేలం తేది	29-03-2023
b)	బిడ్ దాఖలుచేయు చివరి తేది	27-03-2023
c)	వేలం సమయం	11:00AM to 11:30PM
d)	రిజర్వు ధర	37,00,000
e)	ధరావత్తు మొత్తం	3,70,000
f)	బిడ్ పెంపుదల మొత్తం	50,000

నా ద్వారా & ట్రిబ్యునల్ సీల్ ద్వారా 21, ఫిబ్రవరి, 2023 తేదీన జారీ చేయబడింది.

(ప్రశాంత్ కంగ్రానియా)
రికవరీ ఆఫీసర్, డెట్ రికవరీ ట్రిబ్యునల్-2, హైదరాబాద్-500001.

నవభారత్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

1-19-72/12/101, ఫ్లాట్ నెం.12, బృందావన్ కాలనీ, డాక్టర్ ఎ.ఎస్.రావు నగర్, హైదరాబాద్-500 062. ఫోన్: 9440670956, 9290574004.

స్థిరాస్తుల సేల్ కోసం ఇ-వేలం ద్వారా విక్రయం

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002తో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6), రూల్ 9(1), రూల్6(2) ప్రకారంతో ప్రకటన జారీ చేయబడింది. (అనుబంధం-4-ఏ రూల్ 8(6)లోని ప్రొవిజో చూడండి) ఈ నోటీసును రూల్9(1) ప్రకారం రుణగ్రహీత/లు మరియు హామీదారుడు/లు మరియు తనఖాపెట్టినవారికి బకాయిలను తిరిగి చెల్లించాలని కోరుతూ చట్టబద్ధమైన 15రోజుల నోటీసుగా భావించాలని కోరడమైనది.

ఇందుమూలంగా రుణగ్రహీత(లు)లకు, హామీదారుడు(లు) మరియు సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న స్థిరాస్తిని నవభారత్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, డాక్టర్ ఏఎస్ రావు నగర్, హైదరాబాద్-500 062 ఇప్పటి నుంచి దీన్ని సెక్యూర్డ్ క్రెడిటార్‌గా (ఎస్‌సి) పిలవాలి, సదరు తాకట్టుపెట్టిన / ఛార్జ్‌చేయబడిన సెక్యూర్డ్ ఆస్తులను ఎస్‌సి వారి అధీకృత అధికారి నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి "ఎక్కడ ఎలా ఉందో అలాగే" "ఏది ఎలా ఉందో అలాగే" మరియు "ఏదైమేతే అది అలాగే" ప్రాతిపదికన 10-03-2023 తేదీ నాటికి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి ఉన్న బకాయిలను రాబట్టుకునేందుకు 31-01-2023 తేదీన ఇ-వేలం ద్వారా విక్రయం నిర్వహించబడును. సదరు బకాయి మొత్తాన్ని తదుపరి వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలను కలుపుకొని చెల్లించాల్సి ఉంటుంది. సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఉన్న పరిజ్ఞానం మేరకు తనఖాపెట్టిన ఆస్తులపై ఎలాంటి తాకట్టు లేదు.

ఇ-వేలం తేది:10-3-2023, సమయం:ఉ.గం.11-30 నుంచి మ.గం.12-30 వరకు. ఇఎండి జమ చేయుటకు చివరి తేది:09-3-2023, సా.గం.5 వరకు

రుణగ్రహీత1, తనఖాపెట్టినవారు మరియు హామీదారు1: శ్రీమతి కె.లక్ష్మి, భర్త: కె.రాఘవేంద్ర రావు, రుణగ్రహీత2: మెసర్స్ సుప్రా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్, మేనేజింగ్ పార్ట్‌నర్ ... ప్లాట్ నెం.782 ...

మొత్తం బకాయి: రూ.1,86,66,304/- రిజర్వు ధర: రూ.5,82,40,000/- ఇఎండి: రూ .58,24,000/-

2. రుణగ్రహీత మరియు తనఖాపెట్టినవారు: శ్రీ ముక్తిని కృష్ణ దాస్, సహ-రుణగ్రహీత మరియు హామీదారు 1: శ్రీ ఎం. విజయమహాపూర్ణ, సహ-రుణగ్రహీత మరియు హామీదారు 2 : శ్రీ ఎం.హరీశ్‌గౌరహరి మరియు హామీదారు 3: శ్రీమతి ఎం.రాధ, ఇంటి నెం.6-1-118/బి యొక్క నివాసితులు, 401, బెల్వెడేర్ గార్డెన్స్, ఫేజ్-1, పద్మారావు నగర్, హిమ్మత్ నగర్, హైదరాబాద్-500 025. తనఖాపెట్టిన ఆస్తి: ఫ్లాట్ నెం.401,బ్లాక్-బి, నాలుగో అంతస్తు, విస్తీర్ణం 1445చ.అ. అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 45చ.గ. కామన్ ఏరియా బెల్వెడేర్ గార్డెన్స్ యొక్క ఆవరణ, నెం.6-1-118, పద్మారావు నగర్, సికింద్రాబాద్ మరియు దీని యొక్క హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్& ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై. సదరు ఆస్తి శ్రీ ఎం.కృష్ణ దాస్ పేరిట ఉన్నది. ఎస్‌సి ద్వారా లాంఛనప్రాంగా స్వాధీనం చేసుకోబడింది.

బకాయి: రూ.47,94,795/- రిజర్వ్ ధర: రూ.41,44,000/- ఇఎండి: రూ.4,14,400/-

3. రుణగ్రహీత1 మరియు హామీదారు మరియు తనఖాపెట్టినవారు: శ్రీ కాసర్ల వెంకట రమణారెడ్డి, తండ్రి:కె.రాజి రెడ్డి మరియు రుణగ్రహీత2 మరియు హామీదారు: శ్రీమతి కె.సుష్మ రెడ్డి, భర్త: కాసర్ల వెంకటరమణారెడ్డి, ఫ్లాట్ నెం.403 యొక్క నివాసితులు, ఇ-బ్లాక్, అపర్ణ కనోపి తులిప్స్, గుండ్ల పోచంపల్లి, హైదరాబాద్-500 090. తనఖాపెట్టిన ఆస్తి: ఫ్లాట్ నెం.508, 5వ ఫ్లోర్, బ్లాక్ నెం.ఎ, దీని యొక్క ప్లింత్ ఏరియా 1022చ.అ. (కార్పెట్ ఏరియా యొక్క విస్తీర్ణం 829చ.అ.) కామన్ ఏరియా 243చ.అ. మొత్తం విస్తీర్ణం 1265చ.అ. దీనితో పాటుగా అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 74చ.గ. దీనితో పాటుగా కారు పార్కింగ్ స్లాట్/లు, దీని యొక్క షెడ్యూల్ -ఎ ఆస్తి మరియు దీని యొక్క హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్, సదరు ఆస్తి శ్రీ కెవి రమణారెడ్డి పేరిట ఉన్నది. ఎస్‌సి ద్వారా లాంఛనప్రాంగా స్వాధీనం చేసుకోబడింది.

బకాయి: రూ.30,64,016/- రిజర్వ్ ధర: రూ.39,84,000/- ఇఎండి: రూ.3,98,400/-

విక్రయం యొక్క షరతులు మరియు నిబంధనలు మరియు ప్రత్యేక సూచనలు/హెచ్చరిక: వివరాల కోసం దయచేసి నవభారత్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ www.navabharatbank.com ను సందర్శించి దీనిలోని లింక్‌ను రిఫర్ చేసుకోవాలి లేదా శ్రీ ఎన్.చక్రవర్తి, చీఫ్ మేనేజర్ గారిని మొబైల్ నెంబర్ 9440670956, 9290574004లపై ఏదైనా పనిదినాల్లో కార్యాలయపు పనివేళల్లో సంప్రదించాలని కోరడమైనది.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 21-02-2023

అధీకృత అధికారి
నవభారత్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

---

varthana — వర్ధన ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్

(గతంలో తిరుమేని ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా తెలిసినది)

రిజిస్టర్డు ఆఫీసు: నెం.టిబిసి-110, వసిష్ఠి, 3వ అంతస్తు, ఔటర్ రింగ్ రోడ్, సర్వీస్ రోడ్, 3వ బ్లాక్, HRBR లేఅవుట్, కల్యాణ్‌నగర్, బెంగళూరు-560043.
Website www.varthana.com, Email: care@varthana.com Phone: 080-68455777, Branch Office : H No:1-8-303/40,
బ్రాంచ్ ఆఫీసు: ఇ.నెం.1-8-303/40, 2వ అంతస్తు, రవిప్లాజా, పిజి రోడ్, సింధి కాలనీ, అర్బన్ కిసాన్ పైన, సికింద్రాబాద్-500003.

వేలం ద్వారా సిరాస్తి అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన

... 13-02-2023 ... రూ.54,51,615/- ... రూ.87,12,000/- ... రూ.8,71,200/- ... 28-03-2023 ... www.varthana.com ... 9003371528 ... 7306981632 ... 9133199333 ...

తేది:23-02-2023 ప్రదేశం: తెలంగాణ
అధీకృత అధికారి, వర్ధన ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్

పబ్లిక్ నోటీసు

Aegis Logistics Ltd, at 502 Skylon Co-op Hsg Society, 5th Floor, GIDC Char Rasta Vapi Valsad - India రిజిస్టర్డ్ ఆఫీస్‌ను

Sr No	Name of the Share Holder	Folio No	Certificate No	Distinctive Numbers
1	Ahmed Nawaz Alladinl	00198	2783	4022901-4026650

పైన సూచించిన షేర్ సర్టిఫికేట్‌లను ఏ విధంగానైనా కొనుగోలు చేయకుండా లేదా డీల్ చేయకుండా పబ్లిక్‌ని హెచ్చరిస్తున్నారు. పేర్కొన్న షేర్ సర్టిఫికేట్/లకి సంబంధించి ఏదైనా క్లెయిమ్ ఉన్న వ్యక్తి కంపెనీ లేదా దాని రిజిస్ట్రార్ మరియు ట్రాన్స్‌ఫర్ ఏజెంట్స్ లింక్ ఇన్‌టైమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ 247 పార్క్, C-101, 1వ అంతస్తు, L. B. S. మార్గ్, విక్రోలి (W)కి అటువంటి క్లెయిమ్‌ను దాఖలు చేయాలి. ముంబై-400083 TEL: 022 49186270 ఈ నోటీసును ప్రచురించిన 15 రోజుల తర్వాత ఎటువంటి క్లెయిమ్ స్వీకరించబడదు మరియు కంపెనీ డూప్లికేట్ షేర్ సర్టిఫికేట్/ల జారీని కొనసాగిస్తుంది.

స్థలం: హైదరాబాద్
తేదీ: 23/02/2023

అహ్మద్ నవాజ్ అల్లాదిన్

Canara Bank

వాస్రా బ్రాంచి, జి. పాండురంగ, ఇ.నం.5-3-16, 1వ అంతస్తు, శైరాం అర్కేడ్, హౌసింగ్ బోర్డ్ కాలనీ, Mob.No. 7382932189. మౌలాలి, హైదరాబాద్-500040. -500040.Email : cb3087@canarabank.com

బంగారు వేలం అమ్మకం ప్రకటన

దిగువ పేర్కొన్న వ్యక్తులకు తెలియజేయబడుచున్నది ఏమనగా, రుణ ఖాతాల్లో బకాయిని చెల్లించుటలో విఫలం చెందారు. మీరు రిజిస్టర్డు పోస్టు ద్వారా నోటీసులు పంపిన డెలివర్‌కాలేదు బ్యాంకు తెరిగి వచ్చి చేరినవి.

అందుకుగాను కోరబడుచున్నది ఏమనగా, బకాయిలను మరియు ఇతర చార్జీలను చెల్లించి తాకట్టుపెట్టిన ఆభరణాలను 28.02.2023న లేదా ముందుగా విడిపించుకోగలరు, విఫలం చెందిన ఏదైతే, సదరు సెక్యూరిటీస్‌ను బ్యాంకు అభిప్రాయం ప్రకారం, ఏవేని తదుపరి నోటీసు ఇవ్వకుండానే 28.02.2023న ఉ॥ 11గం.లకు లేదా ఏదేని ఇతర సౌలభ్యమైన తేదీన బ్యాంకు ఆవరణలో రుణగ్రహీత ఖర్చు పై బహిరంగ వేలం లో బ్యాంకుచేత విక్రయించబడుతాయి.

క్ర.సం.	రుణం తేది	లోన్ నంబరు	రుణగ్రహీత పేరు& చిరునామా
1	26/06/2020	3087836000643	సిహెచ్. పర్వతాలు, ఇ.నం.7-9/113, రాఘవేంద్ర నగర్, నాచారం, ఉప్పల్, హైదరాబాద్, తెలంగాణ 500076.

తేది: 22.02.2023, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

Canara Bank

మల్కాజిగిరి బ్రాంచి, ప్లాట్ నం.12, సర్వే నం.804 (పాత) 906 (కొత్త), గీతానగర్, మల్కాజిగిరి-500047. హైదరాబాద్. Email: cb1089@canarabank.com Cell: 8985476419

బంగారు వేలం అమ్మకం ప్రకటన

దిగువ పేర్కొన్న వ్యక్తులకు తెలియజేయబడుచున్నది ఏమనగా, రుణ ఖాతాల్లో బకాయిని చెల్లించుటలో విఫలం చెందారు. మీరు రిజిస్టర్డు పోస్టు ద్వారా నోటీసులు పంపిన డెలివర్‌కాలేదు బ్యాంకు తెరిగి వచ్చి చేరినవి.

అందుకుగాను కోరబడుచున్నది ఏమనగా, బకాయిలను మరియు ఇతర చార్జీలను చెల్లించి తాకట్టుపెట్టిన ఆభరణాలను 28.02.2023న లేదా ముందుగా విడిపించుకోగలరు, విఫలం చెందిన ఏదైతే, సదరు సెక్యూరిటీస్‌ను బ్యాంకు అభిప్రాయం ప్రకారం, ఏవేని తదుపరి నోటీసు ఇవ్వకుండానే 28.02.2023న ఉ॥ 11గం.లకు లేదా ఏదేని ఇతర సౌలభ్యమైన తేదీన బ్యాంకు ఆవరణలో రుణగ్రహీత ఖర్చు పై బహిరంగ వేలం లో బ్యాంకుచేత విక్రయించబడుతాయి.

క్ర.సం.	రుణం తేది	లోన్ నంబరు	రుణగ్రహీత పేరు& చిరునామా
1	07.12.2020	1089836000279	జి.కొండల్ రావు, ఇ.నం.13-49, యాదవ్ నగర్, హెచ్‌పి పెట్రోల్ బంక్ ప్రక్కన, మల్కాజిగిరి, హైదరాబాద్.

తేది: 22.02.2023, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

Krishna Bhima Samruddhi Local Area Bank Limited

Corporate & Regd. Office:
1-98/8 to 11/FC/501 and 1-98/8 to 11/FC/502, 5th Floor, Fortune Chambers, Image Garden Function Hall Lane, Silicon Valley, Madhapur, Hyderabad -500 081, Ph.: 040-4192 3047
CIN: U65910TG1999PLC031162, www.kbsbankindia.com, info@kbsbankindia.com

NOTICE OF LOSS OF SHARE CERTIFICATE

Notice is hereby given that the Share Certificate for equity shares issued by the Company under following folio number has been lost or misplaced.

Folio No.	Share Certificate No. (Both number inclusive)	Number of Certificate	Distinctive No. (Both number inclusive)	Number of Equity Shares	Name of Shareholder
KBS021	942	1 (One)	90,53,751 to 90,98,750	45,000 (Forty five thousand)	Venkata Naga Satya Lakshmi Narayana Ayyalasomayajula

The public is hereby warned against purchasing or dealing in any way with the above share certificate. Any claim/objection by any person in respect of said certificates must be made to the Company at its registered office within 15 days of the publication of this notice, failing which no claims/objection will be entertained and the Company will proceed to issue duplicate share certificate. Any person dealing with the above share certificate shall be doing so, solely at his/her risk as to costs and consequences and the company shall not be responsible for it in any way.

Date: 23-02-2023
Place: MADHAPUR

for Krishna Bhima Samruddhi Local Area Bank Ltd
Sd/- PA Pattnaik, Company Secretary

Union Bank of India

13561, కావూరి హిల్స్ బ్రాంచ్, ప్లాట్ నెం.10, 76, సాయి నగర్, అయ్యప్ప సొసైటీ రోడ్డు, మాధాపూర్, హైదరాబాద్-500 081, ఫోన్:040-23421247.

సర్ఫేసి యాక్ట్, 2002 ప్రకారం ఇ.-వేలం ద్వారా విక్రయం ప్రకటన

స్థిరాస్తుల యొక్క ఇ-వేలం మరియు విక్రయాన్ని సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002తో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) ప్రకారం ... 28-03-2023 ...

... tapaswiinfra@gmail.com ...

రిజర్వు ధర: రూ.7,35,00,000.00	ఇఎండి: రూ.73,50,000.00	బిడ్ పెంపు మొత్తం: రూ.5,00,000/-
రిజర్వు ధర: రూ.3,22,00,000.00	ఇఎండి: రూ.32,00,000.00	బిడ్ పెంపు మొత్తం: రూ.5,00,000/-
రిజర్వు ధర: రూ.24,78,000.00	ఇఎండి: రూ.2,47,800.00	బిడ్ పెంపు మొత్తం: రూ.10,000/-
రిజర్వు ధర: రూ.8,40,00,000.00	ఇఎండి: రూ.84,00,000.00	బిడ్ పెంపు మొత్తం: రూ.5,00,000/-

ఇ-వేలం యొక్క తేది మరియు సమయం: 28-03-2023, మధ్యాహ్నం గం.1-00 నుంచి సాయంత్రం గం.5-00 వరకు

(10 నిమిషాల నిరవధిక పొడిగింపులతో) ఇ-వేలం యొక్క వెబ్‌సైట్:www.mstcecommerce.com వేలానికి సంబంధించిన వివరాలు మరియు నిబంధనల కొరకు దయచేసి www.unionbankofindia.com ను సందర్శించండి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ప్రకారం చట్టబద్ధం 30రోజుల విక్రయం నోటీసు జారీ చేయబడినది.

తేది:14-02-2023
ప్రదేశం: హైదరాబాద్

చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సంపాదకీయం

ఈ ఘోరానికి బాధ్యత ఎవరిది..?

"మెరుపు మెరిస్తే వానకురిస్తే ఆకాశాన హరివిల్లు విరిస్తే... అది మాకేనని ఆనందించే పిల్లల్లారా పిడుగుల్లారా" అంటాడు శ్రీశ్రీ. కానీ నేటి ఆధునిక సమాజంలో పిల్లలకు ఆ స్వేచ్ఛ ఉందా? సంతోషం వచ్చినా.. బాధేసినా అమ్మ కొంగు చాటుకో... నాన్న భుజాల మీదికో చేరుకోవటమే వారికి తెలిసిన విద్య. అలాంటి చిట్టిపొట్టి చిన్నారుల జీవితాలు ప్రభుత్వాల

జీహెచ్ఎంసీ పరిధిలో 2021లో 4.61 లక్షల కుక్కలుంటే... ఈ ఏడాదిలో ఇప్పటికే వాటి సంఖ్య ఏడు లక్షలకు దాటిందని గణాంకాలు చెబుతున్నాయి. మరోవైపు వాటి నివారణా, నియంత్రణ కోసం గత ఐదేండ్లలో రూ.18 కోట్లను ఖర్చు చేశామంటూ ఏలికలు లెక్కలేసి చెబుతున్నారు. మరి ఇంత డబ్బును ఖర్చు చేసినా కుక్కలను ఎందుకు నియంత్రించలేక పోతున్నారనే ప్రశ్నకు ప్రభుత్వమే సమాధానం చెప్పాలి.

నిర్లక్ష్యం వల్లో... అధికారుల అలసత్వం వల్లో... తల్లిదండ్రుల బాధ్యతా రాహిత్యం వల్లో గాల్లో కలిసిపోతే అది క్షమించరాని నేరం. సభ్య సమాజం తలదించుకోవాల్సిన ఘోరం. మొన్నటి ఆదివారం రోజున ఇలాంటి ఘోరాతి ఘోరమే విశ్వనగరంగా మనం జబ్బలు చరుచుకుంటున్న హైదరాబాద్‌లో జరిగింది. అభం శుభం తెలియని నాలుగేండ్ల ప్రదీప్ అంబర్‌పేటలో వీధి కుక్కల దాడిలో కన్నుమూయటం హృదయమున్న వారందర్నీ కలిచివేసింది. దాడి క్రమంలో ఆ పసివాణ్ని ఓ పాత దుప్పటిని చింపినట్టో లేదా ఓ కాగితాన్ని లాగినట్టో... కుక్కలు కాలు, చేయి పట్టి లాగేసిన దృశ్యాలను సామాజిక మాధ్యమాల్లో చూసినప్పుడు గుండె నీరైంది. పాపం ఆ సమయంలో ఆ చిన్నారి ఎంత నరకయాతనను అనుభవించాడో కదా..?

ఈ ఘటన నేపథ్యంలో అనేకాంశాలను మనం లోతుగా పరిశీలించాలి... చర్చించాలి... వాటికి పరిష్కార మార్గాలను శాస్త్రీయ పద్ధతిలో కనుక్కోవాలి. 'వీధి కుక్కల స్వైర విహారం... భౌ... భౌల మోత... శునకాలతో జనాలకు తిప్పలు...' ఇలాంటి శీర్షికలతో పత్రికల్లో కథనాలు రావటం, వాటిపై అధికారులు షరా మామూలుగా వివరణలివ్వటం, ఆ తర్వాత కుక్కలు తమ పని తాము చేసుకుని పోవటమనేది రాష్ట్రంలోని నగర పాలక సంస్థల నుంచి పంచాయతీల దాకా ఏండ్లుగా కొనసాగుతున్న తతంగమే. హైదరాబాద్ నారాయణగూడలోని ఐపీఎమ్ (ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్-దీన్నే కుక్కల దవాఖానా అంటారు) దగ్గర ఒక గంట సేపు నిలబడితే చాలు... సీజన్లతో సంబంధం లేకుండా ప్రతీ రోజూ ఎంత మంది శునక బాధితులుగా మారుతున్నారనే విషయం ఇట్టే తెలిసిపోతుంది. కేవలం మనుషులే కాదు... మూగ జీవాలు సైతం కుక్కల దాడిలో బలవుతున్నాయి. ఆ క్రమంలో వాటి యజమానులు లక్షల్లో నష్టపోతున్నారు. తాజాగా సంగారెడ్డి జిల్లా చందాపూర్‌లో కుక్కల



దెబ్బకు 50 గొర్రెలు మరణించటంతో వాటిపైన్నే ఆధారపడ్డ ఓ కుటుంబం రోడ్డున పడింది. వీధి కుక్కలతోపాటు వానరాలు సైతం పల్లె, పట్నం అనే తేడా లేకుండా ఇటు జనావాసాలు, అటు పంట పొలాల్లో కిష్కింధకాండను సృష్టిస్తున్నాయి. వాటికి ధాటికి జనాలు ఇండ్లకు 24గంటలూ తలుపులేసుకోవాల్సి వస్తుండగా... రైతులు పంట పొలాల్లో కర్రలు పట్టుకుని కాపలా కాయాల్సిన దుస్థితి నెలకొన్నది.

ఇంత జరుగుతున్నా సర్కారు వారు మాత్రం కుక్కలు, కోతుల నియంత్రణకు నిర్దిష్టమైన చర్యలు తీసుకుంటున్న దాఖలాలు కనబడటం లేదు. అలా తీసుకుని ఉంటే వాటి సంఖ్య ఏడాదికేడాది పెరుగుతూ ఉండేది కాదు. జీహెచ్ఎంసీ పరిధిలో 2021లో 4.61 లక్షల కుక్కలుంటే... ఈ ఏడాదిలో ఇప్పటికే వాటి సంఖ్య ఏడు లక్షలకు దాటిందని గణాంకాలు చెబుతున్నాయి. మరోవైపు వాటి నివారణా, నియంత్రణ కోసం గత ఐదేండ్లలో రూ.18 కోట్లను ఖర్చు చేశామంటూ ఏలికలు లెక్కలేసి చెబుతున్నారు. మరి ఇంత డబ్బును ఖర్చు చేసినా కుక్కలను ఎందుకు నియంత్రించలేక పోతున్నారనే ప్రశ్నకు ప్రభుత్వమే సమాధానం చెప్పాలి. ఈ క్రమంలో కుక్కలు కరిచినప్పుడు రేబిస్ లాంటి వ్యాధులు రాకుండా ఉండేందుకు వాటికి శాస్త్రీయ పద్ధతుల్లో వ్యాక్సిన్లు వేయటం, వాటి సంఖ్య పెరగకుండా ఉండేందుకు అధునాతన పద్ధతుల్లో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయటమనేది ఒక కార్యక్రమంగా చేపట్టాలి. దీన్ని నిరంతరం కొనసాగించాలి. ఇందుకోసం జంతు నిపుణులు, శాస్త్రవేత్తలు, వైద్యులతో తక్షణమే ఒక ప్రత్యేక సమావేశం నిర్వహించాలి. తద్వారా కుక్కలు లేదా కోతులు కరిచిన తర్వాత వైద్యం కంటే అవి కరవకముందే తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ అంశాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం నిర్వహించటం ద్వారా వారిలో అవగాహన పెంపొందించాలి. 'వానలు రావాలి.. కోతులు వనాలకు వాపస్ పోవాలి...' అంటూ యాసలు, ప్రాసలతో కూడిన ప్రసంగాలకే ప్రభుత్వ పెద్దలు పరిమితం కాకుండా అవి నిజంగానే వాపస్ అయ్యేలా చర్యలు తీసుకోవాలి.

మరోవైపు పెటా (పీపుల్ ఫర్ ద ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్) లాంటి సంస్థలు, జంతు ప్రేమికులమని చెప్పుకు తిరిగేవారు సైతం ప్రదీప్ మరణంలాంటి ఉదంతాలను గుర్తెరగాలి. కేవలం జంతువుల హక్కులంటూ నినదించకుండా సాటి మనుషుల ప్రాణాల గురించి కూడా కొంచెం ఆలోచించాలి. ప్రభుత్వం కూడా వారితో చర్చించి సలహాలు, సూచనలు స్వీకరించి వారి తోడ్పాటు ద్వారా సమస్యకు పరిష్కారం కనుగొనాలి. లేదంటే చిన్నారుల ప్రాణాలకు, రైతులకు జరిగే నష్టానికి... వెరసి ఇలాంటి అనేకానేక ఘోరాలకు బాధ్యత ఎవరిదనేది సమాధానం లేని ప్రశ్నాగా మిగిలిపోకూడదు.



ఏది ధర్మం?



కె. శాంతారావు
9959745723

* పొద్దస్తమానమూ ఆ టి.వి. చూస్తూ పండిత ప్రవచనాలు వినటమేనా... కాస్త వంటింట్లోకి వచ్చి సాయపడేది ఏమన్నా ఉందా..?

* నీకు ప్రవచనాలు అంటే లెక్కేలేదు సుమీ.... ధర్మ రహస్యాలను వారుకాకపోతే లోకానికి ఎవరు చెపుతారు?

* దేవుడు ఏమన్నా వారిని తన ప్రతినిధులుగా పంపించడాఏమిటి? ఉపదేశాలు చేయమనీ...

* ఏమేవ్! ఎంతబడితే అంత వాగేస్తున్నావ్... అసలిది నీ పుర్రెకు పుట్టిన బుద్దేనా..?

* విషయం చెప్తాను వినండి. నయేమా అనే రేడియో జాకీ, ఒక ముస్లిం స్కాలర్ ఆల్ వజీద్‌ను పట్టుకుని దుమ్ము దులిపేసింది. ఇతరుల మీద తీర్పులు చెప్పడానికి అల్లా మిమ్మల్ని నియమించారా? ఏమిటి? మేము అల్లాకు జవాబుదారీ కానీ, మీక్కాదు. ఎవరైనా ఏదైనా అభిప్రాయం అడిగేవరకు దానిని మీ వద్దే అంటిపెట్టుకోండి. తగుదునమ్మా అంటూ ప్రతిదాంట్లో తల దూర్చమాకండి. ఎప్పుడు బడితే అప్పుడు ఎలా అయితే అలా ఇతరుల జీవితాలపై వ్యాఖ్యానం చేయకండి. మంచి ముస్లిం పెద్దల్లా మీ మర్యాదను కాపాడుకోండి అని ఘాటుగా సమాధానమిచ్చింది.

* ఏమిటీ ఆ మతంలో కూడా అలా మత పెద్దల్ని ఎదిరించే మహిళలు ఉన్నారా?

* అయ్యో మీ మతిమండా... పాకిస్థాన్ మత ఛాందస ఉగ్రవాదుల హుకుంను ధిక్కరించి, ప్రాణాలకు తెగించి మొత్తం మహిళా విద్యను తన ఆచరణలో ముందుకు నడిపిన మలాలా గురించి తెలియకపోతే నేనేం చేసేది?

* అవునవును మర్చిపోయా. మన భారతీయుడు కైలాస్ సత్యర్థితో పాటు ఆమెకు కూడా నోబుల్ బహుమతి వచ్చిందిగా.

* అంతే కాదు, అతిపిన్న వయసులో నోబుల్ బహుమతి గెలుచుకున్న ధీరవనిత మలాలా... తెలుసా.

* ఊ... ఊ... మహిళా సాహసం మాట వస్తే చాలు నీలో ఆవేశం తెగ పొంగుకొచ్చేస్తుంది సుమీ.

* ఉప్పు కారం తింటున్నాముగా. ఉన్నది ఒప్పుకోవడానికి గుటకలు మింగడం దేనికీ..?

* సరే దారి మళ్ళకు. అసలు విషయానికి రా.

* బాలివుడ్ నటి స్వరా భాస్కర్. సమాజ్ వాదీపార్టీ నేత పహాద్. వారిద్దరు ఇటీవలే వివాహం చేసుకున్నారు. సాధారణ వ్యక్తులు కాదు వారివురు. మంచి వక్తలు. వారి అద్భుత ప్రసంగాలతో జనాల్ని ఉర్రూతలూగిస్తారు. భావజాలాలు ఒకటి కావడంతో వారి మధ్య స్నేహం చిగురించి, చివరకు పెళ్ళయింది.

* మంచిదేగా.

* అందరూ అంత తేలిగ్గా అంగీకరించరు కదండీ! కొందరు కోడిగుడ్డు మీద ఈకలు పీకాలని చూస్తున్నారు.

* ఏమిటా వేళాకోళం సూటిగా చెప్పొచ్చుగా.

* వారిద్దరిదీ ఒకటే కులమేనా, ఒకటే మతమేనా, వయసు తేడా ఏంటి? ఇద్దరికే మొదటి పెళ్ళేనా ఇది... అంటూ ఆరాలు తీస్తున్నారు.

* తీయరా ఏమిటి? పెద్దలన్నాక. మనమంతా ఒక నాగరిక సమాజంలో జీవిస్తున్నాముగా...

* నేనూ అనేది అదే. వారేమీ పసిపిల్లలు కాదుకదా! వారి వారి రంగాల్లో ముఖ్యులు. ఒక విధంగా సెలబ్రిటీలు. 31ఏండ్ల పహాద్ కన్నా స్వరాభాస్కర్ మూడేండ్ల పెద్ద. కేంద్రం తెచ్చిన పౌరసత్వ చట్టం (సి.ఎ.ఎ.)కు వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో వారిద్దరూ పాల్గొన్నారు. వారి వివాహానికి ప్రాతిపదిక ఉద్యమం. ఈ సత్యం గుర్తించక ఆంక్షలు పెడితే ఎలా?

* ఎవరేమన్నారు ఏమిటి?

* అదే ఆ ముస్లిం పెద్ద ఆల్ వజీద్, ఇది చెల్లని పెళ్ళి అని అంటున్నాడు. స్వరా భాస్కర్ ముస్లిం కాక, ఆమె భర్త ముస్లిం అయితే ఈ పెళ్ళి చెల్లదట. పవిత్రారాధకురాలైన మహిళ 'విశ్వాసి' కానంతవరకు వివాహం చేసుకోకూడదని అల్లా చెప్పాడట. కేవలం వివాహం కోసమే ఆ ఇస్లాంను స్వీకరించినా దానిని కూడా అల్లా అంగీకరించదని ఈయనగారు అంటున్నారు.

ఇక్కడే నా అభ్యంతరం. ఆ 'విశ్వాసి' అన్న పదం మహిళలకే వర్తిస్తుందా..? పురుషులకు వర్తించదా ఏమిటి? దేవుని దృష్టిలో మహిళలకో ధర్మం, పురుషులకో ధర్మమా... ఏమిటి?

* అవన్నీ మన కెందుకే... వారి మతం వారి గొడవ.

* అదేమటండీ అలా అంటారు. వారూ మనలాంటి మనుషులేగా.

* నీతో నేను వాదించలేనుగాని ఎవరి ధర్మాలు వారివి.

* ధర్మాలు కాదు, ఎవరి జీవితాలు వారివి అనండి ఒప్పుకుంటాను. ధర్మం పేరుతో అణచాలని చూస్తే నేను తగ్గేదేలే ఆ...

* ఏమిటోయ్, ఇంకా కుతకుతలాడుతున్నావ్, నేను చేతులెత్తేసానుగా...

* ఇలా రండి. కూర్చోండి. సుప్రీంకోర్టు అంటే ఏమిటి? మన దేశ అత్యున్నత ధర్మాసనం కదా! మన రాజ్యాంగాన్ని, మన సుప్రీం కోర్టును మనమే కదా నిర్మించుకున్నది. ఇప్పుడు వాటికి కూడా కళంకాన్ని ఆపాదిస్తూ కొందరు రాతలు రాస్తున్నారు. కూతలు కూస్తున్నారు. అదే నా బాధ. ఉగ్రవాదులను కాపాడేందుకు దేశ వ్యతిరేక శక్తులు సుప్రీం కోర్టును ఒక పనిముట్టుగా వాడుకుంటున్నాయట. ఎంత అబద్ధం? రాజ్యాంగాన్ని, ధర్మాసనాన్ని ఇలా తెగనాడుకుంటూ పోతే ఓ భారతీయురాలిగా నేనెందుకు సహించాలి? మనల్ని మనం అవమానించుకోవడం కాదా ఇది. అదీ ధర్మం పేరిట.

* ఇంతకీ ఏమంటావ్?

* ప్రవచన కారులు అంధవిశ్వాసాలు, అసత్యాలు చెబుతూ అదే అసలైన ధర్మం అంటే నేనెందుకు అంగీకరించాలి. నా దృష్టిలో ధర్మం అంటే పాటించేది. పరోపకారం పుణ్యం. పరపీడనం పాపం. ఏమంటారు?

* ఏమంటాను. నీవుచెప్పింది రైటంటాను.

బీమా ప్రీమియంపై జీఎస్టీ భారాన్ని తగ్గించాలి

"నన్ను బ్రోవమని చెప్పవే, సీతమ్మ తల్లి నన్ను బ్రోవమని చెప్పవే..." తనను రక్షించమని భక్త రామదాసు (కంచర్ల గోపన్న) ఆర్ద్రతతో మొరపెట్టుకున్న వైనం. రాముడు, లక్ష్మణుడు గోల్కొండ నవాబు తానీషాను కలిసి రామదాసు బాకీ తీర్చేసి అతన్ని ఖైదు నుండి విడిపించారన్న కథను తెలుగు రాష్ట్రాలలో విననని వారు ఉండరు. అయితే, దేశీయ బీమా రంగ ప్రయోజనాల కోసం బీమా ప్రీమియంపై జీఎస్‌టీ భారాన్ని తగ్గించమని లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్(మొత్తం దేశీయ జీవిత బీమా కంపెనీల సమాఖ్య) గత కొన్నేళ్లుగా మొర పెట్టుకుంటున్నా ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఏమాత్రం కరుణించలేదు. తాజా జీఎస్‌టీ కౌన్సిల్ సమావేశాల్లో పెన్సిల్ షార్ప్ (నర్)లపై మాత్రం జీఎస్‌టీని 18శాతం నుండి 12శాతానికి తగ్గించారు. ఏడాదికి లక్షల కోట్ల రూపాయలు బీమా రంగం నుండి ప్రభుత్వానికి పెట్టుబడుల రూపంలో అందుతున్నా, బీమా రంగ విన్నపాలను కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు.



పి. సతీష్

గత కొన్నేళ్లుగా అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం (ఏఐఐఈఏ) బీమా ప్రీమియంపై 18శాతం పన్ను విధించడాన్ని వ్యతిరేకిస్తూ స్ఫూర్తి వంతమైన పోరాటాన్ని కొనసాగిస్తోంది. బీమా రంగంలో జీఎస్‌టీ భారాన్ని తగ్గించాలని ఉద్యోగులు, ఏజెంట్లతో కలిసి దేశవ్యాప్తంగా 46 లక్షల పాలసీదారుల చేత ఆనాటి ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీకి లేఖలు రాయించింది. ఇప్పుడు కూడా దాదాపు 450మంది పార్లమెంట్ సభ్యులను కలిసి వినతిపత్రాలను అందజేసింది.

2047 కల్లా ప్రతీ పౌరునికి బీమా సౌకర్యం కల్పించాలనే నినాదాన్ని బీమా నియంత్రణ సంస్థ (ఐఆర్‌డిఏ) ఇచ్చింది. ఇది సాకారం కావాలంటే దేశంలో ఉన్న 44కోట్ల మిల్లెన్నియల్స్(యువ ఉద్యోగులు)ను జీవిత బీమా పరిశ్రమ ఆకర్షించాలి. మరి అలా జరగాలంటే, బీమా ద్వారా చేసే పొదుపు ఆకర్షణీయంగా ఉండాలి. బీమా పొదుపుపై ఇంతంత భారాలు మోపితే అది సంస్థకూ, పాలసీదారులకు భారం కాదా?

దీనిపై దేశంలోని అనేక మంది పార్లమెంట్ సభ్యులు లోక్‌సభ జీరో అవర్‌లో ప్రస్తావించారు. భారత ప్రభుత్వం 1 జూలై 2017 నుండి వస్తువులు, సేవా పన్ను (జీఎస్‌టీ) బిల్లును రూపొందించింది. ఇది ప్రజల, దేశం శ్రేయస్సు కోసం కంటూ ప్రభుత్వం ప్రారంభించిన ప్రధాన పన్ను సంస్కరణ. ఆహార ధాన్యాలు, పప్పులు, కూరగాయలు, పాలు వంటి నిత్యావసర వస్తువులపై జీఎస్టీని జీరోగా నిర్ణయించారు. ఆహారం, దుస్తులు, నివాసం తర్వాత, బీమా రక్షణ ప్రజలకు ముఖ్యమైన అవసరం. అందుకని, ప్రభుత్వం పన్ను రాయితీలు ఇవ్వడం ద్వారా బీమా పథకాల ద్వారా పొదుపును ప్రోత్సహించాలి. అప్పుడు మాత్రమే బీమా పాలసీలను కొనుగోలు చేయడానికి బీమా చేయదగిన ప్రజలు ఆకర్షితులవుతారు. కాబట్టి ఇది దేశంలో ఎక్కువ బీమా వ్యాప్తికి సహాయపడుతుంది. పాలసీదారు అకాల మరణం సంభవించినప్పుడు అతని కుటుంబానికి అవసరమైన ఆర్థిక భద్రతను అందించడమే కాకుండా, దేశ నిర్మాణ కార్యకలాపాల కోసం ప్రజల దీర్ఘకాలిక పొదుపును పెట్టుబడి పెట్టడంలో ప్రభుత్వానికి సహాయం చేస్తుంది. జీవిత బీమా ఉత్పత్తులపై జీఎస్టీని నిర్ణయించేటప్పుడు ప్రభుత్వం ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుంటుందని మేము అభిప్రాయపడ్డాము. కానీ, టర్మ్ ఇన్సూరెన్స్, హెల్త్, యులిప్ పాలసీలపై జీఎస్టీ 18శాతంగా, లైఫ్, పెన్షన్ ఉత్పత్తుల సింగిల్ ప్రీమియంతో సహా కొత్త బిజినెస్ ప్రీమియంపై జీఎస్టీ 4.5శాతంగా నిర్ణయించబడింది. అయితే రెన్యూవల్ ప్రీమియంలకు 2.25శాతం సింగిల్ ప్రీమియం యాన్యుటీలకు 1.8శాతంగా జీఎస్టీ నిర్ణయించబడింది. జీవిత బీమా ఉత్పత్తులు, ప్రీమియంలపై జీఎస్‌టీ విధించడం పాలసీదారులపై భారం మోపడమే గాక వారి పొదుపును నిరుత్సాహ పరుస్తుంది. బీమా పరిశ్రమ వృద్ధికి ఇది ప్రతిబంధకంగా మారనుంది. ప్రభుత్వం బీమా రంగంలో జీఎస్టీను తగ్గించాలని అనేక మంది పార్లమెంట్ సభ్యులు వివిధ సందర్భాల్లో ప్రభుత్వాన్ని కోరారు. అయినా, కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం లక్ష్య పెట్టడంలేదు.

ఐఆర్‌డిఏ (బీమా నియంత్రణ సంస్థ) పూర్వ సభ్యులు నీలేష్ సాతే ఒక పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇలా అన్నారు... "దేశంలో అందరికీ సామాజిక భద్రతలేని పరిస్థితుల్లో, బీమా చేయించుకోవడం తప్పనిసరి అవుతుంది. అన్ని నిత్యావసర వస్తువులు, సేవలు జీఎస్టీ పరిధిలోంచి తప్పిస్తున్న నేపథ్యంలో బీమా ప్రీమియంపై ఇంత పన్నా!! ప్రపంచంలో ఏ దేశంలో కూడా బీమా ప్రీమియం మీద ఇంత పన్ను వేయట్లేదు. ఆర్థిక సేవలు అయినప్పటికీ బ్యాంకింగ్, మ్యూచువల్ ఫండ్ల సేవల మీద జీఎస్టీ లేదు. బీమా ప్రీమియం మీద కనీ విని ఎరగని పన్ను భారం మోపుతున్నారు. యాన్యుటీ పాలసీలపై కూడా ఇంత పన్ను భారమా" అని నీలేష్ సాతే వాపోయారు.

ఎల్ఐసి చైర్‌పర్సన్ ఎంఆర్ కుమార్ సైతం బీమా ప్రీమియమ్‌లపై మాట్లాడుతూ... "జీవిత బీమా ప్రీమియంలపై 18శాతం జీఎస్టీ లెవీ చాలా ఎక్కువగా ఉందన్నారు. భారతదేశంలో బీమా ఇప్పటికీ విక్రయించబడుతోంది. కొనుగోలు చేయబడలేదు. ప్రజలు బీమాను కలిగి ఉండటం ఒక సంపూర్ణ అవసరం. అందుకే ఎల్ఐసి సంస్థ దాని కోసం పని చేస్తోంది. మేము మా ఏజెంట్లు, మధ్యవర్తులకు ప్రజలకు బీమా రక్షణ ఇవ్వాలని చెబుతాము." "జీఎస్‌టీలో ప్రజలకు కొంత తగ్గింపు చేసినట్లయితే అర్థవంతంగా ఉంటుంది. వాస్తవానికి, ఎల్ఐసి చాలా పాత పాలసీలపై జిఎస్‌టి భారాన్ని ఇప్పటికే భరిస్తూ ఉంది, అయితే, ప్రస్తుతం అది పాలసీ హోల్డర్‌లకు బదిలీ అయ్యింది. వార్షిక బీమా ప్రీమియంలపై ఎటువంటి జీఎస్టీ విధించకూడదనే అంశం మరింత బీమాను విక్రయించడానికి కంపెనీకి సహాయపడవచ్చు" అని ఆయన వ్యాఖ్యానించారు.

విలాస వస్తువు లైన బంగారంపై 3శాతం, నగిషీ చెక్కిన డైమండ్లపై 0.25శాతం పన్ను విధిస్తూ ,ప్రాణాధార మందులు, ప్రాణవాయువుపై 12 నుండి 18శాతం జీఎస్టీ భారమా!! ప్రజలకు సామాజిక భద్రత, ఆరోగ్య బీమా సేవలు అందిస్తున్న బీమా రంగంపై 18శాతం జీఎస్టీ నా!! ప్రపంచంలో ఏ దేశంలో కూడా సామాజిక భద్రతపై 18శాతం పన్ను లేదు. ప్రజల పొదుపుపై పన్ను, మందులు, సామాన్యులు వాడే ఆహార పదార్థాలు, వస్తువులపై అధిక జీఎస్టీ విధించడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి!!

2021-22లో జీవిత బీమా పరిశ్రమ నుండి మొత్తం దేశ ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడులు రూ.49,52,187 కోట్లు) కాగా, అందులో ఒక్క ఎల్ఐసి (రూ.36,79,475కోట్లు) వాటా 74.3శాతం ఉంది. కేంద్ర ప్రభుత్వ సెక్యూరిటీలలో మొత్తం బీమా పరిశ్రమ రూ.18,94,074 కోట్లు పెట్టుబడులు పెట్టగా, అందులో ఎల్ఐసి వాటా రూ.15,40,381 కోట్లు. రాష్ట్ర ప్రభుత్వ సెక్యూరిటీలు, ప్రాజెక్టులలో మొత్తం బీమా పరిశ్రమ రూ 10,79,100 కోట్లు పెట్టుబడులు పెట్టగా, అందులో ఎల్ఐసి వాటా రూ.10,04,957 కోట్లు ఉంది.

ఎల్ఐసి ద్వారానే కేంద్ర ప్రభుత్వానికి ఏటా రూ.లక్షల కోట్ల పెట్టుబడులు అందుతున్నాయి. ప్రభుత్వ అంతర్గత నిధుల సమీకరణలో ఎల్ఐసి వాటా 25శాతం పైబడి ఉంది. 31 మార్చి 2022 నాటికి ఎల్ఐసి రూ.36 లక్షల కోట్ల పెట్టుబడులను ప్రజా సంక్షేమానికి అందించింది. ఇందులో రూ.26.86 లక్షల కోట్ల పైబడి నిధులను కేంద్ర, రాష్ట్ర సెక్యూరిటీలలో, హౌసింగ్, నీటిపారుదల సౌకర్యాల కల్పన కోసం ఎల్.ఐ.సి కేటాయించింది. 12వ పంచవర్ష ప్రణాళిక కాలంలో (1 ఏప్రిల్ 2012 నుండి 31 మార్చి 2017 వరకు) రూ.14,23,055 కోట్లు కేంద్ర ప్రభుత్వానికి ఎల్.ఐ.సి సమకూర్చింది. 13వ పంచవర్ష ప్రణాళిక కాలంలో (1 మార్చి, 2017 నుండి 31 మార్చి 2022) దాదాపు రూ.28 లక్షల కోట్ల పెట్టుబడులను కేంద్ర ప్రభుత్వానికి ఎల్ఐసి అందించింది. దేశ అంతర్గత వనరుల సమీకరణలో ఎల్.ఐ.సి వాటా 25శాత పై మాటే. 99శాతం పైబడి క్లెయిమ్‌లను పరిష్కరించడం ద్వారా ఎల్ఐసి ప్రపంచంలోనే మొదటి స్థానంలో నిలిచింది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో ఎల్ఐసి 2 కోట్ల పైబడి క్లెయిమ్స్ చెల్లించి ప్రపంచంలోనే క్లెయిమ్ పరిష్కారంలో అత్యుత్తమ బీమా సంస్థగా పేరెన్నికకంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో దేశీయ జీవిత బీమా పరిశ్రమ 15.87లక్షల డెత్ క్లయిములు పరిష్కరిస్తే, అందులో ఒక్క ఎల్ఐసి సంస్థనే 13.49లక్షల డెత్ క్లైములను(రూ 28,408 కోట్ల మొత్తాన్ని) పరిష్కరించింది. బీమా ప్రీమియమ్‌లపై పన్ను భారాన్ని తగ్గిస్తే ఎల్ఐసి సంస్థ పాలసీదారులకి ఇంకా మెరుగైన ఆర్థిక ప్రయోజనాలు అందించగలదు. పాలసీదారులు కూడా మరింత ఉత్సాహంతో పాలసీలు తీసుకునే అవకాశం ఉంది. స్విస్ రే అనే సంస్థ అంచనాల ప్రకారం 2032 కల్లా భారత్ ప్రపంచంలో 6వ అతిపెద్ద బీమా మార్కెట్‌గా ఎదగనుంది. 2021లో కోవిడ్ మహమ్మారి దెబ్బకు మన దేశంలో 22.5శాతం ఆరోగ్య బీమా ప్రీమియమ్‌లు పెరిగాయి. 2022లో ఆర్థిక వ్యవస్థ కోవిడ్ తదనంతర పరిస్థితుల నుంచి కోలుకున్నాక, మోటార్ ప్రీమియమ్‌లు సైతం దాదాపు 2.9శాతం పైబడి పెరిగాయి. మరి ఆరోగ్య బీమాపై, థర్డ్ పార్టీ ప్రీమియంపై 18శాతం పన్ను భారం మోపడం, ప్రజలు తమకు తాము కల్పించుకునే సామాజిక భద్రతపై భారం వేయడం కాదా!! బీమా వ్యాప్తి విషయంలో 2021-22లో మన దేశం (4.2శాతం) చైనా(2.4శాతం)ను, బ్రిటన్ (3.0శాతం)ను దాటి ఉండడం విశేషం. 2017-22 మధ్య కాలంలో దేశీయ బీమా పరిశ్రమ మొత్తం ప్రీమియం ఆదాయం విషయంలో 11శాతం, నూతన వ్యాపార ప్రీమియంలో 17శాతం కాంపౌండ్ వృద్ధి సాధించి ంది. అత్యంత ప్రతికూల పరిస్థితుల నడుమ దేశీయ బీమా రంగం ఈ పురోగతి సాధించింది.



స్విస్ రే అనే సంస్థ అంచనాల ప్రకారం 2032 కల్లా భారత్ ప్రపంచంలో 6వ అతిపెద్ద బీమా మార్కెట్‌గా ఎదగనుంది.2021లో కోవిడ్ మహమ్మారి దెబ్బకు మన దేశంలో 22.5శాతం ఆరోగ్య బీమా ప్రీమియమ్‌లు పెరిగాయి. 2022లో ఆర్థిక వ్యవస్థ కోవిడ్ తదనంతర పరిస్థితుల నుంచి కోలుకున్నాక, మోటార్ ప్రీమియమ్‌లు సైతం దాదాపు 2.9శాతం పైబడి పెరిగాయి. మరి ఆరోగ్య బీమాపై, థర్డ్ పార్టీ ప్రీమియంపై 18శాతం పన్ను భారం మోపడం, ప్రజలు తమకు తాము కల్పించుకునే సామాజిక భద్రతపై భారం వేయడం కాదా!!

2047 కల్లా ప్రతీ పౌరునికి బీమా సౌకర్యం కల్పించాలనే నినాదాన్ని బీమా నియంత్రణ సంస్థ (ఐఆర్‌డిఏ) ఇచ్చింది. ఇది సాకారం కావాలంటే దేశంలో ఉన్న 44కోట్ల మిల్లెన్నియల్స్(యువ ఉద్యోగులు)ను జీవిత బీమా పరిశ్రమ ఆకర్షించాలి. మరి అలా జరగాలంటే, బీమా ద్వారా చేసే పొదుపు ఆకర్షణీయంగా ఉండాలి. బీమా పొదుపుపై ఇంతంత భారాలు మోపితే అది సంస్థకూ, పాలసీదారులకు భారం కాదా? 'ఎవడబ్బ సొమ్మని కులుకుతూ తిరిగేవు రామచంద్రా...' అని పాడి భక్త రామదాసు సాక్షాత్తూ శ్రీ రామచంద్రున్నే నిలదీశాడు. సహేతుకమైన అంశంపై ఎవరినైనా ప్రశ్నించే సంస్కృతి మనది. దేశీయ బీమా రంగం నుంచి దేశ సర్వతో ముఖాభివృద్ధి పేరుతో ఏడాదికి రూ.5లక్షల కోట్ల పెట్టుబడులను జుర్రుకుంటున్న ప్రభుత్వాన్ని 40 కోట్ల పాలసీదారులు నిలదీయాల్సిన అవసరం ఉందా, లేదా?? ఏఐఐఈఏ, ఏజెంట్ల సంఘాలు ఇప్పటికే అనేక ఉద్యమాల, పోరాటాల ద్వారా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నాయి. బీమా ప్రీమియంపై అన్యాయంగా మోపుతోన్న జీఎస్టీ భారం తగ్గించాలని బీమా రంగ ఉద్యోగులు, ఏజెంట్లు, పాలసీ దారుల సహకారంతో సమరశీల పోరాటాలు భవిష్యత్‌లో కూడా కొనసాగించ వలసి ఉంది.

సెల్:9441797900

ఆరోగ్య రంగంపై ప్రభుత్వాల నిర్లక్ష్యం

కేంద్ర ప్రభుత్వం ఆరోగ్యం రంగానికి బడ్జెట్ కేటాయింపులు తగ్గిస్తూ వస్తోంది. ఆయుష్‌ను కలుపుకుని ఆరోగ్య రంగానికి 2023-24 బడ్జెట్‌లో రూ.92,803 కోట్లు కేటాయించగా, 2022-23లో రూ.89,251 కోట్లు కేటాయించింది. ముందటేడాది కంటే రూ.3,552 కోట్లు పెంచినట్లు కన్పించినా, ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుంటే కేటాయింపులు రెండు శాతం తగ్గాయి. ఈ ఆరోగ్య ఖర్చులు జీడీపీలో 0.3శాతం, బడ్జెట్‌లో 2శాతం కంటే తక్కువగా ఉన్నాయి. ఈ కేటాయింపుల కోతను పరిశీలిస్తే కేంద్ర ప్రభుత్వానికి సామాన్య ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ, బాధ్యత లేదన్నది స్పష్టమవుతోంది. దేశ జీడీపీలో కనీసంగా ఐదు శాతం ఆరోగ్యానికి కేటాయించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించింది. కానీ ప్రభుత్వం ఏనాడూ ఆ దిశగా బడ్జెట్ కేటాయించలేదు.



టి. కామేశ్వరరావు

'జాతీయ ఆరోగ్య మిషన్ ప్రోగ్రామ్' (ఎన్‌హెచ్ఎమ్‌పి)కు కేటాయింపుల తగ్గుదల పిల్లల ఆరోగ్య సంరక్షణపై ప్రభావం చూపుతుంది. మహిళల ఆరోగ్యానికి సంబంధిం చిన ఇతర కీలక అంశాలను ప్రస్తుత బడ్జెట్‌లో విస్మరించింది. ప్రధాన మంత్రి మాతృవందన యోజన వంటి పథకాలకు 2022-23లో రూ.2,622 కోట్లు కేటాయించిన ప్రభుత్వం 2023-24లో రూ.2,582 కోట్లకు కుదించింది. అంగన్‌వాడీ, పోషణ్ వంటి పథకాలకు పరిమితంగా రూ.291 కోట్లు కేటాయించింది. ఈ పథకంలోనే అంగన్‌వాడీ సేవలు, పోషణ అభియాన్, కౌమార బాలిక పథకం, జాతీయ శిశు సంరక్షణ పథకం వంటి ముఖ్యమైనవి ఉన్నాయి. ప్రభుత్వం ఐసిడిఎస్‌కు చేసిన కేటాయింపులను 2014-15తో పోల్చి చూసినప్పుడు క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి. 'జాతీయ ఆరోగ్య మిషన్'కు రూ.1438 కోట్లు కేటాయింపులు తగ్గాయి. ఎన్‌హెచ్ఎమ్‌కు కేటాయింపులు తగ్గడంతో రాష్ట్రాలకు బదిలీ చేసే నిధులు తగ్గనున్నాయి. దీంతో ఆయా రాష్ట్రాల్లో ఆరోగ్య సేవలు పేద కుటుంబాలకు అందని పరిస్థితి ఏర్పడనుంది. సురక్షిత మాతృత్వం, యూనివర్సల్ టీకా, వివిధ వ్యాధుల నియంత్రణ కార్యక్రమాలపై నిధుల కోత ప్రభావం పడనుంది.

ఆరోగ్య రంగంలో పరిశోధనలకు ప్రాధాన్యత తగ్గుతున్నది. పరిశోధన రంగానికి ఆరోగ్య బడ్జెట్‌లో మూడు శాతం కేటాయించింది. 2020-21లో ఆరోగ్య పరిశోధనల వాస్తవ వ్యయం 3.8శాతం కాగా, ఈ బడ్జెట్‌లో 3.1శాతానికి తగ్గింది. కోవిడ్ వ్యాక్సిన్‌లతో పాటు పలు ఆరోగ్య పరిశోధనలను చేపట్టిన ఐసిఎమ్ఆర్‌కు నిధులు తగ్గించింది. 2021-22లో ఐసిఎమ్ఆర్‌కు రూ.2,358 కోట్లు, 20 22-23 రూ.2,198 కోట్లు కేటాయించింది. 17శాతం నిధులు పరిశోధనలపై తగ్గించింది.



ఈ ఏడాది కేటాయింపులు రూ.2359 కోట్లు. 2021-22 నాటి కేటాయింపులకు సమానంగా ఉంది.

కోవిడ్ కాలంలో ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన (పిఎమ్‌జెఎవై) పథకం పేద, అణగారిన వర్గ ప్రజలకు ఆరోగ్య సేవలను అందించడంలో ఘోరంగా విఫలమైంది. బీమా చెల్లింపులలో గణనీయమైన తగ్గుదల కనిపించింది. 2021-22లో పిఎమ్‌జెఎవైకు రూ.6,400 కోట్లు కేటాయించి, రూ.3,115 కోట్లు ఖర్చుపెట్టింది. వాస్తవానికి పిఎమ్‌జెఎవై పథకం కింద 75శాతం చెల్లింపులు ప్రయివేటు ఆస్పత్రులకు వెళ్తున్నాయి. ఈ ఆస్పత్రులకు ప్రజాధనం దోచిపెట్టే పిఎమ్‌జెఎవై పథకం కంటే, ప్రజా ఆరోగ్య వ్యవస్థను పటిష్ట పరచడానికి ఆ నిధులు వినియోగిస్తే మంచి ఫలితాలు వస్తాయి.

జాతీయ టెలీ మెంటల్ హెల్త్ పథకాన్ని ప్రకటించినప్పటికీ, ప్రస్తుత జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్ర మాలు నిధుల సమస్యతో సరిగా నిర్వహించడం లేదు. 2021-22లో రూ.20.46 కోట్లు ఖర్చు చేసింది. మానసిక ఆరోగ్య పథకాలకు ప్రోత్సాహం లేకపోవడంతో టెలీ మెంటల్ హెల్త్ ప్రారంభ లబ్ధి సమాజంలో కొన్ని ఉన్నత వర్గాలకే పరిమితమైంది. ఎన్‌హెచ్ఎమ్‌పి ప్రారంభించిన చాలా ఏండ్ల తరువాత కూడా ఈ అంతరం కొనసాగుతున్నది. ఆయుష్మాన్ భారత్ కింద చేసిన కేటాయింపులలో అధిక భాగం ఖర్చు చేయడంలేదు. పబ్లిక్ హెల్త్ కేర్ డెలివరీ వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తూ, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డుల తయారీకి ప్రాధాన్యత ఇవ్వడంపై అనేక సందేహాలు తలెత్తుతున్నాయి. పెద్ద ఐ.టి కంపెనీలు, వాణిజ్య ఆరోగ్య బీమా కంపెనీలకు ప్రయోజనకరంగా ఈ పథకం ఉంది.

'జాతీయ ఆరోగ్య మిషన్ ప్రోగ్రామ్' (ఎన్‌హెచ్ఎమ్‌పి)కు కేటాయింపుల తగ్గుదల పిల్లల ఆరోగ్య సంరక్షణపై ప్రభావం చూపుతుంది. మహిళల ఆరోగ్యానికి సంబంధించిన ఇతర కీలక అంశాలను ప్రస్తుత బడ్జెట్‌లో విస్మరించింది. ప్రధానమంత్రి మాతృవందన యోజన వంటి పథకాలకు 2022-23లో రూ.2,622 కోట్లు కేటాయించిన ప్రభుత్వం 2023-24లో రూ.2,582 కోట్లకు కుదించింది.

ఆరోగ్య రంగానికి ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు చూస్తే కోవిడ్ పాఠాల నుంచి గుణపాఠం నేర్చుకున్నట్లు లేదు. ప్రపంచ వ్యాపితంగా అనేక మంది శాస్త్రవేత్తలు, వైద్య నిపుణులు రాబోయే ఆరోగ్య ప్రమాదాలపై పలు హెచ్చరికలు, సూచనలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరి స్తున్నాయి. ప్రయివేటు, కార్పొరేట్ వైద్యాన్ని మరింత ప్రోత్సహించే దిశగా ప్రభుత్వ విధానాలు కొనసాగి స్తున్నాయి. మహిళలు, పిల్లల ఆరోగ్య సేవలు, మానసిక ఆరోగ్య పథకాలు, ప్రధాన ఆరోగ్య పరిశోధనా కార్యక్రమాలు కలిగిన ప్రధాన జాతీయ ఆరోగ్య మిషన్ ప్రోగ్రామ్‌ను బలోపేతం చేసే ప్రజారోగ్య వ్యవస్థకు నిధులు పెంచాలి. ఆరోగ్య సంరక్షణ, ప్రజారోగ్య వ్యవస్థను మెరుగు పర్చాలి. అప్పుడే ప్రజలకు మేలు.

సెల్: 9985250991



పనులు నేర్చుకోనీయండి



మనందరికీ ఇంటిని చక్కదిద్దుకోవడం, వంటావార్పు కంటే కష్టమైన సంగతి పిల్లల పెంపకం. వాళ్లు చెప్పిందానికల్లా ఒప్పుకుంటే ఇక ఎప్పుడైనా కాదంటే ఊరుకోరు. మొండివైఖరితో ఎలాగైనా అనుకున్నది సాధించుకోవాలని చూస్తారు. అలాగని ప్రతిదానికీ వ్యతిరేకిస్తే బేలగా, అధైర్యంగా తయారవుతారు. ఈ రెండు పద్ధతులూ సరికాదు, సంయమనంతో వ్యవహరించాలి అంటున్నారు మానసిక నిపుణులు. అలాగే చిన్నారులకు పనులు అలవాటు చేయాలట. మరి వారి సలహాలూ, సూచనలూ పాటించి మన చిన్నారులకు ఉజ్జ్వల భవిష్యత్తునిద్దామా...

- తోటిపిల్లల ప్రభావంతోనో, టీవీలో ప్రకటనలకు ఆకర్షితులయ్యో కోరికల చిట్టా ముందుపెడతారు. వాటి కోసం నానా రకాలుగా బతిమాలతారు. ఇంతగా ప్రాధేయపడుతున్నారు కదాని జాలీదయా వర్షించేస్తూ ఖర్చెక్కువైనా వస్తువుల్ని ఇచ్చేస్తుంటే.. ఇక పిల్లల్లో ఆశలు పెరుగుతూనే ఉంటాయి. అవి గొంతెమ్మ కోరికలుగా మారక ముందే అప్రమత్తమై నిబంధనలు పెట్టండి.
- క్యారమ్‌బోర్డ్, చదరంగం, వైకుంఠపాళి లాంటి ఆటలయ్యాక ఆ సాధనాలను తీసిన చోట పెట్టేలా చూడండి. తినేశాక పళ్లేలూ గ్లాసులూ వెంటనే కడిగి స్టాండ్‌లో పెట్టేలా, డ్రెసింగ్ టేబులు, వార్డ్‌రోబ్‌లను చిందరవందర చేయకుండా ఉండేట్లు తర్ఫీదివ్వండి. అన్నీ మీరే చేస్తుంటే ఇక వాళ్లకి దేని మీదా శ్రద్ధాసక్తులు ఉండవు. బుద్ధి వికసించదు కూడా.
- పిల్లలకు క్రమశిక్షణ చాలా అవసరమే. కానీ అది శిక్షలా కాదు, శిక్షణలానే ఉండాలి. సామర్థ్యాలను పెంచుతూ, తమకు తాము బాధ్యతగా ఉండేలా చూడాలి.

జంక్ ఫుడ్ వద్దు



సందర్భమేదైనా ఈ రోజుల్లో చాలామంది జంక్‌ఫుడ్ తీసుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు. పిజ్జాలు, బర్గర్లలో చెడు కొవ్వు శాతం అధికంగా ఉంటుంది. సినిమాలు, షాపింగ్‌లకు వెళ్లినప్పుడూ జంక్‌ఫుడ్ తీసుకోవడం చాలామందికి అలవాటుగా మారింది.

- చిన్నపిల్లల్ని కూడా సాయంత్రం కాగానే బయటకు తీసుకెళ్లి స్నాక్స్ కొనిపెడుతుంటారు కొందరు తల్లిదండ్రులు. వీటిల్లో కొవ్వు అధికంగా ఉండడమే కాకుండా.. ఇందులో ఉపయోగించే నూనెను పదే పదే వేడి చేస్తుంటారు. ఇలాంటి పదార్థాల్ని ఎక్కువ రోజుల పాటు తీసుకుంటే గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది.
- కాబట్టి అత్యంత అరుదుగా అయితే పర్లేదు.. కానీ ప్రతిసారీ అంటే మాత్రం.. బయటికి వెళ్లినప్పుడు ఇంటి నుంచి పండ్లు, సలాడ్స్ వంటివి తీసుకెళ్లడం మంచిది. ఒకవేళ వాటిని తీసుకెళ్లలేకపోతే.. బయట దొరికే డ్రైఫ్రూట్స్, ఫ్రూట్ సలాడ్.. వంటివి తినచ్చు.
- అలాగే ఆరోగ్యకరమైన ఆహార నియమాలు, జీవనశైలిని పాటించడం వల్ల గుండె ఆరోగ్యంతో పాటు సంపూర్ణ ఆరోగ్యమూ మన సొంతమవుతుంది.

అరటికాయతో వేడివేడిగా...

ఇంట్లో అరటికాయలు ఉంటే వేపుడు చేసేద్దాం... లేదా బజ్జీలు చేసుకుందాం అనుకుంటారు చాలా మంది. ఇవి తప్ప మరోరకంగా వండాలనే ఆలోచన పెద్దగా రాదు. కానీ అరటికాయలతో రకరకాల కూరలు నోరూరించేలా చేసుకోవచ్చు. అవేంటో ఈ రోజు తెలుసుకుందాం...



పిండి మిరియం

కావల్సిన పదార్థాలు: అరటికాయ - ఒకటి, కందిపప్పు - కప్పు, కారం - అరచెంచా, దనియాలు - చెంచా, సెనగపప్పు - చెంచా, బియ్యం - అరచెంచా, మిరియాలు - ముప్పావు చెంచా, కొబ్బరి తురుము - రెండు టేబుల్‌స్పూన్లు, ఎండుమిర్చి - నాలుగు, ఇంగువ - చిటికెడు, నూనె - పావుకప్పు, చింతపండు - కొద్దిగా, ఉప్పు - తగినంత.

తయారు చేసే విధానం: కందిపప్పును కుక్కర్‌లో వేసి మూడు విజిల్స్ వచ్చే వరకు ఉడికించుకుని తీసుకోవాలి. అదే విధంగా అరటికాయను కూడా ఓసారి కడిగి, చెక్కుతీసి ఉడికించుకుని పెట్టుకోవాలి. ఇప్పుడు స్టౌమీద కడాయి పెట్టి చెంచా నూనె వేసి ధనియాలు, సెనగపప్పు, బియ్యం, మిరియాలు, మూడు ఎండుమిర్చి, చింతపండు వేసి వేయించి చివరగా కొబ్బరి తురుము కూడా వేసి స్టౌని కట్టేయాలి. ఈ తాలింపు వేడి చల్లారాక మిక్సీలో తీసుకుని కాసిని నీళ్ల పోసి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. స్టౌమీద ఎండుమిర్చి వేయించి ఉడికించి పెట్టుకున్న అరటికాయ ముక్కలు, కందిపప్పు, పసుపు, తగినంత ఉప్పు, కారం వేసి అరకప్పు నీళ్ల పోయాలి. పప్పు ఉడుకుతున్నప్పుడు ముందుగా చేసుకున్న మసాలా వేసి మరోసారి కలిపి దగ్గరకు అవుతున్నప్పుడు దింపేయాలి.

కావల్సిన పదార్థాలు: ఉడికించిన అరటికాయ ముక్కలు - కప్పు, సెనగపప్పు - అరకప్పు, ఉల్లిగడ్డ - ఒకటి, పచ్చిమిర్చి - రెండు, వెల్లుల్లి రెబ్బలు - రెండు, అల్లం తరుగు - అరచెంచా, ఉప్పు - తగినంత, నూనె - వేయించేందుకు సరిపడా, కొత్తిమీర తరుగు - రెండు టేబుల్‌స్పూన్లు.

తయారు చేసే విధానం: సెనగపప్పును నాలుగు గంటల ముందు నానబెట్టుకుని ఆ నీటిని వంపేసి మిక్సీలో వేసుకోవాలి. ఇందులో పచ్చిమిర్చి, అల్లం, వెల్లుల్లి కూడా వేసి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. ఈ మిశ్రమంలో నూనె తప్ప మిగిలిన పదార్థాలను వేసి బాగా కలుపుకోవాలి. ఈ పిండిని చిన్న చిన్న వడల్లా చేసుకుని కాగుతున్న వేసి ఎర్రగా వేయించుకుని తీసుకోవాలి.



వడ

కావల్సిన పదార్థాలు: అరటికాయలు - రెండు, పసుపు - అరచెంచా, నూనె - పావుకప్పు, కరివేపాకు రెబ్బలు - రెండు, ఉప్పు - తగినంత, ఉల్లిగడ్డ - ఒకటి.

మసాలాకోసం: కొబ్బరి తురుము - పావుకప్పు, ధనియాలు - రెండు టేబుల్‌స్పూన్లు, మిరియాలు - ఒకటిన్నర చెంచా, జీలకర్ర - చెంచా, ఎండుమిర్చి - నాలుగు, వెల్లుల్లి రెబ్బలు - నాలుగు.

తయారు చేసే విధానం: అరటికాయల చెక్కు తీసి ముక్కల్లా కోసి నీళ్లల్లో వేసుకోవాలి. మసాలా కోసం పెట్టుకున్న పదార్థాలను మిక్సీలో వేసి కొద్దిగా నీళ్ల పోసి మెత్తగా గ్రైండ్ చేసి పెట్టుకోవాలి. ఇప్పుడు స్టౌమీద కడాయి పెట్టి టేబుల్‌స్పూను నూనె వేసి ఆవాలు, మినపప్పు, కరివేపాకు వేయించి ఉల్లిగడ్డ ముక్కలు వేయాలి. అవి కూడా వేగాయనుకున్నాక అరటికాయ ముక్కల్ని వేసి బాగా కలిపి పావుకప్పు నీళ్ల, ముందుగా చేసుకున్న మసాలా, తగినంత ఉప్పు, పసుపు వేసి మూత పెట్టాలి. అరటికాయముక్కలు ఉడికి నీళ్లన్నీ ఆవిరైపోయాక మిగిలిన నూనె వేసి బాగా వేయించుకుని తీసుకోవాలి.



మసాలా వేపుడు

కావల్సిన పదార్థాలు: అరటికాయలు - రెండు, పనీర్ తురుము - అరకప్పు, ఉల్లిగడ్డ - ఒకటి, సెనగపిండి - టేబుల్‌స్పూను, అల్లం - పచ్చిమిర్చి ముద్ద - చెంచా, దనియాల పొడి - అరచెంచా, కొత్తిమీర - కట్ట, నూనె వేయించేందుకు సరిపడా.

గ్రేవికోసం: దాల్చినచెక్క - ఒకటి, యాలకులు - రెండు, ఉల్లిగడ్డ - ఒకటి, టమాటా - ఒకటి, పసుపు - పావుచెంచా, కారం - చెంచా, దనియాల పొడి - అరచెంచా, జీలకర్ర పొడి - చెంచా, గరంమసాలా - పావుచెంచా, జీడిపప్పు - పది(పావుగంట పాటు నానబెట్టుకుని తర్వాత మెత్తగా గ్రౌండ్ చేసుకోవాలి) క్రీమ్ - రెండు చెంచాలు, ఉప్పు - తగినంత.

తయారు చేసే విధానం: అరటికాయల్ని ఉడికించుకుని చెక్కు తీసి మెత్తగా చేసుకోవాలి. ఇందులో ఉల్లిగడ్డ ముక్కలు, పనీర్ తురుము, అల్లం పచ్చిమిర్చి ముద్ద, దనియాల పొడి, కొత్తిమీర, సెనగపిండి, తగినంత ఉప్పు వేసి బాగా కలిపి చిన్నచిన్న ఉండల్లా చేసుకోవాలి. వీటిని కాగుతున్న నూనెలో వేసి ఎర్రగా వేయించుకుని తీసుకోవాలి. ఇప్పుడు బాణలిని మళ్లీ స్టౌమీద పెట్టి రెండు టేబుల్‌స్పూన్ల నూనె వేసి దాల్చిన చెక్క, యాలకులు వేయించి ఉల్లిగడ్డ ముక్కలు వేయాలి. అవి వేగాక పసుపు, జీలకర్ర పొడి, దనియాల పొడి, కారం, తగినంత ఉప్పు, టమాటా ముద్ద వేయాలి. అది కూడా ఉడికాక జీడిపప్పు ముద్ద వేసి ఒకటిన్నర కప్పుల నీళ్ల పోయాలి. అన్నీ ఉడికి దగ్గరకు అవుతున్నప్పుడు ముందుగా చేసుకున్న ఉండలు, క్రీమ్ వేసి బాగా కలిపి దింపేయాలి.



కోఫ్తా కర్రీ

అభద్రతకు లోనవుతున్నారా..?



ప్రేమ, స్నేహం.. ఏ బంధమైనా ఒకరిపై మరొకరికి నమ్మకం ఉంటేనే అది పూర్తికాలం కొనసాగుతుంటుంది. కానీ కొంతమంది అభద్రతకులోనై ఆ నమ్మకాన్ని దూరం చేసుకుంటుంటారు. మరికొంతమంది మంచి నైపుణ్యాలున్నా తమను తాము తక్కువగా అంచనా వేసుకుని అభద్రతకు లోనవుతుంటారు. ఇలా విభిన్న కారణాలతో అభద్రతా భావానికిలోనై మానసిక వేదన పడేవారి సంఖ్య ఇటీవల పెరిగిపోతోంది. దీనిని ముందుగానే గుర్తించి తగు జాగ్రత్తలు లేదా సంబంధిత నిపుణుల సహాయ తీసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. ఇలాంటి వారిలో కొన్ని అలవాట్లు సాధారణంగా కనిపిస్తాయని, తద్వారా సమస్యను గుర్తించవచ్చని అంటున్నారు. మరి ఆ అలవాట్లేంటో చూద్దాం...

- మనలో చాలామందికి నైపుణ్యాలుంటాయి. కానీ కొంతమంది మాత్రమే వాటిని సరైన రీతిలో వినియోగించుకుంటారు. అయితే అభద్రతకు లోనయ్యే వారిలో కూడా మంచి నైపుణ్యాలుంటాయని, కానీ వారిని వారు తక్కువగా అంచనా వేసుకుంటారని నిపుణులు అంటున్నారు. వారు సరిగా పని చేసినా తరచుగా ఇతరుల అభిప్రాయం కోరుతుంటారు. వారి నుంచి సానుకూల స్పందన వస్తేనే సంతృప్తి పడడం.. లేదంటే బాధపడుతుంటారు. అయితే ఇలాంటి వారు తమలో 'స్వీయ నమ్మకం' పెంపొందించుకోవాలని సూచిస్తున్నారు. ఇందుకోసం నిపుణుల సహాయం తీసుకోవచ్చని సూచిస్తున్నారు.
- ప్రతి ఒక్కరికీ ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. అలాగే ఎవరి నైపుణ్యాలు వారికి ఉంటాయి. కానీ అభద్రతకు లోనయ్యే వారు మాత్రం ఇతరులతో ఎక్కువగా పోల్చుకుంటారు. వారు సాధించిన విజయాలనే తాము సాధించాలనుకుంటారు. ఒకవేళ వాటిని చేరుకోలేకపోతే కుంగిపోతుంటారని అంటున్నారు నిపుణులు.
- అభద్రతాభావం ఉన్నవారు తమ సమస్యను పరిష్కరించుకోవడానికి బదులుగా కప్పిపుచ్చుకోవడానికి ఎక్కువగా ప్రయత్నిస్తుంటారు. వారి లోపాలకు ఇతరులను బాధ్యులను చేస్తూ నిందిస్తుంటారు. దాంపత్య బంధాలు బీటలు వారడానికి ఇలాంటి స్వభావం కూడా ఒక కారణమంటున్నారు నిపుణులు. అయితే వీరు అప్పటికప్పుడు సంతృప్తి పొందినా భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కొంటారని అంటున్నారు. కాబట్టి ఇలాంటి స్వభావం ఉన్నవారు తమ సమస్యను పరిష్కరించుకోవడానికి నిపుణుల సహాయం తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు.
- అభద్రతాభావం ఉన్నవారిలో భవిష్యత్తు గురించిన ఆందోళనలు అధికంగా ఉంటాయి. ప్రతి చిన్న విషయం గురించి ఎక్కువగా ఆలోచిస్తుంటారు. ఇది క్రమంగా ఒత్తిడికి దారి తీస్తుంటుంది. ఆ ఒత్తిడిని కుటుంబ సభ్యులపై చూపించడం వల్ల రిలేషన్‌షిప్‌లోనూ సమస్యలు ఎదురవుతాయని చెబుతున్నారు నిపుణులు. అలాగే వీరు ఇతరులను, సన్నిహితులను కూడా నమ్మడానికి వెనుకాడుతుంటారు. ఇది క్రమంగా మానసిక సమస్యలకు దారి తీసే అవకాశం ఉంటుంది. కాబట్టి, వీటికి సంబంధించిన తగు జాగ్రత్తలు తీసుకోవడం లేదా సంబంధిత నిపుణుల సహాయం తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

కుల వివక్షపై తొలి అడుగు

వాషింగ్టన్ : అమెరికాలో చారిత్రక సందర్భానికి సియాటెల్ నగరం తొలి అడుగువేసింది. కుల వివక్షను చట్ట విరుద్ధంగా ప్రకటించిన తొలి అగ్రరాజ్య నగరంగా సియాటెల్ చరిత్ర పుటల్లో తన పేరును లిఖించుకున్నది. సియాటెల్ వివక్ష వ్యతిరేక చట్టాల్లో ఇప్పుడు కుల వివక్ష కూడా చేర్చింది. సియాటెల్ నగరంలో వివక్ష వ్యతిరేక చట్టాల్లో కులాన్ని జోడించాలని ప్రవాస భారతీయురాలు, సియాటెల్ నగర కౌన్సిల్ సభ్యురాలు క్షమా సావంత్ కౌన్సిల్‌లో ప్రతిపాదించారు. అమెరికాలో వివక్ష చట్టాలు స్పష్టంగా ఉన్నప్పటికీ కులతత్వానికి సంబంధించిన చట్టాలు మాత్రం స్పష్టంగా లేవని పేర్కొన్నారు. కాగా క్షమా సావంత్ ప్రవేశపెట్టిన తీర్మానానికి సియాటెల్ నగరంలో మంగళవారం జరిగిన ఓటింగ్‌లో సియాటెల్ సిటీ కౌన్సిల్ 6-1 ఓట్లతో ఆమోదించింది.కుల వివక్షను చట్ట వ్యతిరేకంగా ప్రకటించడం వల్ల దక్షిణాసియా ప్రవాసులకు, ముఖ్యంగా భారతీయులు, హిందూ సంఘాల ముఖ్యమైన సమస్యకు పరిష్కారం లభిస్తుందని కౌన్సిల్ అభిప్రాయపడింది. కుల వివక్ష వ్యతిరేక పోరాటం అన్ని రకాల అణచివేతల వ్యతిరేక పోరాటంతో ముడిపడి ఉన్నదని క్షమా సావంత్ తెలిపారు. కార్పొరేట్ కంపెనీలు, ఉద్యోగ కార్యాలయాల్లో దక్షిణాసియా అమెరికన్లు, వలస కార్మికులు కుల వివక్ష ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. భారత్‌లో 70 ఏండ్ల కిందట కుల వివక్షను నిషేధించారని.. అయినా ఇప్పటికీ పక్షపాతం కొనసాగుతూనే ఉన్నదని ఆమె గుర్తు చేశారు. కుల వివక్షపై సియాటెల్ నగరం చారిత్రక నిర్ణయం తీసుకున్నందున ఈ విజయాన్ని దేశవ్యాప్తం చేయాల్సిన అవసరం ఉన్నదని క్షమా సావంత్ వ్యాఖ్యానించారు. కుల వివక్ష వ్యతిరేక పోరాటానికి 200 సంస్థలు మద్దతు తెలపగా అందులో 30 కంటే ఎక్కువ అంబేద్కరైట్ సంస్థలు ఉన్నాయి. అమెరికాలో ప్రవాస భారతీయులు రెండో అతిపెద్ద విదేశీ సమూహంగా ఉన్నారు. 2018 గణాంకాల ప్రకారం అమెరికాలో 42 లక్షల మంది భారత సంతతి ప్రజలు జీవిస్తున్నారు.మిగతా చోట్లా ఇలాంటి ప్రతిపాదనలు అమలు చేయాల్సిన అవసరం ఉన్నదని పలువురు భావిస్తున్నారు.

ఢిల్లీ మేయర్ షెల్లీ

(మొదటిపేజి తరువాయి)

షెల్లీ ఒబెరాయ్ గెలుపొందారు. ఢిల్లీ మున్సిపల్ హౌస్‌లో జరిగిన ఈ ఎన్నికలో బీజేపీకి 116 ఓట్లు పోలవ్వగా, ఆప్‌కు 150 ఓట్లు పడ్డాయి. దీంతో 34 ఓట్ల తేడాతో ఆప్ అభ్యర్థి ఒబెరాయ్ మేయర్‌గా ఎన్నికయ్యారు. మేయర్ గెలుపుపై ఆప్ పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా ట్విట్టర్ వేదికగా ఒబెరాయ్‌కి అభినందనలు తెలిపారు.

కాగా, మేయర్ ఎన్నిక విషయంలో ఇప్పటికే మూడుసార్లు మున్సిపల్ సమావేశం వాయిదా పడిన సంగతి తెలిసిందే. ఆప్, బీజేపీల మధ్య వాగ్వాదం వల్ల మేయర్ ఎన్నిక రసవత్తరంగా మారింది. నామినేటెడ్ సభ్యులు ఓటు వేయరాదని ఆప్ సుప్రీంలో కేసు వేసిన విషయమూ విదితమే. దీనిపై విచారించిన సీజేఐ డివై చంద్రచూడ్... నామినేటెడ్ సభ్యులకు ఓటుహక్కు లేదని స్పష్టంగా పేర్కొన్నారు. ఆ తర్వాత సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు బుధవారం మేయర్ ఎన్నిక నిర్వహించారు. 250 వార్డులు ఉన్న ఢిల్లీ మున్సిపాల్టీలో .. ఆమ్ ఆద్మీ పార్టీ 134 సీట్లు గెలవగా బీజేపీ 113 సీట్లు కైవసం చేసుకున్నది. చివరి వరకూ హైడ్రామా కొనసాగినా...అంతిమంగా ఆప్ మేయర్ గిరి దక్కటం..బీజేపీ వర్గాలకు మింగుడుపడటంలేదు.

శాట్స్ చైర్మెన్ ఆంజనేయగౌడ్ కుటుంబానికి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పరామర్శ

నవతెలంగాణ -హైదరాబాద్

శాట్స్ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయగౌడ్ కుటుంబాన్ని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పరామర్శించారు. ఇటీవల ఆంజనేయగౌడ్ సోదరుడు నర్సన్ గౌడ్ మృతిచెందిన విషయం విదితమే. జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలంలోని ఆలూరులో నర్సన్‌గౌడ్ దశదినకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనతో పాటు ఆలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్ సాయిచంద్, వినియోగదారుల ఫోరం చైర్మెన్ గట్టు తిమ్మప్ప, జడ్పీచైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా జెడ్పీ మాజీ చైర్మెన్ బండారు భాస్కర్, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు హనుమంతనాయుడు, వడ్డేపల్లి జెడ్పీటీసీ కాసపోగు రాజు, వైస్ఎంపీపీ చంద్రన్నగౌడ్, ఎంపీటీసీ వెంకటన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

చి'వరి'కి..

(మొదటిపేజి తరువాయి)

కోసం ఉపయోగిస్తున్న మొక్కజొన్నను పౌల్ట్రీ యాజమానులు ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోవడంతో స్థానిక మొక్కజొన్నకు గిరాకీ లేకుండాపోయింది. ప్రభుత్వం చేతులెత్తేయడంతో గతేడాది కంటే మొక్కజొన్న సాగు విస్తీర్ణం తగ్గిపోతుంది. దాదాపు పది లక్షల ఎకరాల్లో సాగు కావాల్సిన మొక్కజొన్న ఆరు లక్షల ఎకరాలకే పరిమితమైంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం రంగంలోకి దిగి వరి పంట మానేయాలనీ, ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని విజ్ఞప్తి చేసినప్పటికీ రైతులు పెద్దగా పట్టించుకోలేదు. పంటల సాగు విషయంలో ప్రణాళిక లేకుండా ప్రభుత్వం ఇష్టమెచ్చినట్టు ప్రకటనలు చేయడంతో రైతులు గందరగోళానికి గురి అవుతున్నారు.

తగ్గుతున్న చిరు, పప్పుధాన్యాల సాగు

పత్తి పంటను 75 లక్షల ఎకరాల్లో సాగు చేయాలని చెప్పిన సర్కారు....కందులు, శనగలు, పెసర్లు, మినుములు, ఉలవలు, బెబ్బర్లు, పల్లీ, నువ్వులు, పొద్దుతిరుగుడు, కుసుమ తదితర పంటలను ఎన్ని ఎకరాల్లో సాగు చేయాలో చెప్పడం లేదు. ఆహారంలో తప్పకుండా తీసుకోవాల్సిన ఆహార పంటలకు ప్రభుత్వ ప్రోత్సాహం అసలే లేదు. వీటిని సేకరించాల్సిన మార్క్‌ఫెడ్ సంస్థ కూడా సేకరించడం లేదు. దీంతో రైతులు పండించినప్పటికీ దళారుల మోసాలకు బలి అవుతున్నారు. అధికవర్షాలకు పంట నష్టపోతే పరిహారం కూడా అందడం లేదు. ఆశించిన ధర రాకపోవడంతో పంటలు వేయడం కూడా దండగ అనుకునే పరిస్థితులు దాపురించాయి. అడవి పందులు, కోతుల దాడి ఎక్కువైయింది. వాటి బారి నుంచి ఆ పంటలను రక్షించుకునే పరిస్థితులు లేవు. అందుకే చిరు ధాన్యాలు, పప్పుధాన్యాల పంటల సాగు క్రమంగా తగ్గిపోతున్నది. గోధుమ పంట యాసంగిలో కేవలం 8,211 ఎకరాల్లో సాగు చేశారు. జొన్న 893 ఎకరాల్లో సాగైంది. రాగి 431 ఎకరాలకే పరిమితమైంది. శనగ సాగు 3.60 ఎకరాల్లో సాగు చేసి కొంత ఊరట ఇచ్చారు. గతేడాదితో పోల్చితే మినుము సాగు సగానికి తగ్గింది. ఉలవలు, బెబ్బర్లు ఎనిమిది వేల ఎకరాల్లో సాగు చేశారు.

మిర్చి, ఉల్లి సాగు 'జీరో'

గతేడాది మిర్చి పంటకు తామర తెగులు సోకి ఊడ్చుకుపోయింది. దీంతో రైతులు చాలా మంది ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. అప్పుపాలై ఈసారి ఆ పంట జోలికి పోలేదు. 4.67 లక్షల టన్నుల ఉల్లి వినియోగించాల్సి ఉన్నది. కానీ ఇప్పటికీ మన రాష్ట్రంలో సాగే చేయడం లేదు. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల నుంచి దిగుమతి జరుగుతోంది. పండ్లు, కూరగాయల పంటల సాగు కూడా అంతంత మాత్రంగానే ఉన్నది. ఆలుగడ్డకు 46శాతం, ఆకు కూరలకు 52శాతం, ఇతర కూరగాయాలకు 11.55 శాతం కొరత ఉందని ఉద్యానవన శాఖ లెక్కలు చెబుతున్నాయి. వేరుశనగ మినహా నువ్వులు, పొద్దుతిరుగుడు, కుసుమ పంటల సాగు కూడా క్రమంగా తగ్గిపోతున్నది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని పంట సమతుల్యతను సాధించాల్సి అవసరముందని నిపుణులు చెబుతున్నారు.

భౌ..భౌ

(మొదటిపేజి తరువాయి)

చేతులు దులుపుకున్నారని బాధితుడి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పీర్జాదీగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జటాయువు పార్కులో ఓ జింక పిల్లపై వీధికుక్కలు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడి జింక మృత్యువాతపడింది. అసలు వీధి కుక్కలు జటాయువు ఫారెస్ట్‌లోకి ఎలా ప్రవేశించాయని ఫారెస్ట్ అధికారులను పలువురు ప్రశ్నించారు.

ఎర్రబడాలో ఐదుగురిపై దాడి చేసిన కుక్కలు


రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్‌గూడా ఎర్రబోడ బస్తీలో వీధి కుక్కలు బీభత్సం సృష్టించాయి. మధ్యాహ్నం బస్తీలో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న వారిపై ఐదు కుక్కలు ఒక్కసారిగా దాడి చేశాయి. దీంతో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో స్కూల్ నుంచి ఇంటికి వస్తున్న నాలుగేండ్ల బాలుడిపై కూడా కుక్కలు దాడి చేశాయి. ఆ బాలుడు గట్టిగా కేకలు వేయడంతో గమనించిన స్థానికులు అక్కడకు చేరుకుని కర్రలతో కుక్కలను తరిమి, బాలుడిని రక్షించారు. బాలుడిని తల్లిదండ్రులు ఆస్పత్రికి తరలించారు. బస్తీల్లో కుక్కల సమస్య తీవ్రంగా ఉందని జీహెచ్ఎంసీ వెటర్నరీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

వృద్ధురాలిపై దాడి

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని జాగిరిపల్లె గ్రామానికి చెందిన వృద్ధురాలు ఎల్లమ్మ ఇంటి ముందు కూర్చున్న సమయంలో వీధి కుక్క దాడి చేసింది. కాలుకు గాయం కాగా, మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి చికిత్స చేయించారు.

కుక్కల దాడి-బాలుడి మృతి ఘటనపై నేడు హైకోర్టు విచారణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



హైదరాబాద్ అంబర్ పేటలో ఇటీవల వీధి కుక్కల దాడిలో ప్రదీప్ అనే నాలుగేండ్ల బాలుడు మరణించినట్టుగా పత్రికల్లో వచ్చిన వార్తలను హైకోర్టు పిటిషన్‌గా స్వీకరించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ తుకారాంజీలతో కూడిన డివిజన్ బెంచ్ ఈ అంశంపై గురువారం విచారించనుంది ఇందులో సీఎస్, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి, జీహెచ్ఎంసీ ఇతరులను ప్రతివాదులుగా చేర్చింది.

రూ.4 లక్షల కోట్ల సంపద ఆవిరి

(మొదటిపేజి తరువాయి)

లేదా 1.53 శాతం పతనమై 59,745కు జారింది. ఇదే బాటలో నిఫ్టీ 274 పాయింట్ల నష్టంతో 17,553 వద్ద ముగిసింది. అన్ని రంగాలు నేల చూపులు చూశాయి. లోహ సూచీ అత్యధికంగా 2.5 శాతం నష్టపోయింది. ఒక్క పూటలోనే మదుపర్లు రూ.3.9 లక్షల కోట్ల సంపద కోల్పోయారు. గడిచిన నాలుగు సెషన్లలో బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.7 లక్షల కోట్ల మేర పతనమై రూ.261.3 లక్షల కోట్లకు పరిమితమయ్యింది.

ప్రధాన కారణాలు..

ముఖ్యంగా ఉక్రెయిన్ అంశంలో అమెరికా-రష్యా మధ్య మళ్లీ ముదురుతున్న ఆవేశాలు ప్రపంచ స్టాక్ మార్కెట్లను ఆందోళనకు గురి చేశాయి. అమెరికా మార్కెట్లు 2023లో అతిపెద్ద ఒక రోజు నష్టాన్ని మంగళవారం చవి చూశాయి. ఈ ప్రభావం భారత మార్కెట్‌లు సహా ఆసియా-పసిఫిక్, ఐరోపా మార్కెట్లపై పడింది. ఫిబ్రవరిలో జరిగిన ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమావేశానికి సంబంధించిన మినెట్స్‌ను ఇటు ఆర్బీఐ, అటు అమెరికా ఫెడరల్ రిజర్వ్ విడుదల చేయనున్నాయి. ఈ క్రమంలో అధిక ధరలపై ఆయా రెగ్యులేటరీ సంస్థల వైఖరి ఎలా ఉండనున్నదనే అంచనాలు సూచీలను ఒత్తిడికి గురి చేశాయని నిపుణులు భావిస్తున్నారు. కొత్త ఏడాది జనవరిలో భారత్‌లో వినియోగదారుల ద్రవ్యోల్బణం సూచీ 6.5 శాతం పైన నమోదయిన విషయం తెలిసిందే. దీంతో వడ్డీ రేట్ల పెంపు కొనసాగొచ్చనే అంచనాలు పలు స్టాక్స్‌పై ఒత్తిడిని పెంచాయి. డాలర్‌తో రూపాయి మారకం విలువ తగ్గుదల అంశాలు ఇన్వెస్టర్లను ఆందోళనకు గురి చేశాయి. ఉదయం సెషన్ ప్రారంభంలోనే డాలర్‌తో రూపాయి మారకం విలువ 4 పైసలు కోల్పోయి 82.83 కనిష్ట స్థాయి వద్ద ట్రేడింగ్ అయ్యింది.

నిండా మునుగుతున్న అదానీ స్టాక్స్

అదానీ స్టాక్స్ కోలుకోలేని విధంగా నిండామునుగుతోంది. ఇప్పటికే తీవ్ర నష్టాల్లో ఉన్న అదానీ గ్రూపు షేర్లపై మార్కెట్ల భారీ పతనం మరింత ఒత్తిడిని పెంచింది. అదానీ గ్రూపు తమకు అనుకూల వ్యాసాలను రాయించుకుందన్న వికీపీడియా విమర్శలు అదానీ సూచీల్లో అమ్మకాలు వెల్లువెత్తేలా చేశాయి. అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ పవర్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ విల్మర్ షేర్లు 5 శాతం మేర నష్టపోయి లోయర్ సర్క్యూట్‌ను తాకాయి. గౌతం అదానీ కీలక కంపెనీ అయినా అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్ బీఎస్ఈలో ఏకంగా 10.43 శాతం లేదా రూ.163.55 పతనమై రూ.1,404.85కు పడిపోయింది. ఉదయం రూ.1,539 వద్ద ప్రారంభమైన ఈ సూచీ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొని.. ఇంట్రాడేలో ఏకంగా రూ.1,381 కనిష్ట స్థాయికి జారింది. నెల రోజుల్లో అదాని స్టాక్స్ 60 శాతం మేర పతనం కావడంతో గౌతం అదానీ సంపద రూ.12 లక్షల కోట్ల మేర హరించుకుపోయింది.

కాళేశ్వరం తరహాలో పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు

(మొదటిపేజి తరువాయి)

రాబోతున్నాయన్నారు. ఈ ప్రాంతంలో మహిళలకు, చదువుకున్న యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇప్పించి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. వెల్సన్ కంపెనీ ఎండీ బాలకృష్ణ గోయల్, చైర్మెన్ జీకే గోయాంకాల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి, ఎంపీ రంజిత్ రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి, ఎమ్మెల్యేలు యాదయ్య, నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీలు మహేందర్ రెడ్డి, శంభీపూర్ రాజు, పరిశ్రమల శాఖ సెక్రటరీ జయష్ రంజన్, తదితరులు పాల్గొన్నారు.

పశుమిత్రలను వర్కర్లుగా గుర్తించాలి

(మొదటిపేజి తరువాయి)

ఎంతో ముఖ్యమైందని అన్నారు. అటువంటి పాడి పరిశ్రమ బాగోగులు చూసే పశుమిత్రల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందన్నారు. పశుమిత్రలను వర్కర్లుగా గుర్తించి కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. పశుమిత్రలు పశు పోషకులకు, పశుసంవర్ధక శాఖకు మధ్య వారధిలా పనిచేస్తూ పశువులకు వైద్య సేవలు అందేలా చూస్తున్నారన్నారు. పశుపోషణపై అవగాహన కల్పిస్తూ.. పాడి ఉత్పత్తుల మార్కెటింగ్ సమాచారం, పశువుల బీమా మొదలైన సేవలు అందిస్తున్నారని తెలిపారు. పశువులకు వైద్యం చేస్తున్న క్రమంలో దాడులకు గురవుతున్నారని, వాటికి సోకిన వైరస్ పశుమిత్రలకు ప్రబలే ప్రమాదం ఉందని తెలిపారు. దేశ ఆహార ఉత్పత్తిలో రెండో భాగంగా ఉన్న పశు సంపదను పరిరక్షిస్తున్న పశుమిత్రలకు ప్రభుత్వం ఎలాంటి వేతనమూ ఇవ్వకపోవడం, పని భద్రత కల్పించకపోవడం హేయమైన చర్య అన్నారు. వెంటనే పశు మిత్రులకు గుర్తింపు కార్డులు, గౌరవ వేతనం, యూనిఫాం, గ్లౌజులు, మాస్కులు, మందులతో కూడిన కిట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పని భద్రత, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. పశు మిత్రలందరికీ సబ్సిడీపై ఎలక్ట్రికల్ బైకులు ఇవ్వాలని కోరారు. ఈ ధర్నాలో పశుమిత్రల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.శారద, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసు మాధవి, యూనియన్ నాయకులు శ్రీలత, ఇందిరా, సంగీత, పద్మ, లలిత, నజియా, వజీర, రజిని తదితరులు పాల్గొన్నారు.

వందమంది మోడీ, షాలు వచ్చినా అడ్డుకోలేరు

(మొదటిపేజి తరువాయి)

పేర్కొన్నారు. బీజేపీ వరుస దాడులను చేస్తూ రాష్ట్రాలను దోచుకుంటోందని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నాగాలాండ్‌లోని చుమౌకెడిమాలో మంగళవారం నిర్వహించిన బహిరంగ సభలో ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. గత 20 ఏండ్లుగా నేషనల్ డెమోక్రటిక్ ప్రొగ్రెసివ్ పార్టీ (ఎన్‌డీపీపీ), బీజేపీ నాగాలాండ్‌ను దోచుకుంటున్నాయని ఆరోపించారు. ప్రజలకు న్యాయం జరగాలనీ, ప్రజలకోసం పనిచేసే ప్రభుత్వం రావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. నాగాల విశిష్ట సంస్కృతిని నాశనం చేయడమే లక్ష్యంగా బీజేపీ విద్వేష రాజకీయాలకు పాల్పడుతోందని అన్నారు. మీ సంస్కృతిపై జరుగుతున్న దాడిని, విద్వేషాన్ని ఎదుర్కొనేందుకు ప్రజలు పోరాటం చేయాలని సూచించారు. అలాగే ఆపరేషన్ కమలం పేరిట బీజేపీ పలు రాష్ట్రాల్లో ప్రతిపక్ష ప్రభుత్వాలను కూల్చివేయడాన్ని కూడా ప్రస్తావించారు. బీజేపీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చివేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే కర్నాటక, మధ్యప్రదేశ్, గోవా, మణిపూర్, ఉత్తరాఖండ్‌లలో ప్రభుత్వాలను కూల్చివేసిందన్నారు. కర్నాటకలో కాంగ్రెస్ పూర్తి మెజారిటీ సాధించిందని, కానీ బీజేపీ 17-18 మంది ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ప్రభుత్వాన్ని కూల్చివేసిందని వివరించారు. అప్రజాస్వామ్య చర్యలు చేపడుతూ... బీజేపీ ప్రజాస్వామ్యం, రాజ్యాంగం గురించి మాట్లాడటం హాస్యాస్పదమని అన్నారు. 2024లో ప్రజలు మోడీకి గుణపాఠం చెబుతారనీ, కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్ష కూటమి ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ నెల 27న నాగాలాండ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే.

బిజినెస్

మెకిన్సీలో 2వేల మందిపై వేటు



న్యూయార్క్‌: ఆర్థిక మాంద్యం భయాలు టెక్‌ కంపెనీలను గడగడలాడిస్తున్నాయి. భవిష్యత్తు రోజులు ఎలా ఉంటాయోననే భయాల్లో పొదుపు చర్యలకు దిగుతున్నాయి. ఈ క్రమంలో అనేక టెక్నలాజీ కంపెనీలు వేల సంఖ్యలో ఉద్యోగులను తొలగిస్తున్నాయి. తాజాగా గ్లోబల్‌ కన్సల్టింగ్‌ సంస్థ మెకిన్సీ ఏకంగా 2,000 మంది ఉద్యోగులకు ఉద్వాసన పలుకుతుందని బుధవారం బ్లూమ్‌బర్గ్‌ వెల్లడించింది. మెకిన్సీలో ప్రపంచ వ్యాప్తంగా 45వేల మంది పైగా ఉద్యోగులు పని చేస్తున్నారు. తొలుత క్లయింట్స్‌తో నేరుగా సంబంధాలు లేని ఉద్యోగులపై వేటు వేయనుందని తెలుస్తోంది. 100 ఏండ్ల క్రితం చికాగోలో ఏర్పాటైన ఈ కంపెనీ ప్రస్తుతం 130 దేశాల్లో కార్యకలాపాలు సాగిస్తుంది. వచ్చే రెండు వారాల్లో తొలగింపులపై ఆ కంపెనీ అధికారికంగా ప్రకటన చేయనుందని బ్లూమ్‌బర్గ్‌ పేర్కొంది. అమెరికా ఆర్థిక వ్యవస్థలో రోజు రోజుకు మాంద్యం చాయలు పెరగడంతో ఇప్పటికే ట్విట్టర్‌, మెటా, అమెజాన్‌, గూగుల్‌, గోల్డ్‌మాన్‌ సాక్స్‌, మోర్గాన్‌ స్టాన్లీ తదితర కంపెనీలు వేల సంఖ్యలో తమ ఉద్యోగులను ఇంటికి పంపిస్తున్నాయి. టెక్‌, ఫైనాన్స్‌, రిటైల్‌ తదితర అన్ని రంగాల్లో కోతలు చోటు చేసుకుంటున్నాయి.

బీఎండబ్ల్యూ మోటోరడ్‌ నుంచి కొత్త బైకులు

- ప్రారంభ ధర రూ.24 లక్షలు



న్యూఢిల్లీ: బీఎండబ్ల్యూ మోటోరడ్‌ తన 100 ఏండ్ల వార్షికోత్సవం సందర్భంగా స్పెషల్‌ ఎడిషన్‌లో రెండు కొత్త వేరియంట్‌ బైకులను ఆవిష్కరించింది. ఆర్‌ నైన్‌టి 100 హియర్స్‌, ఆర్‌ 18 100 హియర్స్‌ మోడళ్లను విడుదల చేసింది. ఈ బైకులను 1923 చొప్పున మాత్రమే తయారు చేసి విక్రయించనున్నట్లు ఆ కంపెనీ ప్రకటించింది. 1923లో ఈ కంపెనీ ప్రారంభించిన సందర్భంగా.. చరిత్రలో మిగిలిపోయేలా వీటిని డిజైన్‌ చేసినట్టు తెలిపింది. భారత్‌లో ఆర్‌నైన్‌ టి ఎక్స్‌షోరూం ధరను రూ.24 లక్షలుగా, ఆర్‌ 18 100 ధరను రూ.25,90,000గా నిర్ణయించింది. "100 ఏండ్ల క్రితం బీఎండబ్ల్యూ ఆర్‌ 32 కిక్‌తో ప్రారంభమైన తమ ప్రయాణం ఇప్పుడు ఓ విజయవంతమైన స్టోరీగా నిలిచింది. ఈ రెండు కొత్త వేరియంట్లను 1,923 యూనిట్ల చొప్పున మాత్రమే విడుదల చేస్తున్నాం" అని బీఎండబ్ల్యూ గ్రూపు ఇండియా ప్రెసిడెంట్‌ విక్రమ్‌ పావ్‌ పేర్కొన్నారు.

ఒకాయ ఈవీ నుంచి ఫాస్ట్‌ ఎఫ్‌2ఎఫ్‌

- ఒక్కసారి ఛార్జ్‌తో 80 కిలోమీటర్లు



న్యూఢిల్లీ : విద్యుత్‌ వాహన బ్రాండ్‌ ఒకాయ ఈవీ మార్కెట్లోకి కొత్తగా ఫాస్ట్‌ ఎఫ్‌2ఎఫ్‌ను విడుదల చేసినట్టు ప్రకటించింది. ఈ వాహనాన్ని ఒక్కసారి ఛార్జింగ్‌ చేస్తే 70-80 కిలోమీటర్లు ప్రయాణించడానికి వీలుందని ఆ సంస్థ పేర్కొంది. గంటకు గరిష్టంగా 55 కిలోమీటర్ల వేగంతో వెళ్తుందని తెలిపింది. ఆరు రంగుల్లో లభించే దీని ఎక్స్‌షోరూం ధరను రూ.83,999గా నిర్ణయించినట్టు ఒకాయ ఎలక్ట్రిక్‌ వెహికల్స్‌ ఎండీ అన్షుల్‌ గుప్తా పేర్కొన్నారు. అత్యుత్తమ నాణ్యత, విశ్వసనీయమైన ఈవీల కోసం అనేక ఉన్నత ప్రమాణాలను పాటించామని ఆయన తెలిపారు.

విప్రో అనైతిక చర్య

- 'సగం జీతం'పై ఆందోళనలు



బెంగళూరు : ప్రముఖ ఐటీ సంస్థ విప్రో తమ ఫ్రెషర్స్‌కు తొలుత ఆఫర్‌ చేసిన జీతంలో సగానికి పని చేయాలని కోరడంపై ఆ వర్గాల్లో తీవ్ర ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. విప్రో చర్య చాలా అనైతికమని ఐటీ సెక్టార్‌ ఎంప్లాయిస్‌ యూనియన్‌ ఎన్‌ఐటీఈఎస్‌ విమర్శించింది. విప్రో నిర్ణయ అన్యాయమనీ, ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేసింది. విప్రో తన నిర్ణయంపై మరోసారి పునరాలోచించాలని కోరింది. విప్రో నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తోన్నామని ఎన్‌ఐటీఈఎస్‌ అధ్యక్షుడు హర్‌ప్రీత్‌ సింగ్‌ సలౌజా పేర్కొన్నారు. తమ సభ్యులకు నష్టం వాటిల్లితే ఊరుకోబోమన్నారు. ఇటీవల విప్రో తన ఫ్రెషర్లకు వేతన ప్యాకేజీని రూ.6.50 లక్షల నుంచి రూ.3.5 లక్షలకు తగ్గించుకుని విధుల్లో చేరాల్సిందిగా కోరినట్టు రిపోర్టులు వచ్చాయి.

వీధికుక్కల నివారణకు చర్యలు :అరవింద్‌కుమార్‌

నవతెలంగాణ- సిటీబ్యూరో

గ్రేటర్‌ హైదరాబాద్‌ మున్సిపల్‌ కార్పొరేషన్‌, నగర పరిసర మున్సిపాలిటీల పరిధులల్లో వీధి కుక్కల బెడదను నివారించడానికి యుద్ధప్రాతిపథికన చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌ కుమార్‌ మున్సిపల్‌ అధికారులను ఆదేశించారు. ఈ అంశంపై బుధవారం మున్సిపల్‌, పట్టణాభివృద్ధి శాఖ కార్యలయంలో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. జీహెచ్‌ఎంసీ పరిధిలో ఉన్న హోటల్స్‌, రెస్టారెంట్స్‌, ఫంక్షన్‌ హాల్స్‌, చికెన్‌ సెంటర్స్‌, మటన్‌ సెంటర్ల వ్యర్థపదార్థాలను వీధుల్లో వేయకుండా కట్టడి చేయాలని మున్సిపల్‌ అధికారులను ఆదేశించారు. పాఠశాల విద్యార్థులకు పెంపుడు కుక్కల గురించి అవగాహన లేకపోవడంతో వాటిన భారిన పడుతున్నారని. దీనిని నియంత్రించడానికి విద్యార్థులకు కూడా సరైన అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి సంబంధించిన కరపత్రాలు, హోర్డింగ్స్‌ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పెంపుడు జంతువుల నమోదు గురించి కూడా ఒక ప్రత్యేక మొబైల్‌ యాప్‌ ను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. 040 - 21111111 ద్వారా నమోదు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

సంయుక్త సర్వేకు సహకరించాలి

- పోలవరం అథారిటీకి లేఖ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్‌

పోలంవరం ప్రాజెక్టు, దాని నిర్మాణానికి సంబంధించి కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) జనవరి 26న న్యూఢిల్లీ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు సంయుక్త సర్వేకు సహకరించాలని రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. ఆ మేరకు రాష్ట్ర సాగునీటి పారుదల, ఆయకట్టు శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్‌ రజత్‌కుమార్‌ అటు ఏపీ సర్కారుకు, ఇటు పొలవరం అథారిటీ చైర్మెన్‌కు ఉత్తరం పంపారు. పోలవరం మూలంగా తెలంగాణపై పడుతున్న ప్రభావాన్ని, నష్టాలను ఈ సందర్భంగా లేఖలో వివరించారు. ఈమేరకు సీడబ్ల్యూసీలో నిర్ణయం తీసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. అలాగే కేసీ కెనాల్‌ ఆయకట్టుకు సుంకేశుల ఆనకట్ట ద్వారా తుంగభద్ర జలాలను మాత్రమే తరలించి వినియోగించాలనీ, శ్రీశైలం ద్వారా కృష్ణాజలాలను తరలించరాదంటూ సాగునీటి శాఖ ఇంజినీర్‌ చీఫ్‌ సి.మురళీధర్‌ తుంగభద్రా బోర్డుకు లేఖ పంపారు. కృష్ణా ట్రిబ్యునల్‌కు విరుద్ధంగా వ్యవహరించరాదంటూ లేఖ ద్వారా స్పష్టం చేశారు. అలాగే అక్రమంగా కృష్ణా జలాలు తరలించడం తెలంగాణకు ఆమోదయోగ్యం కాదని అభిప్రాయపడ్డారు.

గ్రూప్‌-3 దరఖాస్తుకు నేడే ఆఖరు

- ఇప్పటి వరకు 4.85 లక్షల దరఖాస్తులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్‌

రాష్ట్రంలో గ్రూప్‌ -3 పోస్టులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు స్వీకరణ ప్రక్రియ గురువారం సాయంత్రం ఐదు గంటలతో ముగియనుంది. 1,375 గ్రూప్‌-3 పోస్టుల భర్తీ కోసం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్‌ సర్వీస్‌ కమిషన్‌ (టీఎస్‌పీఎస్సీ) గతేడాది డిసెంబర్‌ 30న నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. గతనెల 24 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. ఇప్పటి వరకు 4.85 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసినట్టు సమాచారం. గ్రూప్‌-3 రాతపరీక్షలను జులై లేదా ఆగస్టులో నిర్వహించాలని టీఎస్‌పీఎస్సీ భావిస్తున్నది.

రాష్ట్రాన్ని క్రీడల హబ్‌గా మారుస్తాం

మంత్రి శ్రీనివాసగౌడ్‌

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్‌

రాష్ట్రాన్ని క్రీడల హబ్‌గా మారుస్తామని రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి డాక్టర్‌ వి.శ్రీనివాస్‌గౌడ్‌ చెప్పారు. హైదరాబాద్‌ రవీంద్రభారతిలోని తన కార్యాలయంలో ప్రముఖ బ్యాడ్మింటన్‌ యువ కెరటం పంజాల విష్ణువర్ధన్‌గౌడ్‌ బుధవారం మంత్రిని మర్యాపూర్వకంగా కలిశారు.

ఈనెల 14 నుంచి 19 వరకు దుబాయ్‌లో జరిగిన బ్యాడ్మింటన్‌ ఏషియా కప్‌లో మిక్స్‌డ్‌ టీమ్‌ ఛాంపియన్‌షిప్‌లో విష్ణువర్ధన్‌ టైటిల్‌ సాధించడం పట్ల మంత్రి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘ విరామం తర్వాత బ్యాడ్మింటన్‌లో ప్రతిష్టాత్మక థామస్‌ కప్‌ను ఇండియా జట్టు విజయం సాధించడంలో విష్ణువర్ధన్‌గౌడ్‌ కీలకపాత్ర పోషించారని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత క్రీడల అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నామన్నారు. హైదరాబాద్‌ నగరం ఇప్పటికే బ్యాడ్మింటన్‌, టెన్నిస్‌, రెజ్లింగ్‌, కబడ్డీ, వాలీబాల్‌, బాక్సింగ్‌ లాంటి ఎన్నో క్రీడల్లో హైదరాబాద్‌ క్రీడాకారులు విశేష ప్రతిభను కనబరుస్తూ...జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పథకాలను సాధిస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. క్రీడాకారులను తీర్చిదిద్దడానికి వీలుగా రాష్ట్రంలో క్రీడా పాఠశాల ద్వారా క్రీడా శిక్షణను ఇస్తున్నామని తెలిపారు. త్వరలో జరిగే క్యాబినెట్‌ సబ్‌ కమిటీలో స్పోర్ట్స్‌ పాలసీ ఆమోదానికి కృషి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్‌ అధికారుల కేంద్ర సంఘం కోశాధికారి పుల్లెల రవీందర్‌ కుమార్‌ గౌడ్‌, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణరావు గౌడ్‌, దేవేందర్‌ గౌడ్‌, సంజయ్‌ గౌడ్‌, వెంకట్‌ గౌడ్‌ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాల కల్పనే లక్ష్యం



డిగ్రీ పాఠ్యప్రణాళికలో మార్పులు

- వచ్చే ఏడాది ఓయూ, కేయూలో అమలు
- ఉన్నత విద్యామండలి సదస్సులో చైర్మెన్‌ లింబాద్రి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్‌

విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఉద్యోగావకాశాలను కల్పించడమే తమ లక్ష్యమని ఉన్నత విద్యామండలి చైర్మెన్‌ ఆర్‌ లింబాద్రి చెప్పారు. అందుకనుగుణంగా డిగ్రీ పాఠ్యప్రణాళికలో మార్పులు చేస్తున్నామని అన్నారు. ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాల పరిధిలో వాణిజ్య, ఆర్థిక, చరిత్ర, రాజనీతి శాస్త్రం విభాగాల్లో వచ్చే విద్యాసంవత్సరం నుంచి నూతన పాఠ్యప్రణాళిక అమల్లోకి వస్తుందన్నారు. 'అత్యుత్తమ పాఠ్యప్రణాళిక అభివృద్ధి' కోసం తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండురోజుల సదస్సు బుధవారం హైదరాబాద్‌లోని సెంటర్‌ ఫర్‌ ఎకనామిక్‌ సోషల్‌ స్టడీస్‌ (సెస్‌)లో ప్రారంభమైంది. ఈ సందర్భంగా లింబాద్రి మాట్లాడుతూ స్థానిక, జాతీయ, అంతర్జాతీయ అవసరాలకనుగుణంగా తెలంగాణ ఉన్నత విద్య బోధన ప్రణాళికను రూపొందించేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. ఈ ప్రక్రియలో విదేశీ విశ్వవిద్యాలయాలు తోడ్పాటు అందించడం ఆహ్వానించదగ్గ పరిణామమన్నారు. సరికొత్త విధానాలను ముందుకు తీసుకెళ్లడంలో ప్రభుత్వం సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. సాంకేతిక, కళాశాల విద్యాశాఖ కమిషనర్‌ నవీన్‌ మిట్టల్‌ మాట్లాడుతూ చదువు తర్వాత విద్యార్థులు తేలికగా ఉపాధి పొందేలా విద్యావిధానం ఉండాలని చెప్పారు. సాధించే డిగ్రీలు వాస్తవ విజ్ఞానానికి కొలమానం కావడం లేదన్నారు. ప్రస్తుత పరీక్షా విధానం విద్యార్థుల్లో దాగున్న అసలైన ప్రతిభను వెలికి తీయడం లేదని చెప్పారు. బట్టీ విధానంతో పరీక్షలు రాయడం వల్ల ఉపయోగం ఉండబోదని స్పష్టం చేశారు. విద్యార్థుల్లో విశ్లేషణాత్మకంగా సృజనాత్మకంగా ఆలోచించే విధానం కొరవడిందని అభిప్రాయపడ్డారు. దీనివల్ల విద్యార్థులకు పూర్తిస్థాయిలో విజ్ఞానం అందడం లేదనీ, ఫలితంగా మారుతున్న కాలంతో పోటీ పడలేని స్థితి ఏర్పడిందన్నారు. విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ మాట్లాడుతూ యూకే, యూఎస్‌ వంటి అభివృద్ధి చెందిన దేశాలతో సమానంగా రాష్ట్ర ఉన్నత విద్యలో మార్పులు రావడం మంచి పరిణామమని చెప్పారు. నైపుణ్యంతో కూడిన విద్యను అండర్‌ గ్రాడ్యుయేట్‌ (డిగ్రీ) స్థాయి నుంచి అందించాల్సిన అవసరముందని సూచించారు. ప్రాజెక్టులు, సామాజిక విశ్లేషణాత్మక విద్యకు శ్రీకారం చుట్టాలని కోరారు. ఆలోచనాత్మక విద్యాబోధన దిశగా సాగుతున్న ప్రయత్నానికి అన్ని విధాలుగా ప్రభుత్వం సహకరిస్తుందని అన్నారు. పాఠ్యప్రణాళికల్లో మార్పులు చేయాల్సిన అవసరముందని బ్రిటీష్‌ కౌన్సిల్‌ డైరెక్టర్‌ జనక పుష్పనాథన్‌ చెప్పారు. ఓయూ వీసీ ప్రొఫెసర్‌ డి రవీందర్‌ మాట్లాడుతూ నూతన పాఠ్యప్రణాళికను తమ వర్సిటీ పరిధిలో సత్వరమే అమల్లోకి తీసుకొస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అబెరిస్ట్‌విత్‌ విశ్వవిద్యాలయం ప్రో వైస్‌ చాన్సలర్‌ తిమోతీ వుడ్స్‌, కెరీర్‌ ఉపాధి కల్పన విభాగాధిపతి బెవర్లీ హెర్రింగ్‌, బంగోర్‌ వర్సిటీ ప్రో వైస్‌ చాన్సలర్‌ నికోలా కాలో, టీచింగ్‌, లెర్నింగ్‌ డైరెక్టర్‌ అమో ఇయో, సెస్‌ డైరెక్టర్‌ ప్రొఫెసర్‌ రేవతి, ప్రొఫెసర్‌ వి ఉషాకిరణ్‌, ఉన్నత విద్యామండలి కార్యదర్శి ఎన్‌ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అదాని అప్పులపై సెబీ ఆరా

- షేర్లకు వికీపీడియా సెగ
- రూ.51వేల కోట్ల నష్టాలు

ముంబయి : అదాని గ్రూపు అప్పులు, సెక్యూరిటీలపై సెక్యూరిటీస్‌ అండ్‌ స్టాక్‌ ఎక్స్ఛేంజీ బోర్డు ఆఫ్‌ ఇండియా (సెబీ) ఆరా తీస్తోంది. గౌతం అదానీ కంపెనీలు తీవ్ర ఎకౌంటెన్సీ లోపాలు, కృత్రిమంగా షేర్ల ధరల పెరుగుదలకు పాల్పడుతున్నాయని హిండెన్‌బర్గ్‌ ఇచ్చిన రిపోర్టు నేపథ్యంలో సెబీ తాజా పరిశీలనకు ఉపక్రమిం చిందని ఓ ఆంగ్ల పత్రిక కథనం వెలువరించింది. తీసుకున్న రుణాలు, జారీ చేసిన సెక్యూరిటీలపై రేటింగ్స్‌ను తెలియజేయాలని దేశీయ రేటింగ్‌ సంస్థలను సెబీ ఆదేశించిందని సమాచారం. ఈ పరిణామానికి తోడు ఇప్పటికే హిండెన్‌బర్గ్‌ రిపోర్ట్‌తో ప్రారంభమైన అదాని సంపద పతనం.. తాజాగా వికీపీడియా ఆరోపణలతో మరింత క్షీణించింది. చెల్లింపు ఎడిటర్లను పెట్టుకని అదాని గ్రూపు తనకు అనుకూలంగా వ్యాసాలు రాయించుకున్నారని వికీపీడియా ఆరోపణలు ఆ కంపెనీ షేర్లను మరింత ఒత్తిడికి గురి చేశాయి. ఈ పరిణామాలతో బుధవారం అదాని గ్రూపు కంపెనీల మార్కెట్‌ కాపిటలైజేషన్‌ రూ.51,000 కోట్లు ఆవిరయ్యింది. గౌతం అదాని కీలక కంపెనీ అయినా అదాని ఎంటర్‌ప్రైజెస్‌ షేర్‌ బిఎస్‌ఇలో ఏకంగా 10.43 శాతం లేదా రూ.163.55 పతనమై రూ.1,404.85కు పడిపోయింది. ఉదయం రూ.1,539 వద్ద ప్రారంభమైన ఈ సూచీ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొని.. ఇంట్రాడేలో ఏకంగా రూ.1,381 కనిష్ట స్థాయికి జారింది. నెల రోజుల్లో అదాని స్టాక్స్‌ 60 శాతం మేర పతనం కావడంతో గౌతం అదాని సంపద రూ.12 లక్షల కోట్ల మేర హరించుకుపోయింది. అదాని గ్రూపు సంస్థలు పలు మ్యూచువల్‌ ఫండ్స్‌ సంస్థలకు ముందస్తు చెల్లింపులు చేయడానికి ముందుకు వచ్చాయన్న వార్తలు ఆ స్టాక్స్‌ ఎలాంటి మద్దతును ఇవ్వకపోవడం గమనార్హం. ఇకపై కొత్త ప్రాజెక్టులను చేపట్టబోమని అదాని గ్రూపు సిఎఫ్‌ఒ జుగేశిందర్‌ సింగ్‌ వెల్లడించారు. ముంద్రాలో ఏర్పాటు చేయాలనుకున్న భారీ ప్లాంట్‌ నిర్మాణ ప్రణాళికలను పునర్‌ సమీక్షించుకోనున్నామన్నారు. ఎలాంటి కొత్త రోడ్డు ప్రాజెక్టులకు బిడ్లు దాఖలు చేమని ఆ కంపెనీ తెలిపింది.

రవాణా వాహనాలపై ఉక్కుపాదం

గ్రేటర్‌లో 715 వెహికిల్స్‌ సీజ్‌

- మొత్తం రూ.1.16 కోట్ల ట్యాక్స్‌, పెనాల్టీ, కాంపౌండింగ్‌ ఫీజు వసూలు
- కొనసాగుతున్న రవాణాశాఖ తనిఖీలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

పన్నులు చెల్లించకుండా, నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై తిరుగుతున్న ట్రాన్స్‌పోర్టు వాహనాలపై రవాణాశాఖ ఉక్కుపాదం మోపుతోంది. గ్రేటర్‌ పరిధిలోని హైదరాబాద్‌, రంగారెడ్డి, మేడ్చల్‌ జిల్లాల్లో ఏడాదిన్నరగా త్రైమాసిక పన్నులు చెల్లించకుండా తిరుగుతున్న వాహనాలపై ఆర్టీఏ అధికారులు విస్తృతంగా దాడులు చేస్తుండటంతో వాహన యజమానులు మీ-సేవ కేంద్రాలకు, ఆర్టీఏ ఆఫీసులకు పరుగులు పెడుతున్నారు. అధికారుల దాడులతో స్వచ్ఛందంగా పన్నులు చెల్లించేందుకు కొంతమంది ముందుకొస్తున్నట్టు సమాచారం. కొద్ది రోజుల కిందట సీఎస్‌ నేతృత్వంలో వివిధ శాఖలకు సంబంధించి జరిగిన సమీక్షా సమావేశంలో ఆయా శాఖలకు వివిధ రూపాల్లో రావాల్సిన ఆదాయంపై చర్చ జరిగినట్టు సమాచారం. ట్రాన్స్‌పోర్టు కమిషనర్‌ ఆధ్వర్యంలో ఆర్టీఏ ఉన్నతాధికారులతో సమావేశమై ప్రత్యేక డ్రైవ్‌ చేపట్టాలని నిర్ణయించారు. ఈ తనిఖీలను ఈ ఆర్థిక సంవత్సరం ముగింపు వరకు చేపట్టి.. పన్ను బకాయిలను పూర్తి స్థాయిలో రాబట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారని తెలిసింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు తొమ్మిది త్రైమాసికాలుగా పేరుకుపోయిన పెండింగ్‌ ట్యాక్స్‌లను రాబట్టేందుకు ఆర్టీఏ అధికారులు సీరియస్‌గా దృష్టిపెట్టారు. బృందా లుగా ఏర్పడి తనిఖీలు చేస్తున్నారు. అధికారుల దాడులతో కొంతమంది తమ వాహనాలపై ఉన్న పెండింగ్‌ ట్యాక్స్‌లను క్లియర్‌ చేస్తున్నట్టు ఆర్టీఏ వర్గాలు వెల్లడించాయి.

ఆరు రోజుల్లో రూ.1.16కోట్లు వసూలు

గ్రేటర్‌ పరిధిలోని మూడు జిల్లాల్లో ఈ నెల 15 నుంచి నిర్వహిస్తున్న ఆర్టీఏ తనిఖీల్లో ఇప్పటివరకు 715కుపైగా ట్రాన్స్‌పోర్టు వాహనాలను సీజ్‌ చేశారు. వీటి ద్వారా దాదాపు రూ.1,16,35,535 కోట్లు ప్రభుత్వ ఖజానాకు చేరింది. హైదరాబాద్‌ జాయింట్‌ ట్రాన్స్‌పోర్టు కమిషనర్‌ జేటీసీ జె.పాండురంగ నాయక్‌ ఆధ్వర్యంలో ఖైరతాబాద్‌, మలక్‌పేట్‌, సికింద్రాబాద్‌, మెహిదీపట్నం, బండ్లగూడలోని కార్యాలయ పరిధిలో ఇప్పటివరకు 244 వాహనాలను సీజ్‌ చేయగా.. వాటి నుంచి కాంపౌండింగ్‌ ఫీజు కింద రూ.8.49లక్షలు వసూలు చేశారు.



ట్యాక్స్‌ రూపంలో రూ.32.03 లక్షలు రాబట్టారు. పెనాల్టీ ద్వారా రూ.9.71లక్షలు వసూలు చేశారు. రంగారెడ్డి జిల్లాలోని అత్తాపూర్‌, ఇబ్రహీంపట్నం కార్యాలయ పరిధిలో ఇప్పటివరకు 336 ట్రాన్స్‌పోర్టు వాహనాలను సీజ్‌ చేశారు. సదరు వాహనాల ద్వారా కాంపౌండింగ్‌ ఫీజు కింద రూ.9.90లక్షలు, ట్యాక్స్‌ ద్వారా 10.19లక్షలు, పెనాల్టీ రూపంలో రూ.14.51 లక్షల వసూలు చేశారు. మరో 125 వాహనాలను రిలీజ్‌ చేయాల్సి ఉందని సంబంధిత జిల్లా అధికారి తెలిపారు. మేడ్చల్‌-మల్కాజిగిరి జిల్లాలోని మేడ్చల్‌, ఉప్పల్‌, కూకట్‌పల్లి యూనిట్‌ కార్యాలయ పరిధిలో జిల్లా రవాణాధికారి కిషన్‌ నాయక్‌ ఆధ్వర్యంలో దాడులు నిర్వహిస్తున్నారు. జిల్లాలో ఇప్పటివరకు 145కుపైగా వాహనాలను సీజ్‌ చేశారు. వీటి ద్వారా కాంపౌండింగ్‌ ఫీజు రూపంలో రూ.6.5లక్షలు, ట్యాక్స్‌ ద్వారా 18.6లక్షలు వసూలు కాగా.. పెనాల్టీ రూపంలో రూ.5.49లక్షలు వసూలైంది. ఇలా మొత్తంగా హైదరాబాద్‌ జిల్లాలో రూ.50.25లక్షలు, రంగారెడ్డిలో రూ.35.39 లక్షలు, మేడ్చల్‌ జిల్లాలో రూ.30.70లక్షలు వసూలయ్యాయని సంబంధిత అధికారులు తెలిపారు.

సీజ్‌ చేస్తే.. 200 శాతం పెనాల్టీ

రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్‌ కొనసాగుతుంది. ట్యాక్స్‌ చెల్లించకుండా రోడ్డు మీద తిప్పడం నిబంధనలకు విరుద్ధం. ట్యాక్స్‌ చెల్లించని వాహనాలను జప్తు చేయాల్సి ఉంటుందని, అలాంటి వాహనాలను విడుదల చేయడానికి ట్యాక్స్‌తో పాటు 200శాతం పెనాల్టీ చెల్లించాల్సి వస్తుందని ఆర్టీఏ అధికారులు చెబుతున్నారు. సదరు పెనాల్టీ తగ్గించడానికి చట్ట ప్రకారం అవకాశం లేదు. వాహన యజమానులు తమ వాహనాలకు సంబంధించిన పెండింగ్‌ ట్యాక్స్‌లు వెంటనే మీసేవ, ఈ-సేవ కేంద్రాలకు వెళ్లి చెల్లించాలని సూచిస్తున్నారు.

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసు.. బుచ్చిబాబును విచారించనున్న ఈడీ

న్యూఢిల్లీ : ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బీఆర్‌ఎస్‌ ఎమ్మెల్సీ కవిత మాజీ ఆడిటర్‌ గోరంట్ల బుచ్చిబాబును ఎన్‌ఫోర్స్‌మెంట్‌ డైరెక్టరేట్‌ విచారించనుంది. ప్రస్తుతం సీబీఐ అరెస్టు చేసిన కేసులో బుచ్చిబాబు తీహార్‌ జైలులో ఉన్నారు. ఆయనను రెండు రోజుల పాటు విచారించేందుకు ఈడీ అధికారులు సీబీఐ ప్రత్యేక కోర్టు అనుమతి కోరారు. ఈడీ విజ్ఞప్తిపై స్పందించిన ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి నాగ్‌పాల్‌ బుచ్చిబాబు విచారణకు అనుమతించారు. ఈ తరుణంలో గురువారం నుంచి రెండు రోజుల పాటు తిహార్‌ జైలులోనే బుచ్చిబాబును ఈడీ అధికారులు ప్రశ్నించనున్నారు.

ఢిల్లీలో భూకంపం..పరుగులు తీసిన ప్రజలు

న్యూఢిల్లీ : దేశ రాజధాని నగరం న్యూఢిల్లీలో బుధవారం భూకంపం సంభవించింది. ఉత్తర ప్రదేశ్‌, ఉత్తరాఖండ్‌, హర్యానా, ఢిల్లీ-ఎన్‌సీఆర్‌ ప్రాంతాల్లో బుధవారం మధ్యాహ్నం 1:30:23 గంటలకు భూకంపం ప్రభావం కనిపించినట్టు నేషనల్‌ సెంటర్‌ ఫర్‌ సీస్మాలజీ వెల్లడించింది. అకస్మాత్తుగా భూమి కంపించడంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఇండ్లు, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీశారు. వివరాల్లోకి వెళితే.. నేపాల్‌ కేంద్రంగా సంభవించిన ఈ భూకంపం తీవ్రత భూకంప లేఖినిపై 4.8గా నమోదైంది. నేపాల్‌లో ఈ భూకంపం తీవ్రత 5.2గా నమోదైనట్టు జాతీయ మీడియా కథనాలను బట్టి తెలుస్తున్నది. ఈ ప్రభావం ఉత్తర ప్రదేశ్‌లో కూడా కనిపించినట్టు నేషనల్‌ సెంటర్‌ ఫర్‌ సీస్మాలజీ వెల్లడించింది. నేపాల్‌లోని బజురలో బుధవారం మధ్యాహ్నం 1.45 గంటలకు భూకంపం సంభవించినట్టు నేపాల్‌ జాతీయ భూకంప పర్యవేక్షక, పరిశోధన కేంద్రం వెల్లడించింది.

రాష్ట్ర విభజనపై సుప్రీంలో విచారణ వాయిదా

న్యూఢిల్లీ : రాష్ట్ర విభజనపై సుప్రీంకోర్టులో విచారణ వాయిదా పడింది. రాష్ట్ర విభజనపై ఉండవల్లి అరుణ్‌ కుమార్‌, తెలంగాణ వికాస్‌ కేంద్ర సహా దాఖలైన పలు పిటిషన్లను సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్‌ కెఎం జోసెఫ్‌, జస్టిస్‌ నాగరత్న, జస్టిస్‌ పార్దివాల ధర్మాసనం బుధవారం విచారించింది. రాజ్యాంగ ధర్మాసనాలు కొన్ని ప్రత్యేక కేసులపై విచారణ చేపట్టిన నేపథ్యంలో సుప్రీం ఈ కేసును వాయిదా వేసింది. కేవలం నోటీసులు ఇచ్చిన పిటిషన్లపై, తుది విచారణలో ఉన్న పిటిషన్లపై మాత్రమే బుధ, గురువారాల్లో వాదనలకు తీసుకోవాలని ఉన్నత న్యాయస్థానం ఇటీవల ప్రత్యేక నిబంధన తీసుకువచ్చింది. సుప్రీంకోర్టు తాజా నిర్ణయం, రాజ్యాంగ ధర్మాసనాల కారణంగా రాష్ట్ర విభజనపై దాఖలైన పిటిషన్లపై బుధవారం జరగాల్సిన విచారణ ఏప్రిల్‌ 11కు వాయిదా వేసింది.

లా కమిషన్‌ పదవీకాలం పొడిగింపు

- కేంద్ర మంత్రివర్గ నిర్ణయం

న్యూఢిల్లీ : 22వ లా కమిషన్‌ ఆఫ్‌ ఇండియా పదవీకాలాన్ని కేంద్ర మంత్రివర్గం ఆగస్టు 31 వరకూ పొడిగించింది. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గం బుధవారం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత లా కమిషన్‌ పదవీకాలం 2023 ఫిబ్రవరి 20న ముగిసింది. నవంబర్‌ 2022లో ప్రభుత్వం జస్టిస్‌ (రిటైర్డ్‌) రితురాజ్‌ అవస్థిని కమిషన్‌ చైర్మెన్‌గా నియమించింది.

బీజేపీకి కీలకమైన సైద్ధాంతిక సమస్య అయిన యూనిఫాం సివిల్‌ కోడ్‌ అంశాన్ని పరిశీలించాల్సిందిగా కమిషన్‌ను కోరే అవకాశం ఉన్నందున కొత్త చైర్మెన్‌ నియామకం, పొడిగింపు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. యూనిఫాం సివిల్‌ కోడ్‌ను 22వ లా కమిషన్‌ పరిశీలిస్తుందని ప్రభుత్వం గతంలో సుప్రీంకోర్టు, పార్లమెంటుకు తెలిపింది.

ఇండియా, గుయానా మధ్య విమాన సేవల ఒప్పందానికి ఆమోదం

ఇండియా, గుయానా మధ్య విమాన సేవల ఒప్పందాన్ని కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. కేంద్ర ప్రభుత్వం, కో-ఆపరేటివ్‌ రిపబ్లిక్‌ ఆఫ్‌ గయానా ఎయిర్‌ సర్వీసెస్‌ ఒప్పందంపై సంతకం చేయడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఆర్టికల్‌ 3, ఆర్టికల్‌ 50 (ఎ), ఆర్టికల్‌ 56పై మూడు ప్రోటోకాల్స్‌తో పాటు ఇంటర్నేషనల్‌ సివిల్‌ ఏవియేషన్‌ (చికాగో కన్వెన్షన్‌) 1944లో సవరణలను కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది.

ఒడిశాకు టీఎస్‌ఆర్టీసీ బస్సులు

- చైర్మెన్‌, ఎండీ సమక్షంలో ఒప్పందం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఒడిశాకు బస్‌ సర్వీసులు నడపాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్‌ఆర్టీసీ) నిర్ణయించింది. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉన్న మార్గాల్లో పది సర్వీసుల్ని నడిపేందుకు ఒప్పందం కుదిరింది. ఈ మేరకు రెండు రాష్ట్రాల ఆర్టీసీల మధ్య ఒప్పందం కుదిరింది. హైదరాబాద్‌ బస్‌భవన్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో టీఎస్‌ఆర్టీసీ చైర్మెన్‌ బాజిరెడ్డి గోవర్ధన్‌ సమక్షంలో ఎండీ వీసీ సజ్జనార్‌, ఒడిశా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఓఎస్‌ఆర్టీసీ) ఎండీ దిప్తేష్‌ కుమార్‌ పట్నాయక్‌ పరస్పరం ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.

దీని ప్రకారం టీఎస్‌ఆర్టీసీ ఒడిశాకు పది బస్సులు, ఓఎస్‌ఆర్టీసీ తెలంగాణకు 13 సర్వీసులను నడుపుతారు. హైదరాబాద్‌-జైపూర్‌, ఖమ్మం-రాయఘడ, భవానిపట్నం - విజయవాడ (వయా భద్రాచలం), భద్రాచలం-జైపూర్‌ రూట్లలో సర్వీసులు నడుస్తాయి. ఈ సందర్భంగా టీఎస్‌ఆర్టీసీ చేపట్టిన పలు వినూత్న కార్యక్రమాలను పవర్‌ పాయింట్‌ ప్రెజెంటేషన్‌ ద్వారా ప్రదర్శించారు. కార్యక్రమంలో టీఎస్‌ఆర్టీసీ చీఫ్‌ ఆపరేటింగ్‌ ఆఫీసర్‌(సీవోవో) డాక్టర్‌ వి.రవిందర్‌, జాయింట్‌ డైరెక్టర్‌ సంగ్రామ్‌ సింగ్‌ జీ పాటిల్‌, ఎగ్జిక్యూటివ్‌ డైరెక్టర్లు, ఓఎస్‌ఆర్టీసీ ఓఎస్డీ దీప్తి మహాపాత్రో, ట్రాన్స్‌ఫోర్ట్‌ ప్లానర్‌ సందీప్‌ కుమార్‌ తదితరులు పాల్గొన్నారు.

టీజీవో టీఎస్‌పీఎస్సీ డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్‌

తెలంగాణ గెజిటెడ్‌ అధికారుల (టీజీవో) సంఘం టీఎస్‌పీఎస్సీ యూనిట్‌ డైరీని టీఎస్‌పీఎస్సీ చైర్మెన్‌ బి జనార్ధన్‌రెడ్డి బుధవారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులందరూ నియామకాల ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న టీఎస్‌పీఎస్సీ క్యాడర్‌ స్ట్రెంథ్‌ను మంజూరు చేయించాలంటూ ఆ సంఘం నగర అధ్యక్షులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌పీఎస్సీ సభ్యులు ధన్‌సింగ్‌, రవీందర్‌రెడ్డి, లింగారెడ్డి, సత్యనారాయణ, అరుణకుమారి, సుమిత్ర, కార్యదర్శి అనితా రామచంద్రన్‌, టీజీవో నగర అధ్యక్షులు జి వెంకటేశ్వర్లు, యూనిట్‌ అధ్యక్ష, కార్యదర్శులు సయీదుద్దీన్‌, మల్లిఖార్జున్‌, కోశాధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక భూమిపై

కేంద్ర మంత్రి కిషన్‌ రెడ్డి కన్ను

రూ.225కోట్ల భూమిని రూ.69 కోట్లకే కాజేసే యత్నం

- బినామీ సంస్థ పేరుతో రంగంలోకి దిగిన మంత్రి
- మౌనం వీడని రాష్ట్ర మంత్రి శ్రీనివాస్‌ గౌడ్‌
- కాంగ్రెస్‌ సీనియర్‌ నాయకులు బక్క జడ్సన్‌ ఆరోపణలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్‌

కేంద్ర పర్యాటకశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి ఆ శాఖ పరిధిలోని రూ.225 కోట్ల విలువైన మూడెకరాల భూమిని రూ.69 కోట్లకే కాజేసేందుకు ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్‌ పార్టీ సీనియర్‌ నాయకులు బక్క జడ్సన్‌ విమర్శించారు. బుధవారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గచ్చిబౌలిలోని నేషనల్‌ ఇనిస్టిట్యూట్‌ ఆఫ్‌ టూరిజం అండ్‌ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్‌ (నిథిమ్‌)లో ఉన్న మూడెకరాల భూమిని కిషన్‌రెడ్డి కారుచౌకగా వేలం పేరుతో దక్కించుకోబోతున్నారని తెలిపారు. ఇందుకోసం తన బినామీ సంస్థను రంగంలోకి దించారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన భూమి ప్రయివేటు పరం అవుతున్నా... పర్యాటకశాఖ మంత్రి వి.శ్రీనివాస్‌ గౌడ్‌ స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై సీఎం కేసీఆర్‌, మంత్రి కేటీఆర్‌ స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్‌ చేశారు. రాష్ట్రంలో యువతకు పర్యాటక రంగంలో మెళకువలను నేర్పిస్తూ, స్వదేశీ, విదేశీ ఉద్యోగాలు పొందేందుకు శిక్షణ ఇచ్చే ఉద్దేశంతో నిథిమ్‌కు కాంగ్రెస్‌ ప్రభుత్వ హయాంలో 26 ఎకరాల భూమిని కేటాయించారని తెలిపారు. రూ.10 కోట్లను కేటాయించిందని గుర్తు చేశారు. ఇందులో మూడెకరాల భూమిని రాజస్థాన్‌కు చెందిన ఎల్‌.ఎస్‌.శర్మకు కేటాయిస్తూ ఆనాటి పర్యాటకశాఖ కార్యదర్శి జయేష్‌ రంజన్‌ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. ఆ భూమిని హోటల్‌ నిర్మాణం కోసం ఉద్దేశించారు. ఆయనకు ఆ వ్యాపారంలో ఎలాంటి అనుభవమున్నట్టు ఇప్పటికీ ధృవీకరించుకోలేదని తెలిపారు. కేటాయించిన ప్రభుత్వ భూమిని పంజాబ్‌ నేషనల్‌ బ్యాంక్‌ కన్సార్టియం వద్ద తాకట్టు పెట్టి రూ.159 కోట్లు రుణం పొందారని తెలిపారు. ఆ రుణంలో నుంచి కేవలం రూ.30 కోట్లను మాత్రం నిర్మాణానికి వెచ్చించి పూర్తి చేయకుండా మిగిలిన సొమ్మును మళ్లించి బ్యాంకుకు ఎగవేశారని వివరించారు. దీంతో సదరు భూమిని బ్యాంకు ఎన్‌పీఏ జాబితాలో చేర్చిందని తెలిపారు. శర్మపై ఇది వరకే ట్రిడెంట్‌ హోటల్‌ విషయంలో రూ.1,200 కోట్లు మోసగించారనే అభియోగంతో సీబీఐ కేసు నమోదైందని చెప్పారు.

ఫిర్యాదు చేసినా పట్టించుకోని పీఎంఓ

కేంద్ర పర్యాటకశాఖలో విలువైన భూములను ప్రయివేటువరం చేసేందుకు జరుగుతున్న కుట్రలను వివరిస్తూ కేంద్ర పర్యాటకశాఖ మాజీ మంత్రి రేణుకాచౌదరి 2022 అక్టోబర్‌ 11న పీఎంఓకు లేఖ రాసినప్పటికీ సమాధానం రాలేదని జడ్సన్‌ ఈ సందర్భంగా తెలిపారు. అదే విధంగా తాను సీబీఐకి ఐదుసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిథిమ్‌ పాలక మండలిలో కేంద్ర పర్యాటకశాఖ నుంచి ఐదుగురు సభ్యులున్నప్పటికీ ఒక్కసారి కూడా సమావేశం నిర్వహించలేదని తెలిపారు. ఆ సంస్థ ఇప్పటికీ తన పేరిట టైటిల్‌ తెచ్చుకోకపోగా, సదరు సంస్థకు కేటాయించిన 26 ఎకరాల భూమి వ్యవసాయ భూమిగానే చూపిస్తున్నదని తెలిపారు.

2011 నుంచి 2014 సంవత్స రాల్లో శర్మ సప్తర్షి హోటల్స్‌ డైరెక్టర్‌గా నాలుగు స్టార్‌ హోటళ్ల నిర్మాణానికి పంబాజ్‌ నేషనల్‌ బ్యాంక్‌ కన్సార్టియం నుంచి రూ.159 కోట్లు రుణంగా తీసుకున్నా రని తెలిపారు. రేణుకాచౌదరి, తాను ఇచ్చిన ఉత్తరాలపై తీసుకున్న చర్యలను తెలపాలంటూ సమాచార హక్కు చట్టం కింద అడిగిన వాటికి పీఎంఓ నుంచి గానీ, కేంద్ర పర్యాటకశాఖ నుంచి గానీ ఎలాంటి సమాధానం రాలేదని తెలిపారు.

కిషన్‌ రెడ్డి రాజీనామా చేయాలి

ఈ నేపథ్యంలో కిషన్‌ రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలని జడ్సన్‌ డిమాండ్‌ చేశారు. లేదంటే ప్రభుత్వమే ఆయన్ను బర్తరఫ్‌ చేయాలని కోరారు. కేంద్ర మంత్రిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్‌.ఎస్‌.శర్మతో పాటు ప్రాజెక్టు పురోగతిని పరిశీలించకుండా రూ.159 కోట్ల రుణమిచ్చిన బ్యాంకు అధికారులు, చట్టవిరుద్ధంగా భూమిని లీజుకిచ్చిన రాష్ట్ర పర్యాటకశాఖ కార్యదర్శి జయేష్‌ రంజన్‌పై నమోదు చేయాలని సీబీఐని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్‌ అసంఘటిత కార్మికుల సెల్‌ చైర్మెన్‌ డి.లక్ష్మణ్‌ యాదవ్‌, నాయకులు వెంకటేష్‌, సామాజిక కార్యకర్తలు పాండు, వెంకటేష్‌ పాల్గొన్నారు.

ఒకరి వేతనం ఇద్దరికా!

- ప్రభుత్వానికి గ్రామ పంచాయతీ కార్మికుల దీనగాథ పట్టదా
- జీపీ, మున్సిపల్ కార్మికులు చేసే పని ఒకటే అయినా వేతనాల్లో తేడాలు
- ప్రతి జీపీ కార్మికునికీ కనీస వేతనం ఇవ్వాల్సిందే: సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్
- ఇబ్రహీంపట్నంలోకి ప్రవేశించిన జీపీ పాదయాత్ర
- 230 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న యాత్ర



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

గ్రామ పంచాయతీలో పని చేస్తున్న కార్మికులు ఒక్కరి వేతనాన్ని ఇద్దరు పంచుకోవడం ఆందోళన కలిగిస్తోందని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. పంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర బుధవారం ఇబ్రహీంపట్నం మండలంలో పర్యటించింది. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం నుంచి ఇబ్రహీంపట్నం మండలంలోని పోల్కంపల్లి, రాయపోలు, ముకునూరు గ్రామాల మీదుగా మంచాల మండలంలోకి చేరింది. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు, ప్రజాసంఘాల నాయకులు పాదయాత్ర బృందానికి స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం జరిగిన సభలో పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికుల దీనగాథ ప్రభుత్వానికి పట్టడం లేదా అని నిలదీశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు ఎన్నికలు ముగిసి, మూడోసారి ఎన్నికలకు పోనున్న తరుణంలోనూ కార్మికుల బతుకుల్లో మార్పు రావడంలేదన్నారు. చేసే పని ఒకటైన మున్సిపల్, పంచాయతీ కార్మికుల వేతనాల్లో వ్యత్యాసాలు ఎందుకని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లతో పీఎఫ్, ఈఎస్ఐ తదితర కార్మిక చట్టాలు సంక్షేమానికి నోచుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ సిబ్బందిలో అత్యధికులు దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలకు చెందిన పేదలు మాత్రమే ఉన్నారని తెలిపారు. పంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి కనీస వేతనం నిర్ణయించాలని సుదీర్ఘకాలం పాటు పోరాటం చేస్తే, రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ప్రాతిపదిక లేకుండా అశాస్త్రీయంగా జీవో 51 విడుదల చేసిందని విమర్శించారు. 500 మంది జనాభాకు ఒక కార్మికుడి చొప్పున లెక్కించే వేతనాన్ని రూ.8500 నిర్ణయించిందన్నారు. అదనంగా ఉన్న కార్మికులకు ఏలాంటి వేతనాలు ఇవ్వడం లేదన్నారు. ఒక కార్మికునికి ఇచ్చే వేతనాన్ని అక్కడ పనిచేసే కార్మికులందరూ పంచుకుంటే, ఒక్కో కార్మికునికి రూ.3500 నుంచి రూ.4వేల వేతనాలు పొందాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. కనీస వేతనం నెలకు రూ.26వేలకు తగ్గకుండా ఇవ్వాలన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం పారిశుధ్య కార్మికులకు రూ.15,600, కారోబార్ బిల్లు కలెక్టర్లకు రూ.19,500, కంప్యూటర్ ఆపరేటర్లకు రూ.22,750 చొప్పున వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలన్నారు. జీవో నెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యాలు అమలు చేయాలని కోరారు. పంచాయతీ కార్మికులందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ.5.50లక్షల చొప్పున అందజేయాలని కోరారు. దళిత బంధు పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పాదయాత్ర బృందంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు గ్యార పాండు, చాగంటి వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గణపతి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి తునికి మహేష్, పి.వినోద్ కుమర్ ఉన్నారు. వారితో పాటు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి. కిషన్, డి. జగదీష్, రవికుమార్, నాయకులు ఈ నరసింహ, స్వప్న, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు సామెల్, రైతు సంఘం నాయకులు వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సిహెచ్ జంగయ్య, డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి జగన్, ఎస్ఎఫ్ఐ నాయకులు చరణ్ తదితరులు ఉన్నారు.

బిల్లులు రాలేదని.. తరగతి గదులకు తాళం వేసిన కాంట్రాక్టర్



విద్యార్థులు ఎండలో కూర్చున్న దృశ్యం



నవతెలంగాణ-జిన్నారం

బిల్లులు రాలేదని పాఠశాల అదనపు తరగతి గదులకు కాంట్రాక్టర్ తాళం వేసిన సంఘటన సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామంలో బుధ వారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. కానుకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు అదనపు తరగతి గదులను నిర్మించారు. సంవత్సర కాలంగా బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్ మహేందర్‌రెడ్డి పాఠశాల తరగతి గదులకు తాళం వేశారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో విద్యార్థులు ఎండలో కూర్చునే చదువులు కొనసాగించాల్సిన దుస్థితి ఎదురైంది. ఈ విషయమై గతంలో ఎన్నోసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోవడంతో తాళం వేయాల్సి వచ్చిందని కాంట్రాక్టర్ మహేందర్ రెడ్డి తెలిపారు. రూ.16.40 లక్షల వ్యయంతో గదులను నిర్మించానని తెలిపారు. 2021 ఫిబ్రవరి నాటికి నిర్మాణం పూర్తి చేసి ఇచ్చామన్నారు. నిర్మాణం పూర్తయి సంవత్సరం దాటుతున్నా కేవలం 40 శాతం నిధులు రూ. 7 లక్షలు మాత్రమే వచ్చాయన్నారు. విద్యార్థులు ఎండలో కూర్చున్నారని ఉపాధ్యాయులు అభ్యర్థించడంతో తిరిగి తాళాలు తీసినట్టు కాంట్రాక్టర్ తెలిపారు. ఇప్పటికైనా సమస్యను గుర్తించి వెంటనే అధికారులు బిల్లులు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

ఆపేసిన ప్లేడేలు ఇవ్వాలి

- నల్ల బ్యాడ్జీలతో సింగరేణి కార్మికుల నిరసన



నవతెలంగాణ - గోదావరిఖని

కరోన నేపథ్యంలో సింగరేణిలో ఆఫ్ చేసిన ప్లేడేలను తిరిగి ఇవ్వాలని పెద్దపల్లి జిల్లా రామగుండంలోని ఆర్‌జీ-1 ఏరియా వర్క్‌షాప్ కార్మికులు బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్‌జీ-1లో ఉత్పత్తి, ఉత్పాదకతలో 2022-23 సంవత్సరం లక్ష్యాన్ని నెల కంటే ముందుగానే సాధించినందుకు తాము గర్విస్తున్నామని చెప్పారు. ఏరియా వర్క్‌షాప్ కార్మికులమైన తాము ఉత్పత్తి, ఉత్పాదకతలో భాగస్వాములమయ్యామని తెలిపారు. అయితే, ఓసీపీ-5 టార్గెట్ రాగానే ప్లేడేలు తిరిగి ఇస్తామని ఇప్పటివరకు ఇవ్వలేదని వాపోయారు. ఏరియా వర్క్‌షాప్‌లో ఆఫ్ చేసిన ప్లేడేలను పునరుద్ధరించాలని కోరారు. అనంతరం వర్క్‌షాప్ అధికారికి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి, ఐఎన్‌టీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ దేవులపల్లి రాజేందర్, ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ, ఏఐటీయూసి, హెచ్ఎంఎస్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



పేదల కోసం ఫార్మసీ.. అభినందనీయం

- జిల్లా సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి
- మల్లుస్వరాజ్యం ట్రస్ట్ ఆధ్వర్యంలో జి.సరోజినమ్మ ఫార్మసీ ప్రారంభం

నవతెలంగాణ- కంఠేశ్వర్

పేద ప్రజల కోసం ఫార్మసీ ప్రారంభించడం అభినందనీయమని నిజామాబాద్ జిల్లా సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి అన్నారు. తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ అసోసియేషన్, మల్లు స్వరాజ్యం మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నగరంలోని హమాల్‌వాడీలోని ట్రస్ట్ భవనంలో ఏర్పాటు చేసిన సరోజినమ్మ జనరిక్ ఫార్మసీని బుధవారం జడ్జి ప్రారంభించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ రవీంద్రనాథ్ సూరి అధ్యక్షతన నిర్వహించిన సభలో సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి మాట్లాడారు. పేదలకు అతి తక్కువ ధరలతో నాణ్యత కలిగిన మందులు అందించడం అభినందనీయమన్నారు. పేదలంతా ఇలాంటి సదవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రజల కోసం నిస్వార్థంగా సేవలు చేస్తున్న మల్లు స్వరాజ్యం మెమోరియల్ ట్రస్ట్‌కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అదేవిధంగా, పోరాట మల్లు స్వరాజ్యం చేసిన పోరాటాలు అందరికీ ఆదర్శం అని చెప్పారు. ఒక రిటైర్డ్ టీచర్ తన యావదాస్తిని సేవా కార్యక్రమాల కోసం సంఘానికి ఇవ్వటం అనేది ఆమె దాతృత్వానికి నిదర్శమని చెప్పారు.

డిప్యూటీ డైరెక్టర్ ట్రెజరరీ బి.కోటేశ్వరరావు మాట్లాడుతూ.. డబ్బు కన్నా దాతృత్వం గొప్పదని, సరోజినమ్మ సేవ వెలకట్టలేనిది అని అన్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఎస్.వినయకుమార్ మాట్లాడుతూ.. వైద్య రంగంలో కొత్త మెళకువలను ప్రభుత్వాలు తీసుకురావాలని కోరారు. ప్రస్తుతం మందుల ధరలు ఆకాశానికి తాకాయని, కొందరు వైద్యాన్ని వ్యాపారంగా చేసుకోవడంతో.. రోగికి సరైన వైద్యం అందక చనిపోతున్నారని అన్నారు. అదే విధంగా దేశంలో జనరిక్ మెడిసిన్స్ వాడటం పెరిగిందని చెప్పారు. మనం వాడటంతోపాటు భారత దేశం ఇతర దేశాలకు ఎగుమతి చేయడంలో 3వ స్థానానికి చేరిందన్నారు. అదేవిధంగా, మల్లు స్వరాజ్యం మెమోరియల్ ట్రస్టు.. నిజామాబాద్ ప్రజలకు సేవలు అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్ష కార్యదర్శులు దత్తాత్రేయరావు, కె.రామ్మోహన్‌రావు, ట్రస్ట్ కోశాధికారి ఈవీల్ నారాయణ, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు ప్రసాద్ రావు, మదన్మోహన్, భోజరావ్, అందే సాయిలు, సిర్ప లింగయ్య శ్రామిక మహిళా సంఘం నాయకులు నూర్జహాన్, సబ్బని లత, జనవిజ్ఞాన వేదిక నాయకులు నర్రా రామారావు, నర్సింలు, విగ్నేష్, రిటైర్డ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మోడీ-అదానీ బంధం దేశానికి ప్రమాదకరం

దేశాన్ని దోచుకుంటున్న మతోన్మాద, కార్పొరేట్ శక్తులు

- మార్చి 15 నుంచి ఉద్యమాలతో ప్రజల్లో చైతన్యం :విలేకరుల సమావేశంలో చెరుపల్లి, జూలకంటి



నవతెలంగాణ-మిర్యాలగూడ

మోడీ, అదానీల బంధం దేశానికి ప్రమాదకరంగా మారిందని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణ కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో బుధవారం వారు విలేకర్లతో మాట్లాడారు. షేర్‌మార్కెట్ అతలాకుతలం కావడానికి అదానీ కుంభకోణమే కారణమన్నారు. ప్రధాని మోడీ- అదానీల బంధం దేశ భద్రతకు ఆటంకం కలిగిస్తుందన్నారు. మతోన్మాద శక్తులు, కార్పొరేట్ శక్తులు ఏకమై దేశాన్ని దోచుకుతింటున్నాయన్నారు. వాటి ఫలితంగానే కుబేరుల ఆస్తులు పెరుగుతున్నాయని, పేదలు మరింత పేదలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు, కార్మికులకు రుణ మాఫీ చేయని కేంద్ర ప్రభుత్వం.. కార్పొరేట్లకు మాత్రం లక్షల కోట్ల రూపాయలు మాఫీ ఎలా చేస్తుందని ప్రశ్నించారు. ప్రజల సొమ్మును దోచుకుంటున్న కార్పొరేట్ల కారణంగా ప్రజలపై భారం పడుతుందని వాపోయారు. ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఉపాధి హామీ చట్టం, ఆహార భద్రత, అటవీ హక్కుల చట్టం, ధరల నియంత్రణ చట్టం కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఐటీ రంగం కుదేలైపోయిందన్నారు. కంపెనీలు అధిక వేతనం ఉన్న ఉద్యోగులను తొలగిస్తున్నాయన్నారు. మోడీకి ఏ మాత్రం నిజాయితీ ఉన్నా అదానీపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. రైతులు, కార్మికుల అప్పులను కేంద్ర ప్రభుత్వం బాధ్యత తీసుకోకుండా.. అదానీ అప్పులకు బాధ్యత తీసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. మతోన్మాదం, కార్పొరేట్, ప్రపంచీకరణకు వ్యతిరేకంగా రానున్న రోజుల్లో సమరశీల ఉద్యమాలు చేపట్టనున్నట్టు తెలిపారు. మార్చి 15 నుంచి 30వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా మూడు జాతాలు ఏర్పాటు చేసి అన్ని మండలాల్లోనూ తిరుగుతూ కేంద్రం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వివరిస్తామని చెప్పారు. ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టనున్నట్టు తెలిపారు. ప్రజా ఉద్యమాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు రవినాయక్, డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, తిరుపతి రామ్మూర్తి, నాయకులు వాడపల్లి రమేష్, పిల్లుట్ల సైదులు, దైద బిక్షం, రామారావు, వెంకటరెడ్డి, సైదా నాయక్, బాబు నాయక్ ఉన్నారు

నిర్ణీత గడువులోగా పనులు

- ఢిల్లీలోని బీఆర్ఎస్ కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి వేముల



న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో నిర్మిస్తున్న బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయ నిర్మాణ పనులను రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పరిశీలించారు. నిర్మాణ ప్రాంగణంలో క్షేత్ర స్థాయిలో పనులను పర్యవేక్షించారు. పనుల పురోగతిపై ఆర్కిటెక్ట్, వర్క్ ఏజెన్సీలతో సమీక్ష నిర్వ హించారు. అధినేత కె.చంద్ర శేఖర్ రావు విధించిన నిర్ణీత గడువులోగా నిర్మాణం పూర్తి కావాలనీ, నిర్మాణ సంస్థ ప్రతి నిధులను మంత్రి ఆదేశించారు. మంత్రి వెంట ఉర్దూ అకాడమీ చైర్మెన్ ముజీబుద్దీన్, ఆర్కిటెక్ట్ ఆస్కార్, నిర్మాణ సంస్థ ప్రతినిధులు ఉన్నారు.

ప్రజా వ్యతిరేక పాలనకు చరమగీతం పాడాలి

- వీధి కుక్కల దాడిపై ప్రభుత్వం నిర్లక్ష్యపూరిత వ్యాఖ్యలు
- కాంగ్రెస్ హయాంలోనే పేదలకు లబ్ధి
- హాత్ సే హాత్ జోడో యాత్రలో..: టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి



నవతెలంగాణ-రేగొండ/చిట్యాల

రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగుతుందని, రానున్న ఎన్నికల్లో ప్రజల చేతిలో ఓటమి తప్పదని టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. జయశంకర్-భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని లక్ష్మీ నరసింహ స్వామిని బుధవారం ఉదయం సందర్శించి మొక్కులు చెల్లించారు. అనంతరం మండలంలోని చల్లగరిగా గ్రామం నుంచి హాత్ సే హాత్ యాత్రను ప్రారంభించారు. జూకల్, తిరుమలాపూర్, చిట్యాల, ఏలేటి రామాయపల్లె, నవాబుపేట మీదుగా పాదయాత్ర కొనసాగింది. రేగొండలో జరిగిన సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. భూపాలపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి ఆయన ఆస్తులను కాపాడుకునేందుకే బీఆర్ఎస్‌లో చేరి సంపాదనే ధ్యేయంగా పెట్టుకున్నారన్నారు. హైదరాబాద్‌లో సింగరేణి కాలనీలో ఆరేండ్ల బాలికపై లైంగికదాడి చేసిన నిందితులను పట్టుకోవడంలో ప్రభుత్వ వైఫల్యం కనబడు తుందన్నారు. అంబర్‌పేటలో చిన్నారిని కుక్కలు కరవడంతో అక్కడి మేయర్ కుక్కలకు ఆకలేసిందని పేర్కొనడం దుర్మార్గమన్నారు. ఇక మంత్రి కేటీఆర్ కుక్కలకు కుటుంబ నియంత్రణ చేద్దామనడం సిగ్గుచేటన్నారు. భూపాలపల్లి జిల్లా పర్యటనకు ముందే మంత్రి కేటీఆర్ అంబర్‌పేటలో కుక్కల దాడిలో చనిపోయిన కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. భూపాలపల్లి నియోజకవర్గంలో ఆయిల్ పామ్ కంపెనీ పరిశ్రమతో వందలాది ఎకరాలు ఎమ్మెల్యే బినామీలు ఆక్రమించుకుంటున్నారని ఆరోపించారు. నాడు నక్సలైట్లు జెండాలు పెట్టి పేదలకు పంచిపెట్టిన భూములు ఈరోజు భూస్వాముల పేరిట స్థానిక ఎమ్మెల్యేలు ఆక్రమించుకుంటే, దీనిపై విచారణకు ఆదేశించడానికి మంత్రి సిద్ధంగా ఉన్నరా అని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. భూపాలపల్లి నియోజకవర్గంలో ప్రజల కోసం అనేక పోరా టాలు చేస్తున్న గండ్ర సత్యనారాయణ రావుకు ప్రజలు పట్టం కట్టాలని కోరారు. అనంతరం చిట్యాల మండల కేంద్రంలో బస చేసిన రేవంత్‌రెడ్డి.. బస ప్రాంగణంలో ములుగు ఎమ్మెల్యే సీతక్క అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలోనే పేద బడుగు బలహీన వర్గాలకు అనేక పథకాలు అందాయని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తేవాలని తెలిపారు. మహిళలు తలుచుకుంటే తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటవుతుందని, మహిళల కోసం ప్రత్యేక రిజర్వేషన్లు ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. కేసీఆర్ మాయ మాటలు చెప్పి అనేక హామీలిచ్చి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారన్నారు. కాంగ్రెస్ హయాంలో బండ గ్యాస్ ధర రూ.400 ఉంటే నేడు రూ.1150కి పెంచారన్నారు. పెట్రోల్, డీజిల్ నిత్యవసర సరుకులు పెంచడమే కాకుండా శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టబోయే వాటిపై మేనిఫెస్టో వివరించారు. యాత్రలో.. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లు రవి, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, నియోజకవర్గం ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఐత ప్రకాష్‌రెడ్డి, ఘన్‌పూర్ జడ్పీటీసీ పద్మ, జిల్లా మహిళా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొమ్మాటి సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

శాట్స్ చైర్మెన్ ఆంజనేయగౌడ్ కుటుంబానికి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పరామర్శ



నవతెలంగాణ -హైదరాబాద్

శాట్స్ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయగౌడ్ కుటుంబాన్ని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పరామర్శించారు. ఇటీవల ఆంజనేయగౌడ్ సోదరుడు నర్సన్ గౌడ్ మృతిచెందిన విషయం విదితమే. జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలంలోని ఆలూరులో నర్సన్‌గౌడ్ దశదినకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనతో పాటు అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్ సాయిచంద్, వినియోగదారుల ఫోరం చైర్మెన్ గట్టు తిమ్మప్ప, జడ్పీచైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా జెడ్పీ మాజీ చైర్మెన్ బండారు భాస్కర్, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు హనుమంతనాయుడు, వడ్డేపల్లి జెడ్పీటీసీ కాసపోగు రాజు, వైస్‌ఎంపీపీ చంద్రన్నగౌడ్, ఎంపీటీసీ వెంకటన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ తత్కాల్ ఫీజు గడువు మార్చి 4

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఓపెన్ పదో తరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు తత్కాల్ ద్వారా ఫీజు చెల్లింపు గడువు వచ్చేనెల నాలుగో తేదీ వరకు ఉన్నది. ఈ మేరకు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) డైరెక్టర్ పివి శ్రీహరి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గురువారం నుంచి విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఏప్రిల్ లేదా మేలో ఓపెన్ పదో తరగతి, ఇంటర్ పరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు. పదో తరగతి విద్యార్థులు రూ.500, ఇంటర్మీడియెట్ విద్యార్థులు రూ.వెయ్యి తత్కాల్ ఫీజుతోపాటు వార్షిక ఫీజును కూడా చెల్లించాలని కోరారు.

పెట్టుబడులు పెట్టండి భారత కంపెనీలకు ఆఫ్ఘనిస్తాన్ ఆహ్వానం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

భారతదేశం నుంచి కనీసం 3 లక్షల కోట్ల డాలర్ల విలువైన మైనింగ్ పెట్టుబడులు ఆశిస్తున్నట్టు ఆఫ్ఘనిస్తాన్ రాయబారి ఫరీద్ మముంద్‌జె తెలిపారు. ఈ మేరకు వాణిజ్యం కోసం భారత కంపెనీలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. 500 మందికి పైగా ఆఫ్ఘనిస్తాన్ విద్యార్థులకు ఆతిథ్యం ఇచ్చినందుకు తెలంగాణ విద్యాసంస్థలకు ఆయన కతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్-కాబూల్ మధ్య ఎయిర్ కనెక్టివిటీని ఆఫ్ఘనిస్తాన్ కోరుకుంటున్నదని చెప్పారు. ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్‌టీసీసీఐ), వరల్డ్ ట్రేడ్ సెంటర్ సంయుక్తాధ్వర్యంలో బుధవారంనాడిక్కడ ఆఫ్ఘనిస్తాన్‌తో వ్యాపార అవకాశాల అన్వేషణపై ఇంటరాక్టివ్ సమావేశం జరిగింది. దీనికి భారతదేశంలో ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఆఫ్ఘనిస్థాన్ రాయబారి ఫరీద్ మముంద్‌జే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశం తమకు సహజ వాణిజ్య గమ్యస్థానమని అన్నారు. తమ దేశ విద్యార్థులు ఉస్మానియా, మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్శిటీ, జేఎన్‌టీయూ, సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్‌ల్లో ఐదు వందల మందికి పైగా తెలంగాణలో చదువుతున్నారని తెలిపారు. గత ఇరవై ఏండ్లలో భారతదేశంలో చదివిన 60,000 మంది పూర్వ విద్యార్థులు తమ దేశంలో ఉంటే, వారిలో తెలంగాణ నుంచే దాదాపు 10వేల మంది పూర్వ విద్యార్థులు ఉన్నారని చెప్పారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య దాదాపు రూ.12 వేల కోట్ల వ్యాపారం జరుగుతున్నదనీ, భారత్‌కు డ్రై ఫ్రూట్స్, విలువైన రాళ్ళు, సెమీ విలువైన రాళ్ళు, సుగంధ ద్రవ్యాలు, కుంకుమపువ్వు తదితరాలను ఎగుమతి చేస్తున్నట్టు తెలిపారు.

వేధింపులు తట్టుకోలేక...

వేధింపులపై తమ దృష్టికి రాలేదు : ఎంజీఎం సూపరింటెండెంట్ వి.చంద్రశేఖర్

కాకతీయ మెడికల్ కళాశాలలో వేధింపులతో ఆత్మహత్యాయత్నం చేసిన వైద్య విద్యార్థినిపై వేధింపుల విషయం తమ దృష్టికి రాలేదని ఎంజీఎం సూపరిండెంట్ వి.చంద్రశేఖర్, కేఎంసి ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్ తెలిపారు. ఈ సంఘటనపై ఎంజీఎం అకాడమిక్ హాల్లో వారు విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. పీజీ కళాశాలలో ర్యాగింగ్, వేధింపులపై తమకు విద్యార్థి ప్రీతి తమ దృష్టికి తీసుకురాలేదన్నారు. ప్రీతి తల్లిదండ్రులు మట్టేవాడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన విషయం సీఐ చెప్పే వరకు ఇలాంటి సంఘటనలు తన దృష్టికి రాలేదని తెలిపారు. సీఐ చెప్పిన వెంటనే సంబంధిత హెచ్ఓడీతో కలిసి విద్యార్థులకు కౌన్సెలింగ్ చేసి హెచ్చరించామన్నారు. వేధింపులపై విచారణకు కమిటీ వేస్తున్నామని, కమిటీ రిపోర్టు బట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వేధింపులపై తమకు ఫిర్యాదులు అందలేదు : కేఎంసీ ప్రిన్సిపాల్

నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని ఆత్మహత్యాయత్నం కలకలం సృష్టించింది. కాకతీయ మెడికల్ కళాశాలలో అనస్తీషియా విభాగంలోని డాక్టర్ ప్రీతి బుధవారం తెల్లవారుజామున విధుల్లో ఉండగా హానికారకమైన ఇంజెక్షన్ తీసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన తోటి వైద్యులు ఎంజీఎం సూపరింటెండెంట్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్‌కు సమాచారం అందించారు. వెంటనే ఆమెకు చికిత్స అందిస్తున్నారు. ఇంజెక్షన్ వల్ల పరిస్థితి విషమించుతుండటంతో మెరుగైన వైద్యం కోసం నిమ్స్‌కు తరలిస్తున్నారు. ఈ ఘటనపై విద్యార్థిని తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన ప్రీతి కాకతీయ మెడికల్ కళాశాలలోని అనస్తీషియా విభాగంలో డాక్టర్ ధరావత్ ప్రీతి పీజీ మొదటి సంవత్సరం చదువుతున్నది. అదే కళాశాలలో పీజీ తృతీయ సంవత్సరం చదువుతున్న సైఫ్ అనే వైద్యుడు డాక్టర్ ప్రీతిని మానసికంగా వేధిస్తున్నట్టు కళాశాల ప్రిన్సి పాల్, డాక్టర్ మోహన్ దాస్‌కి ఫిర్యాదు చేసినా పట్టించు కోలేదు. దాంతో ఆమె తల్లిదండ్రులు మట్టెవాడ సీఐ రమేష్‌కు అప్పట్లో ఫిర్యాదు చేయగా సీఐ కేఎంసీ ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకువెళ్లారు. రెండు రోజుల కిందట కళాశాల ప్రిన్సి పాల్ అనస్తీషియా హెచ్ఓడీ డాక్టర్ నాగార్జునతో కలిసి విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. అయినా వేధింపులు తగ్గక పోవడంతో ఆమె మానసిక వేదనకు గురై ఆత్మహత్యా యత్నం చేసినట్టు తల్లిదండ్రులు తెలిపారు. కాగా, ప్రీతి పరిస్థితి విషమించడంతో హైదరా బాద్‌లోని నిమ్స్‌కు తరలించినట్టు ఎంజీఎం సూపరింటెం డెంట్ తెలిపారు. పాయిజన్ ఇంజెక్షన్ వల్ల మల్టీ ఆర్గాన్స్ దెబ్బతిన్నట్టు తెలుస్తోందని, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతోందని తెలిపారు.

వరంగల్‌లో ర్యాగింగ్‌కు పాల్పడిన వారిని అరెస్టు చేయాలి

- నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీ (కేఎంసీ)లో జూనియర్ విద్యార్థినిపై ర్యాగింగ్‌కు పాల్పడ్డ సీనియర్లను ర్యాగింగ్ నిరోధక చట్ట ప్రకారం వెంటనే అరెస్ట్ చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

ఈ మేరకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి నాగరాజు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేఎంసీలో పీజీ మొదటి సంవత్సరం చదువుతున్న ప్రీతి అనే విద్యార్థినిని వేధింపులకు గురి చేస్తూ సీనియర్ విద్యార్థి తీవ్రమైన చిత్రహింసలకు పాల్పడ్డారని తెలిపారు. తీవ్ర మనస్థాపానికి గురైన ఆ జూనియర్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం చేసిందని గుర్తు చేశారు. ఇలాంటి చర్యలకు సీనియర్ విద్యార్థులు పదే పదే పాల్పడుతున్నా కనీసం ప్రిన్సిపాల్ ర్యాగింగ్ చట్టాలపై అవగాహన కల్పించలేదని విమర్శించారు. ర్యాగింగ్‌కు పాల్పడే విద్యార్థులను హెచ్చరించే ప్రయత్నం కూడా చేయలేదని పేర్కొన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిం చిన ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో వరుసగా ర్యాగింగ్ ఘట నలు పెరిగిపోతున్నా యని తెలిపారు. వరుసగా ఇది రాష్ట్రంలో మూడో ఘటన అని వివరించారు. ర్యాగింగ్ రక్కసిని ఎదుర్కొనేందుకు పక్కాగా చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని విద్యాసంస్థల్లో విద్యార్థి సంఘా లను భాగస్వాములను చేసి సదస్సులు నిర్వహించాలనీ, విద్యార్థులకు అవగాహన కల్పించాలని కోరారు. ఇలాంటి ఘటనలు జరగకుండా ఉండాలంటే విద్యాసంస్థల్లో విద్యార్థి సంఘ ఎన్నికలను నిర్వహించాలని సూచించారు.

దశలవారీగా చిల్కానగర్ డివిజన్ అభివృద్ధి : బన్నాల



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్లోని వెంకటేశ్వర కాలనీలో నూతనంగా ఏర్పాటుచేసిన ఎలక్ట్రికల్ పోల్స్‌కి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ ఏఈ డి.శ్రీనివాస్‌తో వెంకటేశ్వర కాలనీలో పర్యటించి నూతనంగా ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ పోల్స్‌కి వైర్లు ఏర్పాటు చేయాలని కోరారు. వెంటనే స్పందించిన ఏఈ డి.శ్రీనివాస్ సంబంధిత అధికారులతో దూరవాణిలో మాట్లాడి వెంటనే నూతనంగా ఏర్పాటు చేసిన పోల్స్‌కి వైర్లు ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏదుల కొండల్ రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి కోకుండా జగన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కృష్ణ నాయక్, శ్యామ్, ఎలక్ట్రికల్ లైన్‌మెన్ సారయ్య, బాల్‌రాజు మొదలగు వారు పాల్గొన్నారు.

పీఆర్టీయూటీఎస్ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డి తరపున నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పిస్తున్న హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు బి.మధుసూదన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి టి.తిరుపతిరెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కె.గోవర్ధన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎస్. మహేందర్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు వై.రామేశ్వర్ గౌడ్.
-నవతెలంగాణ,సిటీబ్యూరో



మరోసారి రెచ్చిపోయిన వీధికుక్కలు

- వీధికుక్కల దాడిలో బాలుడికి గాయాలు





నవతెలంగాణ-ఎల్బీనగర్

ఆడుకుంటున్న బాలుడిపై కుక్కలు దాడి చేయడంతో అతను గాయపడ్డాడు. కొత్తపేట డివిజన్ మారుతి నగర్‌లో మంగళవారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మారుతి నగర్ రోడ్ నెంబర్ 18లో పరిమళ క్లాసికల్ వాచ్‌మెన్‌గా పనిచేసే బాలు నాలుగేండ్ల కొడుకు రిషి ఆడుకుంటుండగా నాలుగు వీధి కుక్కలు వచ్చి అతనిపై దాడి చేశాయి. పరిస్థితిని గమనించిన తల్లిదండ్రులు వెంటనే బెదిరించడంతో శునకాలు పారిపోయాయి. గాయాలపాలైన బాలుడిని కొత్తపేటలోని ఓమ్ని ఆస్పత్రికి తరలించారు.

'కష్టపడి కుక్కలను పట్టుకొని అరగంటలోనే వదిలేశారు'

ఈ సంఘటనకు సంబంధించి కుటుంబసభ్యులు అధికారులకు ఫిర్యాదు చేయగా బుధవారం కుక్కలు పట్టుకునేందుకు వచ్చినవారు రెండు కుక్కలను పట్టుకున్నారు. అయితే జంతు ప్రేమికులమంటూ కొందరు వారికి డబ్బులు ఇవ్వడంతో ఆ రెండు కుక్కలను పక్క గల్లీలో వదిలేసి చేతులు దులుపుకున్నారని బాధితుడి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. వారు మాట్లాడుతూ.. కుక్కల దాడి జరిగినప్పుడు మేము వెంటనే అప్రమత్తం కావడంతో పెను ప్రమాదం నుంచి మా కొడుకుని కాపాడుకోగలిగామని, మరేమైనా జరిగుంటే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. స్థానికంగా ఉన్న కొందరు ఇంట్లో పాచిపోయిన ఆహార పదార్థాలను వేయడంతో ఈ ప్రాంతంలో డజనులకొద్దీ కుక్కలు సంచరిస్తున్నాయన్నారు. మంగళవారం అధికారులకు ఫిర్యాదు చేస్తే బుధవారం వచ్చిన కుక్కలు పట్టుకునే సిబ్బంది తమ వద్ద ఫిర్యాదు కూడా తీసుకున్నారని, కొద్దిసేపటికి పట్టుకున్న కుక్కలను వదిలివేయడం ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పరిస్థితి ఇలా తమ కాలనీలో కొందరు కావాలని ఆహార పదార్థాలు వేసి కుక్కలు గుంపులుగా చేరడానికి కారణం అవుతున్నారని తెలిపారు. తమ కొడుకుపై కుక్కలు దాడి చేయడానికి ఆరు నెలల ముందు నుంచే ఆహార పదార్థాలు పెట్టవద్దని ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకుండ ఆహారం కుక్కలకు పెడుతున్నారని, దీంతో గుంపులుగా చేరిన కుక్కలు తమ కొడుకుపై దాడికి పాల్పడ్డాయని అన్నారు. ఆహారం పెట్టే వారిని ప్రశ్నిస్తే తమపై దాడికి ప్రయత్నించారని ఆవేదన వ్యక్తం చేశారు. కుక్కలపై ఉన్న ప్రేమ మనుషులపై లేదా అని.. ఇదేం నాగరికమని వారు విలపించారు. అధికారులు కూడా నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో తిరగడంలేదని, సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరించడం వల్లే ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు. బయటకు వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ విషయంపై ప్రత్యేక దృష్టిసారించి భవిష్యత్తులో కుక్కల దాడులు జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

జటాయువు ఫారెస్ట్ పార్కులో విషాదం

జింక పిల్లపై వీధి కుక్కల దాడి

తీవ్రంగా గాయపడిన జింక మృతి

ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు

నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జటాయువు ఫారెస్ట్‌లో దారుణం చోటుచేసుకుంది. జటాయువు పార్కులో సంచరిస్తున్న ఓ జింకపిల్లపై వీధికుక్కలు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన జింక మృతి చెందింది. అసలు వీధి కుక్కలు జటాయువు ఫారెస్ట్‌లోకి ప్రవేశించడం వెనుక ఫారెస్ట్ అధికారుల డొల్లతనం స్పష్టంగా కనిపిస్తుంది. సాయిప్రియా కాలనీ కొన్ని సంవత్సరాలుగా ప్రహరీ నిర్మాణ మరమ్మతులు చేపట్టకపోవడమే ఈ ఘటన చోటుచేసుకుంది. ఇదిలా ఉండగా కుందేళ్ళ వేటగాళ్ళు ఆ మార్గం ద్వారా జటాయువులోకి గుట్టుచప్పుడు కాకుండా ప్రవేశించి అందినకాడికి దోచుకుంటున్నారు. గతంలో కూడ వేటగాళ్ళు అక్కడ వేసిన వలలను వాకర్స్ తొలగించి ఫారెస్ట్ అధికారుల దృష్టికి తీసుకవెళ్లడం జరిగింది... తాజాగా జింక పిల్లను వీధి కుక్కలు దాడి చేసి చంపడం పట్ల వాకర్స్, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



అటూ ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యం, మరోవైపు వీధి కుక్కలను నివారించడంలో విఫలం కావడంపై అధికార యాంత్రంగంపై పలువురు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. జింక మృతికి కారణమయిన ఫారెస్ట్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జంతు ప్రేమికులు డిమాండ్ చేస్తున్నారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- జల్‌పల్లి మున్సిపాల్టీలో బీజేపీకి భారీ షాక్



నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న శ్రీరామ కాలనీకి చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ఎస్.ఎస్.కె ఖత్రి సంఘం కుటుంబ సభ్యులు కౌన్సిలర్స్ కె.లక్ష్మీనారాయణ, పల్లపు శంకర్ ఆధ్వర్యంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎస్ఎస్‌కె ఖత్రి సంఘం కుటుంబ సభ్యుల రాకను మంత్రి సబితా ఇంద్రారెడ్డి సాదరంగా స్వాగతిస్తూ బీఆర్ఎస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసి వారి ఆర్థికాభివృద్ధికి కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. పార్టీలో చేరిన ఎస్ఎస్‌కె ఖత్రి సంఘం కుటుంబ సభ్యులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పేద ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై ఎంతో మంది పార్టీలో చేరుతున్నారని తెలిపారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి జల్‌పల్లి మున్సిపల్ అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయించారని, దీనితో ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అరెస్టులు, దాడులతో ఉద్యమాన్ని ఆపలేరు

- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి
- ప్రభుత్వ వైఖరికి నిరసనగా సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీ నాయకులపై పోలీస్ అరెస్టులు, దాడులతో అణిచివేయటానికి ప్రయత్నం చేయటం అప్రజాస్వామికమని, ప్రభుత్వ వైఖరికి నిరసనగా సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేయటం జరిగిందని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం వరంగల్ జిల్లాలో యూత్ కాంగ్రెస్ కార్యకర్త తోట పవన్‌పై జరిగిన దాడికి నిరసనగా మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పార్టీ అధ్యక్షులు పెద్దబావి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసిన అనంతరం డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకే ప్రతిపక్ష పార్టీల నాయకులను, కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తు వారిపై దాడికి పాల్పడిన వారు ఎంతటి వారైన పోలీసులు చర్యలు తీసుకోవాలని డిమండ్ చేశారు. అధికార పార్టీ వరంగల్ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ అనుచరులు కాంగ్రెస్ పార్టీ నాయకులపై చేసిన దాడికి ఎమ్మెల్యే బాధ్యత వహించి పదవికి రాజీనామా చేయాలని, పోలీసులు దాడి చేసిన ఆయన అనుచరులపై కఠిన చర్యలు తీసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి,రాళ్లగూడెం సంతోష శ్రీనివాస్ రెడ్డి, బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, కార్పొరేషన్ పార్టీ అధ్యక్షుడు పెద్దబావి వెంకట్ రెడ్డి,సీనియర్ నాయకులు నవారు మల్లారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేంద్రర్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు అమృత నాయుడు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్ యాదవ్, ఎన్ఎస్‌యుఐ ప్రధాన కార్యదర్శి రంజిత్, నాయకులు బంగారి అశోక్, గోరిగే శ్రీశైలం, పుట్టగాళ్ల జగన్, టిల్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో ధర్నా



విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్ 82

నవతెలంగాణ-సరూర్‌నగర్

విద్యుత్ ఉద్యోగులకు, ఆర్టిజన్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ సరూర్‌నగర్‌లోని హుడా కాంప్లెక్స్‌లో గల విద్యుత్ కార్యాలయం ముందు తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్ 82 ఆధ్వర్యంలో ధర్నానిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ కార్మికుల 29 డిమాండ్లు వాటి పరిష్కారం, పీఆర్సీని వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టిజన్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, శ్రీకాంత్ రెడ్డి, పెద్దులు, శివారెడ్డి, రాజు, ప్రవీణ్, హరీశ్వర్ రెడ్డి, మహేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ రాష్ట్ర సభ పోస్టరు ఆవిష్కరణ



నవతెలంగాణ-సంతోష్‌నగర్

తెలంగాణ గిరిజన సంఘం హైదరాబాద్ సబ్ కమిటీ ఆధ్వర్యంలో ఐ.ఎస్ సదన్ డివిజన్‌లోని గ్రీన్ పార్క్ కాలనీ, రోడ్ నెంబర్ 1లో మార్చి 1న చలో మిర్యాలగూడ రాష్ట్ర మహాసభలు పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గిరిజన సంఘం హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి ఎం.బాలు నాయక్ మాట్లాడుతూ.. గత మూడు సంవత్సరాలుగా రాష్ట్రంలో జరుగుతున్న సమస్యలపై సమీక్షించుకొని భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలపై, గిరిజన సమస్యలపైన అనేక తీర్మానాలు చేసి కార్యక్రమాలు రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ బహిరంగ సభకు మాజీ ఎంపీ బృందాకారత్, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మాజీ నల్లగొండ ఎమ్మెల్సీ సీతారాములు హాజరై దేశంలో జరుగుతున్న సమస్యలు, పేదలకు డబుల్ బెడ్ రూమ్ తదితర అంశాలపై ఈ బహిరంగ సభలో మాట్లాడడం జరుగుతుందని బాలునాయక్ తెలిపారు. కావున ఈ బహిరంగ సభను జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా సహకార్యదర్శి ఆర్.శేఖర్ నాయక్, స్థానిక వి.జయపాల్, చిన్న నాయక్, కొర్ర రవి, బాణావత్ శ్రీను నాయక్, తెలంగాణ రాష్ట్ర మీడియా ఇన్‌చార్జి సింగ్ పాల్గొన్నారు.

విద్యుత్ అర్టిజన్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

- తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్ 82 రాష్ట్ర నాయకుడు సీహెచ్ వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-ఉప్పల్

విద్యుత్ అర్టిజన్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ ఎచ్ 82 రాష్ట్ర నాయకుడు సిహెచ్ వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ ఎచ్ 82 ఆధ్వర్యంలో హబ్సిగూడ ఎస్సీ కార్యాలయం ముందు మధ్యాన్న భోజన విరామ సమయంలో అర్టిజన్ ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అర్టిజన్ కార్మికులకు అన్యాయం చేస్తున్నారన్నారు. వీరికి విద్యుత్ ఉద్యోగులకు ప్రకటించవలసిన పీఆర్సీ జ్యాపం వహిస్తూ 2017లో విలీన ప్రక్రియ జరిగి నేటికి 5 సంవత్సరాలు పూర్తయిన కన్వర్షన్ జూనియర్ లైన్ మెన్‌గా ఇవ్వడం లేదన్నారు. ప్రత్యేక పే తీసి బేసిక్ కలపడం లేదని వాపోయారు. స్టాడింగ్ రూల్స్‌ను రద్దు చేసి ఏపిఎస్ఈబి రూల్స్ ఇవాల్సి ఉండగా ఎందుకు అమలు చేయడం లేదన్నారు. ఒకే సంస్థలో ఒకే రూల్ ఉండాలని నిబంధనలపై యాజమాన్యం ఎందుకు స్పందించడం లేదని మండిపడ్డారు. పై సమస్యలపై యాజమాన్యం స్పందిచక పోతే పెద్ద ఎత్తున్న ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సిహెచ్ వెంకట్ రెడ్డి. కొత్త బబు,రంగుల జానయ్య, సర్కిల్ అధ్యక్షుడు బి సిద్దులు, రొండ్ల ఉపేందర్. బి.శ్రీనివాస్, పి.మోహన్‌రావు, తుప్పతి శ్రీనివాస్. ఆ రవి.నరెష్. బాలరాజ్, అంజనేయులు, విజయ్‌కుమార్, సరిత, సంగీత, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం : సామ రంగారెడ్డి



నవతెలంగాణ -ఎల్బీనగర్

ఎల్బీనగర్‌లో ప్రజా గోస బీజేపీ భరోసా కార్యక్రమాన్ని గడ్డిఅన్నారం డివిజన్ కోదండరామ్‌నగర్‌లో మంగళవారం నిర్వహించారు. చత్రపతి శివాజీ శక్తి కేంద్ర కార్నర్ మీటింగ్ లో ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు సామ రంగారెడ్డి, గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి, అందుల రామరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందిపడుతున్నారని, వారికి భరోసా కల్పించడం కోసం బీజేపీ ప్రయత్నం చేస్తుంది అన్నారు. సరూర్‌నగర్ చెరువులో మురికి నీరు వచ్చి చేరడంతో దుర్వాసన వేదజల్లుతుంది అన్నారు. దోమల బెడదతో కోదండరాం నగర్ కాలనీవాసులు తీవ్రంగా ఇబ్బందికి గురిఅవుతున్నారని తెలిపారు. ప్రజలు తీసుకొచ్చిన సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కారం చేస్తామని కాలనీవాసులకి హామీ ఇవ్వడం జరిగింది. రాబోయే రోజుల్లో శక్తి కేంద్రాల వారీగా మేనిఫెస్టో తాయారు చేసి ప్రజా సమస్యలు పరిష్కరిచేందుకు కృషి చేస్తాము అన్నారు. ఎల్బీనగర్‌లో బీజేపీ విజయం సాధిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జయ ప్రకాష్, నీల ఆనంద్ కుమార్, లక్ష్మీప్రసాద్, బూత్ అధ్యక్షులు బొమ్మ రాజు, సందీప్, హరీష్, సంతోష్, సందీప్, కళావతి పాల్గొన్నారు.

డ్రయినేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతా


డిబినగర్ అధ్యక్షులు రమేష్ రెడ్డి



నవతెలంగాణ-సంతోష్‌నగర్

దుర్గాభవాని నగర్ పరిధిలోని నెలకొన్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతానని కాలనీలో నెలకొన్న డ్రైనేజీ మరమ్మతులను చేపట్టారు. పారిశుధ్య కార్మికులతో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కాలనీ ఉపాధ్యక్షులు ఎ.వెంకట్ స్థానిక నాయకులతో కలిసి పరిశీలిస్తూ మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రమేష్ రెడ్డి మాట్లాడుతూ.. కాలనీలో నెలకొన్న సమస్య వల్ల తలెత్తిన సమస్యను స్థానికుల విజ్ఞప్తి మేరకు పరిశీలించి హెచ్ఎండబ్ల్యుఎస్ ఎస్‌బి ఎయిర్ టెక్ మిషన్ ద్వారా పరిష్కరించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో పునరావృతం కాకుండా చర్యలు తీసుకునే విధంగా ప్రతివాడలో మురుగునీరు మరమ్మతులు చేస్తూ డ్రైనేజీ ప్రవాహాన్ని క్షుణ్ణంగా పరిశీలించి సమగ్రంగా తీసుకోవలసిన చర్యలపై అధికారులకు చర్చించడం జరిగిందన్నారు. నిరంతరం పర్యవేక్షణతో త్వరితగతిన పనులు పూర్తి చేసి, 1991-92లో మొదటిసారిగా వేసిన డ్రైనేజీ పూర్తిగా దెబ్బతింది, సమస్య పరిష్కారానికి 100 ఫీట్ పొడవున కొత్త డ్రైనేజీ వ్యవస్థకు కలపాని సమస్యకు పరిష్కారం చూపిస్తామని రమేష్ రెడ్డి తెలిపారు. కాలనీలలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తానని, డ్రైనేజీ, రోడ్డు, మంచినీరు, విద్యుత్ దీపాలు, వంటి అన్ని రకాల మౌలిక వసతులు కల్పనకు పెద్దపీట వేస్తామన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూస్తామని ఆయన చెప్పారు. డిబి నగర్ కాలనీ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూనని, మెరుగైన ప్రజా జీవనాన్ని అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానని, కాలనీని ఆదర్శవంతమైన డిబి నగర్‌గా తీర్చిదిద్దుతానని అధ్యక్షులు పునరుద్ఘాటించారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నాయకులు సీనియర్ నాయకులు వెంకటయ్య తెలంగాణ రాష్ట్ర మీడియా ఇన్చార్జి సింగ్ అభిమానులు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

మారుబోనంతో ముగిసిన గరిగుట్ట పెద్దమ్మ తల్లి జాతర



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం పరిధిలో ఉన్న జల్‌పల్లి మున్సిపాలిటీలోని మాదన్నగూడ గరిగుట్ట పెద్దమ్మతల్లి జాతర ఉత్సవాలు బుధవారం మారుబోనంతో ముగిశాయి. ఈనెల 11 నుంచి 13 వరకు అంగరంగ వైభవంగా జరిగిన గరిగుట్ట జాతర కల్యాణ మహోత్సవాలు ఘనంగా జరిగిన విషయం విదితమే. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త కరన్‌కోట్ విఠల్‌బాబా, మాజీ ఎంపీటీసీ దూడల శ్రీనివాస్‌గౌడ్‌లు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి మారుబోనం సమర్పించారు.

కామినేని బాధితులకు అండగా జనసేన పార్టీ లీగల్‌సెల్

నవతెలంగాణ-నాగోల్

నాగోల్ డివిజన్ బండ్లగూడ చెందిన రవీందర్ ఈనెల 16న ఎల్బీనగర్‌లోని కామినేని ఆసుపత్రికి హెర్నియా సర్జరీ కోసం వెళ్లి ఆసుపత్రిలో చేరారు. దీంతో సర్జరీ సమయంలో వైద్యం వికటించి రవీందర్ మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ సంఘటన తెలిసిన జనసేన పార్టీ ఎల్బీనగర్ కోఆర్డినేటర్ మరియు న్యాయవాది పొన్నూరు శిరీష స్పందించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించడమే కాకుండా చట్టరీత్యా న్యాయపోరాటానికి తనతో పాటు జనసైనికులు కూడా తోడుంటారని బాధ్యత కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఇచ్చిన ప్రకారం తెలంగాణ హైకోర్టులో బాధిత కుటుంబ సభ్యుల తరపున లీగల్ సెల్ వెంకటసాయి కృష్ణతో కలిసి రిట్ పిటిషన్ వేసినట్లు శిరీష తెలిపారు. పిటిషన్‌కు వెంటనే స్పందించిన హైకోర్టు జడ్జి జరిగిన సంఘటనపై విచారణ చేసి మార్చి 7వ తేదీ వరకు కోర్టుకు నివేదికను సమర్పించాలని హోం సెక్రటరీ, తెలంగాణ రాష్ట్ర డీజీపీ, రాచకొండ పోలీస్ కమిషనర్ మరియు ఎల్బీనగర్ ఎస్‌హెచ్‌ఓకు జారీ చేసినట్లు ఆమె వివరించారు. అంతేకాకుండా ఎల్బీనగర్ కామినేని ఆసుపత్రి చైర్మన్ మరియు మృతి చెందిన రవీందర్ కు వైద్యం చేసిన డాక్టర్ కృష్ణ చౌదరిని మార్చి ఏడవ తేదీన కోర్టుకు హాజరు కావాలని హైకోర్టు షోకాస్ నోటీసులు జారీ చేసినట్లు న్యాయవాది సాయి శిరీష తెలిపారు. రవీందర్ పోస్టుమార్టం నివేదికను మిలటరీ హాస్పిటల్‌కు అందిస్తూ సీబీఐకి అప్పచెప్పాలని రిట్ పిటిషన్ పేర్కొన్నట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులతో పాటు బాధిత కుటుంబ సభ్యులు జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సంత్ సేవాలాల్ స్ఫూర్తితో ముందుకు సాగుదాం

- బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జ్ మర్రి రాజశేఖర్ రెడ్డి



నవతెలంగాణ-బోడుప్పల్

బంజారాల ఆత్మగౌరవం కోసం అహర్నిశలు శ్రమించిన సంతగ సేవాలాల్ మనందరం ముందుకు సాగాలని బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంటు ఇన్‌చార్జ్ మర్రి రాజశేఖరరెడ్డి అన్నారు. బుధవారం మేడిపల్లి బంజారా సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ 284వ జయంతి ఉత్సవాలు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంటు ఇన్‌చార్జ్ మర్రి రాజశేఖరరెడ్డి, గొర్రెల, మేకల అభివృద్ధి సమాఖ్య చైర్మెన్ దూదిమెట్ల బాల్‌రాజ్ యాదవ్‌లు మాట్లాడుతూ...శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి సందర్భంగా బంజారా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్ర ప్రభుత్వం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని తాండాలను గ్రామ పంచాయితీలుగా మార్చి.. 'మా తాండాలో మా రాజ్యం' అనే గిరిజనుల చిరకాల ప్రజాస్వామిక ఆకాంక్షను నెరవేర్చి, గ్రామ పరిపాలనలో వారిని భాగస్వాములను చేశారని, అంతేకాకుండా ప్రతి తాండాలో నూతన గ్రామ పంచాయితీ ఒక్కో భవన నిర్మాణానికి 20లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. ఈ దిశగా గిరిజన సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని మంత్రి స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ గిరిజన బిడ్డల ఉన్నతి కోసం ఉద్యోగ, ఉపాధి, విద్య క్రీడలు తదితర రంగాల్లో అనేక కార్యక్రమాలను అమలు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో గిరిజన విద్యార్థులు దేశానికి కీర్తి తెచ్చే దిశగా ఎదగడం సంతోషకరమన్నారు. గిరిజన విద్యార్థుల ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం 10% రిజర్వేషన్ పెంచిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ దర్గా దయాకర్ రెడ్డి, మల్లారెడ్డి వైద్యకళాశాల డైరెక్టర్ డాక్టర్ ప్రీతిరెడ్డి, మేడిపల్లి సీఐ గోవర్ధనగిరి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, డాక్టర్ రాజేష్ నాయక్, మణిరాం నాయక్, దేవిసింగ్ నాయక్, శ్రీను నాయక్, రమేష్ రాథోడ్, శంకర్ నాయక్, రెడ్యా నాయక్, మచ్చ నాయక్, సురేష్ నాయక్, విఠల్ నాయక్, సోమాని నాయక్, పీర్జాదిగూడ నగర బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పాశం రాజు యాదవ్, బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశగోని శ్రీనివాస్, నాయకులు చింతల నర్సింహ్మా రెడ్డి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీకి మూడు నామినేషన్లు

నవతెలంగాణ-సిటీబ్యూరో

మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ నియోజకవర్గ స్థానానికి నామినేషన్లు కొనసాగుతున్నాయి. బుధవారం ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. లింగిడి వెంకటేశ్వర్లు, ఎస్.విజయ్ కుమార్, కాంటే సాయన్న తమ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి ప్రియాంక అలాకు అందజేశారు. మరో ఐదుగురు గాలిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, గుర్రం చెన్నకేశవరెడ్డి, ఏ.వినయ్ బాబు, దేవన్నగారి మల్లారెడ్డి, కాటేపల్లి జనార్దన్ రెడ్డి మరో సెట్ నామినేషన్లను దాఖలు చేశారు. బుధవారం నామినేషన్లు దాఖలు చేసిన 8 మందిలో 13 సెట్ల నామినేషన్లు వేశారు. నేటికి 18 మంది అభ్యర్థులు 39 సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. హైదరాబాద్ లోకల్ అథార్టీఎన్నికకు బుధవారం ఎలాంటి నామినేషన్లు దాఖలు కాలేదని రిటర్నింగ్ అధికారి ప్రియాంక అలా తెలిపారు.

స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ-మల్కాజిగిరి



డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్కాజిగిరి, బలరాంనగర్‌లో బుధవారం కార్పొరేటర్ శ్రావణ్ వివిధ సమస్యలను పరిష్కరించాలని అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డ్రయినేజీ, వాటర్ ప్రెషర్ తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని హెచ్‌ఎండబ్ల్యూఎస్ ఎస్ బీ అధికారులను కోరారు. డివిజన్‌లో సమస్యలను పరిష్కరించడంలో ఆలస్యం వల్ల స్థానిక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్‌బీ మేనేజర్ వేణు గోపాల్, తేజ, రమేష్, సునీల్, శ్రీకాంత్, అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగును సద్వినియోగించుకోవాలి

ఉద్యోగులు, సిబ్బంది పరీక్షలు చేయించుకోవాలి

జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్

కలెక్టరేట్‌లో 'కంటివెలుగు' కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్



కంటివెలుగు కార్యక్రమాన్ని 18 ఏండ్లు నిండిన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కంటివెలుగు కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. కంటికి ఇబ్బందులు ఉన్న ప్రజలకు కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకుంటే అవసరమైన వారికి అప్పుడే కండ్ల అద్దాలు అందిస్తారని తెలిపారు. మరికొందరికి అవసరమైన కండ్ల అద్దాలను తెప్పించి ఇస్తామన్నారు. జిల్లాలో కంటివెలుగు కార్యక్రమం ఎంతో బాగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు పరీక్ష కేంద్రంలో జిల్లా స్థాయి అధికారులతోపాటు ఆయా శాఖల ఉద్యోగులు కంటి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కంటి పరీక్షల్లో అవసరమైన వారికి కండ్ల అద్దాలు, మందులు, ఐ డ్రాప్స్ కూడా ఉచితంగా అందచేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వ సహకారం



మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్

చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ సహకారం ఎప్పటికీ ఉంటుందని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం నగరంలోని ప్రముఖ సాంస్కృతిక కళా సంస్థ ఆకృతి నిర్వహణలో వెస్ట్ మారేడ్‌పల్లిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రముఖ సినీ దర్శకుడు కె.విశ్వనాథ్ 93వ జయంతి సందర్భంగా సప్త పది చిత్ర కథానాయిక సబితను మంత్రి శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కె.విశ్వనాథ్ తెలుగు చలచిత్ర దశ దిశలను మహోన్నత శిఖరాలకు చేర్చిన మహనీయుడు అన్నారు. ఎందరో కళాకారులు విశ్వనాథ్ చిత్రంలో ఒక్కసారైనా నటించాలని కలలు కంటారన్నారు. ఒక్క చిత్రంలో నటించిన సప్త పది సబితకు.. ఆయనతో పని చేసిన మధుర స్మృతులు ఎల్లకాలం గుర్తుండి పోతాయన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన తెలంగాణ చలన చిత్ర అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ కూర్మాచలం మాట్లాడుతూ స్వతహాగా మంచి నర్తకి అయిన సబిత సప్తపది చిత్రంలో తమ సహజ నటనను ప్రదర్శించారు అన్నారు. శంకరా భరణం, సప్తపది చిత్రాల తర్వాత సంప్రదాయ కలలైన నృత్యం, సంగీతాలను కళాకారులు తమ వృత్తిగా స్వీకరించి ముందుకు వెళుతున్నారని చెప్పారు. సభకు ఆకృతి సుధాకర్ స్వాగతం పలికారు.

పోస్ట్ కోవిడ్ తర్వాత పెరుగుతున్న హిప్ సమస్యలు



నవతెలంగాణ-బేగంపేట్

కోవిడ్-19 ఇన్ఫెక్షన్ నుంచి కోలుకున్న చాలా మంది రోగులు తుంటి (హిప్) సంబంధ సమస్యలతో బాధపడుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. ప్రస్తుతం కోవిడ్ తర్వాత దీర్ఘకాలికంగా ఈ సమస్యలు పెరుగుతుండం ఆందోళన కలిగిస్తోన్న అంశం. ఈ రోగులలో ఏవీఎన్ అనేది కోవిడ్ లేదా కోవిడ్ ఇన్ఫెక్షన్ చికిత్స సమయంలో స్టెరాయిడ్ల ఉపయోగించడం వల్ల ఈ సమస్యలు పెరుతున్నట్టుగా చెప్పవచ్చు. కోవిడ్ 19 ఇన్ఫెక్షన్ నుంచి కోలుకున్న 6-9 నెలల తర్వాత లక్షణాలు తరచుగా కనిపిసాయి. 40-50 శాతం మందిలో ఈ సమస్యలు తలెత్తుతున్నట్టు సర్వేలు చెబుతున్నాయి. ఇందులో తుంటి కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉంది. ఇలాంటి పరిస్థితులను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్సను అందించడం చాలా అవసరం. ఈ విషయాలపై అవగాహన కల్పించేందుకు కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్స్, సికింద్రాబాద్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్స్, చీఫ్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ ఏ.వి.గురువారెడ్డి తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రారంభ రోగ నిర్ధారణ కీలకమైనదిగా పరిగణించచ్చు. అవాస్కులర్ నెక్రోసిస్ అనేది ఎముకలను బలహీనపరిచే పరిస్థితి. ఈ పరిస్థితుల్లో తొడ తుంటి భాగంలో ఎముకలకు రక్త సరఫరాకు అంతరాయం కలిగిస్తుంది. ఈ పరిస్థితులు క్రమేనా నెక్రోసిస్‌కు దారి తీస్తుంది. కార్టికోస్టెరాయిడ్, ఆల్కహాల్ ఎక్స్పోజర్, ఆటో ఇమ్యూన్ వ్యాధులు, సికిల్ సెల్ వ్యాధి, హెచ్‌ఐవీ వంటి సమస్యలు ప్రధాననగా చెప్పవచ్చు. చాలా సందర్భాల్లో ఇడియోపతిక్ (కారణం తెలియదు). వైద్యపరంగా వారు హిప్ జాయింట్లో నొప్పి, నడవడంలో ఇబ్బంది, - అవయవ వెలుపల, అంతర్గతంగా ఇబ్బందుల గురించి ఫిర్యాదు చేస్తారు. తుంటి ఏవీఎన్ సాధారణ ఎక్స్‌రే ఎంఆర్ఐలతో నిర్ధారణ చేయవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో చికిత్స ఎంపిక చాలా ముఖ్యమైనది. వీటిలో ఎన్ఎస్ఏఐడీలు, బిస్ఫాట్స్, వీడియోథెరపీ, లైఫ్ స్టైల్ సవరణలు, శస్త్రచికిత్సాలు, కోర్ డికంప్రెషన్, బోన్ మ్యారో ఇంజెక్షన్లు, పీఆర్పీ చెరపీ, హిప్ చుట్టూ ఆస్టియోటోమీలు, హిప్ రీప్లేస్మెంట్ వంటి జాయింట్ రీప్లేస్మెంట్ సర్జరీలు ఉన్నాయి. అడ్వాన్స్ స్టేజిలో హిప్ రీప్లేస్మెంట్ వల్ల తిరిగి సాధారణ జీవితం గడిపేందుకు అవకాశం ఉంటుంది. కార్యక్రమంలో కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ రీజినల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సౌరబ్ గుప్తా, కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ ఆదర్శ్ అన్నపరెడ్డి, రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ కుషాల్ మాట్లాడారు. ఇటీవల హిప్ రీప్లేస్మెంట్ చేయించుకుని సాధారణ జీవితం గడుపుతున్న వారు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

పవన్‌కు వైఎస్ షర్మిల పరామర్శ

నవతెలంగాణ-కంటోన్మెంట్



బీఆర్ఎస్ నాయకుల దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న కాంగ్రెస్ యూత్ నాయకుడు పవన్‌ను వైఎస్సాఆర్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పరామర్శించారు. బుధవారం రెజిమెంటల్ బజార్‌లోని అపోలో హాస్పిటల్‌కు వెళ్లి షర్మిల పవన్‌ను పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులు దాడులు తప్ప పరిపాలన చేయడం చేతకాదన్నారు. వైఎస్సార్‌టీపీ నాయకులు, ఇతర పార్టీల నాయకులపై దాడి చేయడం సరికాదన్నారు. పవన్‌పై దాడికి పాల్పడిన బీఆర్ఎస్ నాయకులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఇది రాష్ట్ర ప్రభుత్వం దిగజారుడు తనానికి సిగ్గుచేటన్నారు. హిజ్రాల మనోభావాలు దెబ్బతింటే బహిరంగంగా భేషరతుగా క్షమాపణలు చెబుతా అన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం హిజ్రాలకు చేసిందేమీ లేదన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత హిజ్రాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పారు. ఎమ్మెల్యే శంకర్ నాయక్ తనపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు స్పందించి, హిజ్రా అనే పదం వాడాను అని చెప్పారనీ, హిజ్రాలకు బాధ కలిగించడం తన ఉద్దేశం కాదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కంటోన్మెంట్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ఎం.రవికుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాల, బాలికలు దేశభక్తి, క్రమశిక్షణను పెంపొందించుకోవాలి

తెలంగాణ స్కౌట్ అండ్ గైడ్స్ కమిషనర్ దుబ్బాక అశోక్

నవతెలంగాణ-మల్కాజిగిరి



బాల, బాలికలు దేశభక్తి, క్రమశిక్షణను పెంపొందించుకోవాలని స్కౌట్స్ అండ్ గైడ్స్ కమిషనర్ దుబ్బాక అశోక్ విద్యార్థులకు సూచించారు. బుధవారం మల్కాజిగిరిలోని రాష్ట్ర కార్యాలయంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకుడు సర్ రాబర్ట్ స్టీఫెన్ సన్ స్మిత్ బడెన్ పావేల్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల బాలికల్లో దేశభక్తిని, క్రమశిక్షణను పెంపొందించి వారిని సమాజ సేవకులుగా తీర్చి దిద్దాడానికి ప్రారంభించబడిన ఉద్యమం స్కౌట్స్ అండ్ గైడ్స్ అన్నారు. ఈ ప్రోగ్రాంలో బాలుర బృందాలను స్కౌట్స్ అనీ, బాలికల బృందాలను గైడ్స్ అని అంటారని వివరించారు. ఈ ఉద్యమం రాబర్ట్ బడే న్ పావేల్ 1907లో దక్షిణాఫ్రికాలో జరిగిన బోయర్ యుద్ధాలలో గాయపడిన వారికి సేవ చేయడానికి ప్రారంభించారు. పిల్లలలోని ఉత్సాహం, పట్టుదల, సహనం, స్నేహశీలత చూసిన పావెల్ ఈ ఉద్యమాన్ని యుద్ధాల తర్వాత కుడా కొనసాగించాడు. ఉద్యమంలో చేరిన పిల్లలకు సేవా పద్ధతులను అనిసరించి శిక్షణ ఇస్తారని తెలిపారు. ఆయుధాలు లేకుండా కేవలం కర్రను మాత్రమే వాడుతారనీ, వీరికి సైనికుల వలె ప్రత్యేక దుస్తులు, మెడలోస్కార్ఫ్ ఇంతుందన్నారు. ఈ ఉద్యమంలో చేరిన వారు దళాలుగా ఏర్పడుతారు. ప్రతి దళానికీ ఒక పతాకం, వాయిద్యాలు ఉంటాయనీ, సదా మీ సేవలో ఉంటాం అనే నినాదం ఈ పతాకంపై రాసి ఉంటుందన్నారు. ప్రతి జట్టు ఒక నాయకుడి ఆధీనంలో ఉంటుందన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో విద్యార్థులు స్వచ్ఛందంగా చేరాలనీ, సత్యం పలకడం, కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం, రోగగ్రస్తులకు సేవ చేయడం పోలీస్ వ్యవస్థకు అత్యవసర సమయాల్లో సహాయపడటం ఉంటుందన్నారు. తెలంగాణలో ఆరేండ్లుగా స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమాలు25 మంది డీఓసీలతో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ స్వప్నరాజు, హైదరాబాద్, మెదక్, వరంగల్, కరీంనగర్ డీఓసీలు శ్రీనివాస్, శ్రీలత, శ్రీకాంత్, నరేం కుమార్ గైడ్ మాస్టర్ దుబ్బాక సందీప్ పాల్గొన్నారు.



పాస్టర్ల సంక్షేమానికి కృషి

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షు లు బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-నాచారం

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని పాస్టర్ల సంక్షేమానికి కృషి చేస్తారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మల్లాపూర్ సూర్యనగర్‌లో బీర్షెబా ఏజీ చర్చ్‌లో పాస్టర్స్ ప్రేయర్ వెల్ఫేర్ అసోసియేషన్ 4వ వార్షికోత్స వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని పాస్టర్లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రధాన సమస్య శ్మశాన వాటిక లేకపోవడంతోపాటు విద్య, వైద్య పరంగా ఇబ్బందులు పడుతున్నట్టు తెలిపారు. ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను సక్రమంగా పాస్టర్లు అందించే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాస్టర్లకు గోడ గడియారాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ నాయకులు కటార్ల భాస్కర్, పాస్టర్ ప్రేయర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు టీమోతి, ప్రతినిధులు సురేష్ పాల్, రంగారావు, శాంతిరాజ్, ఆదాం రాజు, గిద్యోన్, స్టీఫెన్, కపాదం, రత్నరాజ్, ప్రసాద్, స్థానిక నాయకులు సంతు యాదవ్, యాదిరెడ్డి, శ్రీశైలం యాదవ్, షబ్బీర్ అలీ, అజిత్, శ్రీరామ్, పరమేష్, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి తప్పకుండా పాటించాలి

నవతెలంగాణ-మేడ్చల్‌కలెక్టరేట్



శాసనమండలి ఎన్నికల ప్రవర్తనా నియమావళి తప్పకుండా పాటించాలనీ, ఈ విషయంలో జిల్లా ఎన్నికల అధికారులైన కలెక్టర్లు ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, ఓటరు తుది జాబితా, బ్యాలెట్ పేపర్ వెరిఫికేషన్ ప్రక్రియల నివేదికలు సకాలంలో పంపించడంపై జిల్లా ఎన్నికల అధికారులు ఎప్పకప్పుడు స్పందించి సకాలంలో చర్యలు తీసుకోవాలని తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుంచి వికాస్ రాజ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న మేడ్చల్ జిల్లాలో జిల్లా కలెక్టర్ కలెక్టర్ అమోయ్ కుమార్ తో వీడియో కాన్ఫరె న్స్‌లో మాట్లాడారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదైన ఉపాధ్యాయుల వివరాలు ముఖ్యంగా ప్రభుత్వ ప్రైవేట్ ఉపాధ్యాయులకు సంబంధించిన వివరాలను మరికొన్ని జిల్లాల్లో ఇవ్వాల్సి ఉందనీ, వాటిని ఆయా జిల్లాల వారు వెంటనే అప్లోడ్ చేయాలని సూచిం చారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడైనా ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు జరిగితే సంబంధిత బృందాలు తక్షణ చర్యలు తీసుకోవాలని వికాస్ రాజ్ ఆదే శించారు. బ్యాలెట్ పత్రాలకు సంబంధించి వెరిఫికేషన్ రిపోర్టు పంపించాలనీ, బ్యాలెట్ బాక్సులను నేరుగా కౌంటింగ్ కేంద్రానికి పంపించే విషయమై వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహారెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్, ఆర్డీవోలు రవి, మల్లయ్య, కలెక్టరేట్ ఏవో వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

'పది' విద్యార్థులకు స్టేషనరీ కిట్లు పంపిణీ



నవతెలంగాణ-కాప్రా

ప్రేరణ ఫౌండేషన్, కుషాయిగూడ లయిన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చర్లపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు స్టేషనరీ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రేరణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శరత్ సుదర్శి మాట్లాడుతూ ప్రతి ఏడాదీ ప్రేరణ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు స్టేషనరీ కిట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. పదోతరగతి పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలనీ, మంచి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. భవిష్యత్ లో మనం ఏం చేయాలో ఈ పదోతరగతే నిర్ణయిస్తుందనీ, విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. ప్రేరణ పేద విద్యార్థుల కోసం అందులోనూ అమ్మాయిలు, మహిళల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తుందన్నారు. సమాజంలో అందరూ సేవా భావాన్ని పెంపొందించుకుంటే మార్పు తీసుకురావచ్చన్నారు. స్టేషనరీ కిట్స్ అందించిన లయిన్స్ క్లబ్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయిన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మధుసుధన్ రెడ్డి, టీసీటీ శేఖర్ రెడ్డి, ప్రేరణ సభ్యులు హేమంత్ రాజు, ప్రవీణ్, లావణ్య, స్కూల్ హెచ్.ఎం.శోభ పాల్గొన్నారు.

మీర్‌పేట హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోనీ పలు కాలనీలకు సంబంధించిన భూగర్భ డ్రయినేజీ వ్యవస్థ, డ్రయినేజీ సీల్ట్, మంచినీటి సరఫరా నిరుపయోగంగా ఉన్న బోర్ల మరమ్మతుల కోసం తగిన చర్యలు తీసుకోవాలని వాటర్‌బోర్డు ఎండీ దాన కిషోర్‌కి ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డితో కలిసి వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. నవతెలంగాణ-కాప్రా



చెరువులో గుర్రపు డెక్క ఆకు తొలగింపు



నవతెలంగాణ-నాచారం

నాచారం డివిజన్ పరిధిలోని ఎర్రకుంట పటేల్‌కుంట చెరువులో ఎఫ్‌టీసీ యంత్రంతో గుర్రపు డెక్క ఆకు తొలగింపు పనులను కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క ఆకు వ్యర్థాలను తొలగించేందుకు ప్రత్యేకమైన ఎఫ్‌టీసీ యంత్రంతో పూర్తిగా తొలగించి చెరువుని సుందరీకరణ చేయనున్నట్టు పేర్కొన్నారు. చెరువులో పేరుకుపోయిన వ్యర్థాలు గుర్రపు డెక్క ఆకుతో దోమలు దుర్వాసన వెదజల్లుతుందని స్థానికుల ఫిర్యాదు మేరకు జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులతో చర్చించి వెంటనే గుర్రపు డెక్క ఆకు తొలగింపు పనులు చేపట్టినట్టు పేర్కొన్నారు. గుర్రపు డెక్క ఆకు తొలగించడంతో దోమల సమస్య దుర్వాసన కొంత మేరకు తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, దాసరి కర్ణ, శివకుమార్, శ్రీరాం సత్యనారాయణ, రామ చందర్, కట్ట బుచ్చి గౌడ్, చంద్రశేఖర్, సువర్ణ సుగుణాకర్, రఫీక్, రవీందర్ రెడ్డి, బాలరాజ్, హరి ప్రసాద్, అర్జున్, ఎంటమాలజీ సూపర్వైజర్ నరసింహ పాల్గొన్నారు.

మల్కాజిగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్‌కు సన్మానం

నవతెలంగాణ-మల్కాజిగిరి



సీపీఐ(ఎం) మల్కాజిగిరి మండల కార్యదర్శి కృపాసాగర్ నాయకత్వంలో డెలిగేషన్, మల్కాజిగిరి పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్‌ని బుధవారం సాదరంగా కలిసి శాలువాతో సన్మానించారు. రవికుమార్ మల్కాజిగిరి పోలీసు స్టేషన్ లో హౌజ్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సన్మానించారు. ఈ సందర్భంగా కృపాసాగర్ మాట్లాడుతూ సీపీఐ(ఎం) నిర్వహించే ప్రజా ఉద్యమాలకు పూర్తి సహకారం ఇవ్వాలని రవికుమార్‌ని కోరారు. పోలీసు స్టేషనుకు వచ్చే కేసులను, చట్ట బద్ధంగా, న్యాయంగా పరిష్కరించాలని కోరారు. అందుకు రవికుమార్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి నర్సింగ్ రావ్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుంటి లక్ష్మణ్, కేవీపీఎస్ నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి అండగా బీఆర్ఎస్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



మృతుడు జనార్ధన్ రావు కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని ఆ పార్టీ సీనియర్ నేత మేకల రాము యాదవ్ అన్నారు. గౌతంనగర్ డివిజన్ పరిధిలోని బూత్ నెంబర్ 91 ఇంచార్జి జనార్ధన్ రావు ఈ నెల 13న బ్రెయిన్, హార్ట్ స్ట్రోక్‌తో మరణించారు. సమాచారం అందుకున్న రాము యాదవ్ బుధవారం మృతుడి ఇంటికి వెళ్లి చిత్ర పటం వద్ద నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనార్ధన్ రావు సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన మృతి బాధాకరమన్నారు. కుటుంబ సభ్యులందరూ ధైర్యంగా ఉండాలని చెప్పారు. నిరంతరం తాము వారికి అండగా ఉంటామనీ, ఏ సహాయం కావాలన్నా వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మోహన రాజు, వేణు యాదవ్, దాస్, మణి, శ్రీకాంత్, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ మేయర్‌కు వినతిపత్రం



నవతెలంగాణ-ఓయూ

రానున్న శబ్ ఏ భరాత్ పర్వదిన సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ ముస్లిం ఖబ్రస్తాన్ కమిటీ సభ్యులు బుధవారం డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డిలను తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఖబరస్తన్ మీద ఉన్న తమ సమస్యలు, గ్రాస్ కటింగ్, వైట్ వాష్,ఆయిల్ పెయింట్ ఎంట్రన్స్, వీధి దీపాలు, రోడ్లు, చెట్టు ట్రిమ్మింగ్ వంటి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఖబ్రస్తాన్‌లో వారి పెద్దలకు పూజలు నిర్వహించి నమాజ్ చదువుతారని తెలిపారు, వారికి కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. డిప్యూటీ మేయర్ స్పందిస్తూ జోనల్ కమిషనర్‌తో మాట్లాడి సమస్యలు పరిష్కరించే విధంగా చూస్తానన్నారు. ఖబరస్థన్ కమిటీ అధ్యక్షుడు ఖాజా మొయిన ఎద్దీన్, వైస్ ప్రెసిడెంట్ యూసుఫ్,అహ్మద్,జనరల్ సెక్రెటరీ ఖలీద్ షాహ్, జాయింట్ సెక్రటరీ ఈక్బాల్, మునవర్ హుస్సేన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆనందం, ఖాజా పాషా, ఒమెర్,యాకూబ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

డ్రయినేజీ సమస్యలపై దృష్టి సారించండి

నవతెలంగాణ-అంబర్‌పేట



జైస్వాల్ గార్డెన్‌లో డ్రయినేజీ సమస్యలపై దృష్టి సారించాలని జైస్వాల్ గార్డెన్ అసోసియేషన్ అధ్యక్షులు చింతల శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. బుధవారం ఆయన పర్యటించి మాట్లాడారు. డ్రయినేజీ పైప్ లైన్ లో మట్టి జమై ఇండ్లలోకి మురికి నీరు వస్తుందని, అధికారులు వెంటనే పూడికతీత పనులు చేపట్టాలని సూచించారు. అలాగే మంచినీటిలో కలుషిత నీటి సమస్యను పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్ఫర్ అసోసియేషన్ కమిటీ చైర్మన్ రాము గౌడ్, ఆలయ కమిటీ చైర్మెన్ ప్రసన్నాంజనేయులు, కాలనీ ప్రతినిధులు అనిల్ చారి,బాలకృష్ణ, వల్లబ్, వినోద్ కుమార్, రాజ్ కుమార్ నరేష్ పాల్గొన్నారు.

ప్రమోషనా.. వస్తది.. వెయిట్ చేయండి..!

- జీహెచ్‌ఎంసీలో ప్రమోషన్లలో వివక్ష
- రోస్టర్ విధానానికి తూట్లు
- సర్కార్ ఆదేశాలు బేఖాతర్
- కమిషనర్‌ను తప్పుదోవపట్టిస్తున్న పరిపాలన విభాగం



నవతెలంగాణ-సిటీబ్యూరో

'ప్రమోషనా..వస్తది వెయిట్ చేయండి. మాకు 15ఏండ్లు పనిచేస్తే వచ్చింది. మీరొచ్చి పదేండ్లు కాలేదు అప్పుడే ప్రమోషనా?' అంటూ పరిపాలన విభాగానికి చెందిన ఓ సీనియర్ అధికారి నాలుగో తరగతి ఉద్యోగులపై అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) పరిపాలన విభాగంలో ఆ అధికారి చెప్పిందే వేదం.. ఆయన ఇచ్చిందే ప్రమోషన్.. లేకుంటే అంతే. ఆయన ఫైల్ పెడితే కమిషనర్, అడిషనల్ కమిషనర్ సైతం ఓకే అనడమే తప్ప ప్రశ్నించడం, పరిశీలించడం ఏమిలేవు. అంతే కాదు ఆయన లేకుంటే జీహెచ్‌ఎంసీ పనిచేయడం కష్టమట. అలాంటి అధికారిపై ఉన్నతాధికారులు సైతం చూసిచూడనట్టు వ్యవహరిస్తున్నారు. కమిషనర్, అడిషనల్ కమిషనర్ అండతోనే సదరు అధికారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని యూనియన్ నేతలు ఆరోపిస్తున్నారు.

ప్రమోషన్లలో వివక్ష

జీహెచ్‌ఎంసీలో పారిశుధ్య కార్మికులు, కమాటి, ఆఫీసు సబార్డినేట్‌లు సైతం 80శాతానికిపైగా దళితులే ఉన్నారు. జీహెచ్‌ఎంసీ పరిపాలనలో, అభివృద్ధిలోనూ వీరి పాత్ర కీలకంగా ఉంది. కాని ప్రమోషన్లలో మాత్రం అధికారులు వివక్ష చూపుతున్నారు. దళితులు ఉంటే పారిశుధ్య కార్మికులనుగాను, కమాటీలు, ఆఫీస్ సబార్డినేట్‌లుగానే ఉండాలని, తమకు నీళ్ల, చాయ్‌లు అందించుకుంటూనే ఉండాలని ఆ అధికారి పైశాచికం ప్రదర్శిస్తున్నారు. తమకు నిబంధనల ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలని ఉన్నతాధికారులను ఎన్నిసార్లు కలిసినా ఫలితంలేదని బాధితులు వాపోతున్నారు.

జీఓ నెం.259 ఉత్తదేనంట..!

రెండేండ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ప్రమోషన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెం.259 జారీచేసింది. కాని ఆ జీఓ జీహెచ్‌ఎంసీలో పనిచేయదని పరిపాలన విభాగం అధికారులు చెబుతున్నారు. ప్రసాదరావు కమిటీ ప్రకారం బల్దియాలో 200 రికార్డు అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని సీనియర్ అధికారులు చెబుతున్నారు. దీంతోపాటు కమాటీలు, ఆఫీస్ సబార్డినేట్‌లకు 100 మందికి రికార్డు అసిస్టెంట్‌లుగా పదోన్నతి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేస్తే 82 మందికి మాత్రమే రికార్డు అసిస్టెంట్‌గా ప్రమోషన్ ఇచ్చారు. రికార్డు అసిస్టెంట్ నుంచి జూనియర్ అసిస్టెంట్‌గా 85, జూనియర్ అసిస్టెంట్ నుంచి సీనియర్ అసిస్టెంట్‌గా 128, సీనియర్ అసిస్టెంట్ నుంచి సూపరింటెండెంట్‌గా 17 మందికి ప్రమోషన్ ఇచ్చారు. ఈ సారి మాత్రం జూనియర్ అసిస్టెంట్ 9, సీనియర్ అసిస్టెంట్ 8, సూపరింటెండెంట్‌గా 12 మందికి ప్రమోషన్ ఇచ్చారు. రికార్డు అసిస్టెంట్‌లకు సంబంధించిన ఊసేలేదు.

ఆయన లేకుంటే నడవదంట

'జీహెచ్‌ఎంసీలో ఆ అధికారి లేకుంటే పరిపాలన నడవదు. ప్రభుత్వం నుంచి వచ్చే అంశాలకు సమాధానం చెప్పడం, ఇతర పనులు ఆయన చూసుకోవాల్సి ఉంటుంది' అంటూ కమిషనర్ చెప్పడం హస్యాస్పదంగా ఉందని యూనియన్ నేతలు అభ్యంతరం వ్యక్తంచేస్తున్నారు. దీంతోపాటు ప్రమోషన్ల విషయంలో అడిషనల్ కమిషనర్‌ను కలవడానికి వెళ్లిన తమను అవమానించారని యూనియన్ నేతలు వాపోతున్నారు. దీంతోపాటు ప్రమోషన్ల విషయంలో జీహెచ్‌ఎంసీ కమిషనర్ లోకేష్‌కుమార్‌ను తెలంగాణ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు కొమ్ముగాళ్ల బాలకష్ణ ఆధ్వర్యంలో కలిశారు. సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినా నేటికి పరిష్కారం కాలేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత వరకు రికార్డు అసిస్టెంట్లకు సంబంధించిన ఫైల్ పెట్టలేదని వాపోతున్నారు.

పార్క్ చేసి ఉంచిన డీసీఎంలో మంటలు



నవతెలంగాణ-ముషీరాబాద్

పార్క్ చేసి ఉంచిన డీసీఎంలో ఒక్కసారిగా మంటలు చెలరేగి దగ్ధమైన ఘటన బాగ్‌లింగంపల్లి ఆర్టీసీ కళా భవన్ సమీపంలో బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే.. ఆర్టీసీ కళా భవన్ సమీపంలో పార్కు చేసి ఉంచిన డీసీఎం (టీఎస్ 12 యూబి 6137)లో అకస్మాత్తుగా మంటలు వచ్చాయి. మధ్యాహ్నం 12.35 గంటల సమయంలో సమాచారం అందుకున్న ముషీరాబాద్ ఫైర్ అధికారులు తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. మంటలు క్యాబిన్ దాటి డీజిల్ ట్యాంక్ వరకూ రాకపోవడంతో పెను ప్రమాదమే తప్పినట్టు అయ్యింది. ఈ సమయంలో పక్కనే మరో డీసీఎం (ఏపీ 09 పై 3262) స్వల్పంగా కాలింది. విషయం తెలుసుకున్న చిక్కడపల్లి పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అయితే, ఎవరైనా కావాలనే చేశారా.. డీసీఎం నుంచే ఏమైనా మంటలు రావడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుందా అనేది తేలాల్సి ఉంది. మంటలు అంటుకున్న రెండు డీసీఎంలు కూడా ఒకే యాజమానికి చెందినవే. యాజమాని షేక్ సద్దాం విలేకరులతో మాట్లాడుతూ సంఘటన ఎలా జరిగిందో తెలీదని.. తనకు ఎవరిపైనా అనుమానం లేదని తెలిపారు. కాగా, ఈ సంఘటనపై చిక్కడపల్లి పోలీసులు ఫిర్యాదు తీసుకుని విచారిస్తున్నారు.

ఎమ్మెల్యే ఆదేశాలు బేఖాతర్

ఇదిలా ఉండగా, ఆర్టీసీ కళాభవన్ నుంచి తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లే ఈ రహదారిలో డీసీఎంల అక్రమ పార్కింగ్‌ను అడ్డు పెట్టుకుని అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్టు, వీటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్ చిక్కడపల్లి పోలీసులకు ఆదేశాలు జారీ చేసినా పట్టించుకోకపోవడం విశేషం. అలాగే బాగ్ లింగంపల్లిలో రాత్రి సమయంలో ద్విచక్ర వాహనాలకు సంబంధించిన బ్యాటరీలను చోరీ అవుతున్నట్టు పలువురు చిక్కడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని విమర్శలున్నాయి.

అరబిందో ఇంటర్నేషనల్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అశోక్‌రెడ్డి, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అశోక్ రెడ్డిలు



నవతెలంగాణ-అంబర్‌పేట

అరబిందో ఇంటర్నేషనల్ స్కూలు ఫైన్‌ల పేరుతో వేల రూపాయలు దందా చేస్తూ విద్యార్థులను వేధిస్తున్నదని.. కావున స్కూల్ గుర్తింపును వెంటనే రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అశోక్ రెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అశోక్ రెడ్డిలు డిమాండ్ చేశారు. బుధవారం అంబర్‌పేటలోని అరబిందో ఇంటర్నేషనల్ స్కూల్ ముందు ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తల్లిదండ్రులు ఫీజులు కట్టడానికి లేట్ అయిందని నెలకు రూ. 2000 నుంచి రూ. 3000 ఫైన్లు వేస్తున్నారని తెలిపారు. అరబిందో ట్రస్ట్ పేరుతో పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైనటువంటి విద్యా అందించడానికి ఈ సంస్థ స్థాపిస్తే ఇప్పుడు ఆ పేరుతో లక్షల రూపాయలు ముక్కు పిండి వసూలు చేస్తున్నారని చెప్పారు. ఏంటి అని యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే డబ్బు ఉన్నవాళ్లు మాత్రమే ఈ స్కూల్లో చదువుకోవాలి డబ్బులేనటువంటి విద్యార్థులకు చదువు వద్దు అని యాజమాన్యం చెబుతోందని ఆరోపించారు. విద్యాశాఖ రూల్స్ ప్రకారము విద్యార్థుల చేత ఫైన్ వసూలు చేయొద్దన్నారు. అలాగే స్కూల్ స్పోర్ట్స్ పేరుతో నెలకు రూ. 1000 నుంచి 2000 వసూలు చేస్తున్నారని తెలిపారు.. మండల విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేస్తే అధికారి కూడా స్కూలు యాజమాన్యానికి అనుగుణంగా మాట్లాడడం జరిగిందని తెలిపారు. కాబట్టి ఇప్పటివరకు విద్యార్థుల చేత వసూలు చేసిన ఫైన్ ఆ తల్లిదండ్రులకు తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షుడు నాగేందర్, స్టాలిన్, ఏసుదాసు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలి



- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు , ఎంపీ ఆర్ కృష్ణయ్య
- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు వినతి పత్రం

నవతెలంగాణ-అడిక్‌మెట్

పెరిగిన ధరల ప్రకారం ఎనిమిది లక్షల మంది ఎస్సీ ఎస్టీ బీసీ కాలేజీ పాఠశాల, రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థుల మెస్ చార్జీలను వెంటనే పెంచాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. బుధవారం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ మెస్ చార్జీలు పెంచాలని ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీ వెల్ఫేర్ ట్రైబల్ వెల్ఫేర్‌కు మంత్రులతో మంత్రివర్గ ఉప సంఘం కమిటీ ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కమిటీ వెంటనే సమావేశం ఏర్పాటు చేసి స్కాలర్‌షిప్, మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలేజీ విద్యార్థుల మెస్ చార్జీలను రూ. 1500 నుండి రూ. 3 వేలకు గురుకుల పాఠశాల విద్యార్థుల ఆహారపు చార్జీలు రూ. 8 నుంచి 10వ తరగతికి రూ. 1100 నుంచి రూ. 2500, మూడవ తరగతి నుంచి ఏడవ తరగతికి రూ. 950 నుంచి రూ.2 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఇంటర్ డిగ్రీ కోర్సులకు రూ. 5500 స్కాలర్‌షిప్, ఇంజనీరింగ్, పీజీ ఇతర కోర్సులకు రూ. 6,500 స్కాలర్షి షిప్ ఇస్తున్నారని.. దీనిని ఒకటే స్లాబ్‌గా పదివేలకు పెంచాలని కోరారు. బీసీ కాలేజీ హాస్టల్ విద్యార్థుల పాకెట్ మనీ రూ. 500 మంజూరు చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ కాలేజీ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రతీ హాస్టల్‌లో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవడానికి వార్తాపత్రికలు మ్యాగజైన్‌లు మంజూరుకు అదనంగా నెలకు రూ. 2000 ఇవ్వాలన్నారు. ఈ డిమాండ్లపై మంత్రి సానుకూలంగా స్పందించారని, మంత్రివర్గ ఉప సంఘం సమావేశం జరిపి ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు సమానంగా పెంచుతామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కష్ణ, భుపేష్ సాగర్ లాల్ కృష్ణ, గొరిగ మల్లేష్, జీలపల్లి అంజి, కోలా జనార్ధన్,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు



రాష్ట్రంలోనే తొలిసారిగా ప్రభుత్వాస్పత్రిలో అరుదైన శస్త్ర చికిత్స..

- 214 కేజీల బరువు గల యువకుడికి సర్జరీ..
- ఉస్మానియా వైద్య బృందాన్ని అభినందించిన ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ-ధూల్ పేట్

హై ఒబేసిటీ 214 కిలోల బరువుతో బాధపడుతున్న యువకుడికి ఉస్మానియా ఆస్పత్రి వైద్యులు సర్జరీ చేసి విజయవంతంగా తొలగించారు. అతి బరువుతో బాధపడుతున్న ఆ యువకుడికి వైద్యులు తమదైన శైలిలో శస్త్ర చికిత్సలు నిర్వహించి బేరియాట్రిక్ సర్జరీతో ఊరట కల్పించారు. ఈ సందర్భంగా ఉస్మానియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి నాగేంద్ర, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ ప్రొఫెసర్ డాక్టర్ సీహెచ్ మధుసూధన్, గ్యాస్ట్రోఎంటరాలజీ ప్రొఫెసర్ రమేష్, అనస్థీషియా హెచ్ఓడీ డాక్టర్ పాండు నాయక్‌లు విలేకరులకు బుధవారం వివరాలను వెల్లడించారు.

నగరంలోని గుడిమల్కాపూర్ ప్రాంతానికి చెందిన 23 ఏండ్ల మునీందర్ చిన్నతనం నుంచే ఊబకాయంతో బాధ పడుతున్నారు. వయసుతో పాటు అతని బరువు కూడా పెరుగుతూ వచ్చింది. నడవడం కూడా కష్టంగా మారింది. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు ప్రయివేటు ఆస్పత్రిలో సంప్రదించగా.. సర్జరీ కోసం రూ.10- రూ.12 లక్షల వరకు ఖర్చవుతుందని చెప్పడంతో.. చివరికి ఉస్మానియా వైద్యులను సంప్రదించారు. అక్కడ వైద్యులు పరీక్షలు నిర్వహించి చికిత్సలు చేశారు. ఆస్పత్రిలో ఎండోక్రైనాలజీ విభాగంలో షుగర్ బీపీ ఉందని చికిత్సలు పొందాడు యువకుడు. స్థూలకాయం పాటు హైపర్ టెన్షన్, బీపీ, షుగర్ వంటి రకరకాల రోగాలు ఉండడంతో చికిత్సలు అందించారు. ఎండోక్రైనాలజీ ప్రొఫెసర్ డాక్టర్ రాకేష్ సాహే, డాక్టర్ నీలవేణి ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి వాటిని కంట్రోల్ చేస్తూ, సర్జరీ చేస్తే బాగుంటుందని సర్జరీ గ్యాస్ట్రాలజీకి కి పంపించారు. 217 కిలోల బరువు ఉన్న వ్యక్తికి ఆపరేషన్ చేయడం అన్నది చాలా క్రిటికల్, అలాంటిది వైద్య బృందం కలిసి సర్జరీ చేశారు. సుమారు రూ. 12లక్షల ఖర్చు అయ్యే ఆపరేషన్‌ను సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, ఎండోక్రైనాలజీ, అనస్తీషియా విభాగాలకు చెందిన దాదాపు 15 మంది వైద్యులు బృందంగా ఏర్పడి యువకుడికి బేరియాట్రిక్ సర్జరీ విజయవంతంగా చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ఈ తరహా చికిత్స చేయడం రాష్ట్రంలోనే తొలిసారని తెలిపారు. రెండు నెలల క్రితం సర్జరీ చేయగా.. ప్రస్తుతం ఆ యువకుడి బరువు 170 కేజీలకు చేరింది. దాదాపు 70 కేజీల వరకు తగ్గుదల కన్పించిందని, మరో 80-90 కేజీలు తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు. విజయవంతంగా సర్జరీ చేసి చికిత్సలు అందించిన వైద్య బృందాన్ని ఆయన అభినందించారు.

గ్యాస్ట్రిక్ బైపాస్ ద్వారా పొట్ట పరిమాణం తగ్గించడంతోపాటు, ఎక్కువ ఆహారం తీసుకోకుండా నియంత్రించేందుకు ఆహారం స్వీకరించే చిన్నపేగును కూడా కొంత మేరకు తగ్గించారు. రెండు నెలల క్రితం ఈ సర్జరీని విజయవంతంగా పూర్తి చేశారు. తర్వాత వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందిస్తూ వచ్చారు. ఆహార పరి మాణం గణనీయంగా తగ్గడంతో సదరు యువకుడి శరీర బరువు కూడా తగ్గుతూ వచ్చింది.

సాధారణంగా బేరియా ట్రిక్ సర్జరీలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో చేయడం చాలా అరుదు. అధిక బరువుతో మునీందర్ మోకాళ్లపై భారం పడటం, మధుమేహం, అధిక రక్తపోటు, ఇతర శారీరక, మానసిక రుగ్మతలకు కారణమవుతున్నందున ఉస్మానియా వైద్యులు మానవీయ కోణంలో స్పందించి యువకుడికి కొత్త జీవితాన్ని ప్రసాదించారు. సర్జరీ సమయంలో పలు ఇబ్బందులు ఎదురైనట్లు వైద్యులు తెలిపారు. మునీందర్ దాదాపు 240 కేజీల బరువు ఉండటంతో ఆపరేషన్ టేబుల్‌పై పడుకోబెట్టడం కూడా కష్టంగా మారిందని, శరీరా నికి రెండువైపులా అదనపు బల్లలు ఏర్పాటు చేసి అతి కష్టం మీద సర్జరీ పూర్తి చేశామన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు వైద్యులను అభినందించారు.

24 నుంచి 26 వరకు ఎలీప్ వీ కార్ట్ ఎగ్జిబిషన్



నవతెలంగాణ- బంజారాహిల్స్

మహిళల అభివృద్ధికి ఎలీప్ వీ కార్ట్ ఎగ్జిబిషన్ ఈనెల 24 నుంచి 26 వరకు మూడు రోజులపాటు నెక్లెస్ రోడ్ లోని పీపుల్స్ ప్లాజాలో జరగనుంది. ఈ సందర్భంగా ఎలీప్ ప్రెసిడెంట్ కే రమాదేవి బుధవారం సోమాజిగూడలోని ప్రెస్ క్లబ్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మీడియాకు వివరాలను వెల్లడించారు. మహిళల అభివద్ధికి వ్యాపారంలో మహిళలను ప్రోత్సహించటం, అనేక రకాల ఉత్పత్తులను తయారు చేసే కర్మాగారాలు పెట్టుకొనేందుకు మహిళలను ప్రోత్సహించటం, అదేవిధంగా ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు ఇప్పించి కర్మాగారాలకు కావాల్సిన స్థలం ఏర్పాటు చేయటం, పనిముట్లు, మిషనరీ ఏవిధంగా కొనుగోలు చేయాలి అనే అంశాలపై మహిళలకు అవగాహన కలిగించి ప్రోత్సహించి, వారిని వ్యాపారస్తులుగా తయారు చేసి, వారు తయారు చేసిన ఉత్పత్తులను మార్కెట్ చేసుకొనేందుకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించటంలో ఎలీప్ ముందు వరసలో ఉందని తెలిపారు. అదే విధంగా ఎగ్జిబిషన్‌లో పాల్గొనే వారికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, వికలాంగులకు నూరు శాతం రాయితీతో స్టాల్ ఏర్పాటుకు అవకాశం ఇస్తున్నామన్నారు. 80 శాతం రాయితీతో జనరల్ కేటగిరి వారు స్టాల్స్ ఏర్పాటు చేసుకోవచ్చని అన్నారు. ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసే స్టాల్స్ ఎక్కువగా గార్మెంట్స్, చేతివత్తుల తయారీ, ఆహార ఉత్పత్తులు, ఆరోగ్యం, బ్యూటీషియన్, ఆభరణాల డిజైన్ , జూట్ మరియు లెదర్ బ్యాగుల ఉత్ప త్తులు, గహ ఉపయోగ ఫర్నిచర్, ఇతర అనేక రకాల ఉత్ప త్తులు, మహిళా వ్యాపారవేత్తలు తయారు చేసిన ఉత్పత్తు లను ఎగ్జిబిషన్‌లో ఉంచుతున్నట్టు వివరించారు. ఎలీప్ వైస్ ప్రెసిడెంట్ దుర్గా భవాని, సెక్రటరీ శ్రీదేవి, పల్లవి జోషి జాయింట్ సెక్రెటరీ, ట్రెజరర్ ఎం మహాలక్ష్మి, ఎగ్జిబిషన్ చైర్‌పర్సన్ బి శైలజ పాల్గొన్నారు.

సిబ్బందికి కనీస వేతనాలు ఇచ్చేదాకా పోరాడుతాం..

- ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

నేషనల్ హెల్త్ మిషన్ స్కీమ్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు నాలుగో తరగతి సిబ్బందికి కనీస వేతనాలు అమలు చేయకుండా శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి, ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం నరసింహ విమర్శించారు. బుధవారం కోఠిలోని ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ కార్యాలయం ముందు భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ.. ఎన్ హెచ్ ఎం స్కీమ్ లో విధులు నిర్వహిస్తున్న కార్మికుల వేతనాలు పెంచేందుకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదని, గత 20 సంవత్సరాలుగా 4వ తరగతి సిబ్బంది అతి తక్కువ వేతనం కేవలం రూ.10, 000తో 12 గంటలు పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన అవుట్‌సోర్సింగ్ జీవో ప్రకారం కార్మికులకు రూ.15,600 రావాల్సి ఉన్నా అధికారులు పట్టించుకోకపోవడంతో వారు శ్రమ దోపిడీకి గురవుతున్నారని తెలిపారు. ప్రైమరీ హెల్త్ సెంటర్లలో ముగ్గురు కార్మికులు పనిచేయాల్సి ఉండగా కేవలం ఇద్దరితో మాత్రమే పని చేయిస్తున్నారని చెప్పారు. 12 గంటలు పని చేయించడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు ఈ సమస్యలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ అండ్ అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమా రాజేష్ కన్నా మాట్లాడుతూ.. నాలుగో తరగతి సిబ్బంది అయిన కాంటినెంట్ వర్కర్స్, స్వీపర్లు, వాచ్‌మెన్, ఆపరేషన్ థియేటర్‌లు, అసిస్టెంట్లు, సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 510, 730 లలో తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. వెంటనే కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎన్‌హెచ్‌ఎం స్కీం కింద పనిచేస్తున్న డీఈవో అందరికీ కూడా ఒకే వేతనం ఉండే విధంగా తగు చర్యలు తీసుకొని న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ అండ్ అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి బాపు యాదవ్, కలమ్మ, రామకష్ణ, శేషమ్మ, సమ్మక్క, దేవరాజ్, పండరి, వెంకటలక్ష్మి, పద్మ సావిత్రి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్ శ్వేతా మహంతికి అందజేశారు.

ద ప్లస్ షాప్ ప్రారంభోత్సవాన్ని ప్రకటించిన అమేజాన్ ఫ్యాషన్

నవతెలంగాణ-హైదరాబాద్: అమేజాన్ ఫ్యాషన్ ద ప్లస్ షాప్ ప్రారం భోత్సవాన్ని ప్రకటించింది. కొత్తగా రూపొందించబడిన స్టోర్ భారతదేశంలోని ప్రముఖ బ్రాండ్స్ నుండి ప్లస్ సైజ్ దుస్తులను అందిస్తోంది. ఫ్యాషన్ లో సమీకృతాన్ని సంబరం చేస్తూ ద ప్లస్ షాప్ తమ ఒంపు సొంపులను గర్వంగా ప్రదర్శించడంలో తమకు సహాయపడే రూపాన్ని సులభంగా కనుగొనడంలో సహాయపడుతుంది. అమేజాన్ ఫ్యాషన్ ఇండియా డైరెక్టర్, హెడ్ సౌరభ్ శ్రీవాత్సవ మాట్లాడుతూ... ప్లస్ సైజ్ శ్రేణి భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఫ్యాషన్ కు తాము ఒక సమీకృత విధానాన్ని తీసుకురావాలని, తమ విభిన్నమైన కస్టమర్స్ అవసరాలు తీర్చాలని కోరుకుంటున్నామన్నారు. ద ప్లసాప్ అన్ని ప్లస్ దుస్తుల అవసరాల కోసం ఏకైక గమ్యస్థానంగా ఆరంభించబడిందన్నారు. గొప్ప విలువ, సౌకర్యానికి సమగ్రమైన షాపింగ్ అనుభవాన్ని అందించడమే తమ లక్ష్యమన్నారు.

లైఫ్ స్టైల్ ద్వారా మీ కోసం ప్రతి స్టైల్స్

నవతెలంగాణ-హైదరాబాద్: లైఫ్‌స్టైల్, లేటెస్ట్ ట్రెండ్‌ల కోసం భారతదేశంలోని ప్రముఖ ఫ్యాషన్ హౌస్, స్టైలిష్ కొత్త కలెక్షన్‌ను లాంచ్ చేసింది, ఇది మీ సమ్మర్ వార్డ్‌రోబ్‌కి సరైన ఎంపికగా మారుతుంది. పూల ప్రింట్లు, ప్రకాశవంతమైన రంగులు లేదా పాస్టెల్ టోన్‌లను ధరించడానికి వేసవి మరియు వసంతకాలం అనువైన కాలం. అక్కడ ఉన్న అధునాతన మహిళలందరికీ, అల్లం మృదువైన ప్యాలెట్‌లలో పాప్ రంగు యొక్క సూచనతో చిక్ సిల్హౌట్‌లను కలిగి ఉంది. బూట్‌కట్ కో-ఆర్డ్ సెట్‌లు స్నేహితులతో బ్రంచ్ ఔటింగ్ కోసం సరైన ఎంపికను చేస్తాయి. బకెట్-లిస్ట్ చేయబడిన బీచ్ హాలిడే కోసం మీరు క్రమబద్ధీకరించిన ఘనపదార్థాలు మరియు బహుళ-రంగు ప్రింట్‌లలో షిఫ్ట్ మరియు కార్సెట్ డ్రెస్‌లు కూడా ఉన్నాయి. మరియు వారి డేట్‌ని చమత్కరించాలని చూస్తున్న వారి కోసం, బోల్డ్ అబ్‌స్ట్రాక్ట్ స్ట్రిప్స్‌లో ఫుచ్‌సియా పింక్ - బ్రైట్ బ్లూ కలర్ కాంబోలు అప్రయత్నంగా స్టైలిష్ ఇంప్రెషన్‌ను అందించే వన్-షోల్డర్‌లతో కూడిన కో-ఆర్డ్ సెట్‌లు ఉన్నాయి.

ఘనంగా ప్రజాపంథా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-అడిక్ మెట్

సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంథా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విద్యా నగర్ లోని మార్క్స్ భవన్ ముందు పార్టీ జెండాను ప్రజా పంథా హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కార్యదర్శి ఎం. హన్మేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హన్మేష్, ఐఎఫ్టియూ నగర అధ్యక్షురాలు యస్.ఎల్ పద్మ మాట్లాడుతూ దేశంలో సమ సమాజ స్థాపన కోసం విప్లవ పార్టీలుగా ఏర్పడి 50 ఏండ్లు గడిచినా, లక్ష్యం వైపు ఒక అడుగు ముందుకు, రెండు అడుగులు వెనక్కిలా అయ్యి తీవ్ర స్థాయిలో నష్ట పోయిందన్నారు. అతివాద పోకడలతో నాయకత్వంను, ప్రజలను పెద్ద స్థాయిలో కోల్పోయామని అన్నారు. దేశంలో విప్లవం రావడానికి, రైతులను, కార్మికులను మమేకం చేసి ఉద్యమించడంలో విఫలమయ్యాయని తెలిపారు. భారతదేశానికి వ ా ర ి ్క ( ) జ ా న ి న్న అ న్వ ం ు ం చ డ ం లో వి ఎ ్ ల వ ం వ ు తా ూ ఉ న్నా వ ం న్నా ర ం . కార్మికులను సమీకరించి, విప్లవానికి సన్నద్ధం చేసే పాత్ర ప్రజాపంథా మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేఎస్ ప్రదీప్, స్వరూప, ఎస్.నాగేశ్వర్ రావు, బోయిన్ పల్లి రాము, వి. కిరణ్, రవి కుమార్, నల్లన్న, రామకష్ణ, లింగం గౌడ్, ఆజాద్, రవి, వరలక్ష్మి, అనిల్, ప్రవీణ్, స్వాతి, సుమంత్, దేవమని, లత, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



మరో కొత్త మైలురాయిని అందుకున్న ఫోన్ పే

నవతెలంగాణ-హైదరాబాద్ : ప్రారంభించిన ఆరునెలల్లోపే రికార్డు స్థాయిగా 20లక్షల స్మార్ట్ స్పీకర్లను పంపిణీ చేశామని భారతదేశపు అగ్రగామి ఫిన్టెక్ వేదిక ఫోన్ పే ప్రకటించింది. దీంతో ఫోన్పే మరో కొత్త మైలురాయిని అందుకున్నట్లు తెలిపింది. ఈ మైలురాయిని చేరుకున్న సందర్భంగా ఫోన్ పే ఆఫ్లైన్ బిజినెస్ విభాగం హెడ్ వివేక్ లోచబ్ మాట్లాడుతూ... రికార్డు సమయంలో దేశవ్యాప్తంగా 20 లక్షలకు పైగా స్మార్ట్ స్పీకర్లను పంపిణీ చేయడం ఫోన్ పే విశిష్టమైన అమలు సామర్థ్యాలను నిరూపిస్తోందన్నారు. ఫోన్ పే ఎల్లవేళలా మర్చంట్ ప్రత్యేక అవసరాలను పరిష్కరించే రీతిలో వినూత్న ఉత్పత్తులకు, ఆఫర్లకు రూపకల్పన చేస్తోందన్నారు. దేశంలోని అన్ని ప్రాంతాలు, నగరాలలో తమ స్మార్ట్ స్పీకర్లు ఎక్కువగా అంగీకరించబడుతుండడం తమకు ఎంతో ఆనందం కలిగిస్తోందన్నారు. తమ సాధనం పనితీరు, బ్రాండ్ ఫోన్పేతో ముడిపడిన విశ్వాసం వల్లనే ఇంత గొప్ప స్థాయిలో తమ స్మార్ట్ స్పీకర్లకు మర్చంట్ల మధ్య గొప్ప ఆదరణ లభించిందన్నారు. తమ మర్చంట్లకోసం కొత్త సాధనాల నిర్మాణాన్ని తాము కొనసాగిస్తూనే, మార్కెట్లో తమ ఉత్పత్తి ప్రత్యేకతను కొనసాగించేందుకు సాధనం హార్డ్ వేర్, సాఫ్ట్ వేర్ సామర్థ్యాలని తాము అభివృద్ధి చేస్తున్నామన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా దామోదర్ రెడ్డి



- ముగిసిన సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

రిటైర్డ్ ఉద్యోగుల సంఘం(టీఎస్‌జీఆర్‌ఈఏ)కు రాష్ట్ర అధ్యక్షులుగా దామోదర్ రెడ్డి ఎన్నికయ్యారు. రెండు రోజుల ఉద్యోగుల సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు బుధవారం రెడ్డి హాస్టల్‌లో ముగిసాయి. బుధవారం జరిగిన అధ్యక్ష పదవి ఎన్నికల్లో దామోదర్ రెడ్డి 540 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. సెక్రటరీ జనరల్‌గా చంద్రశేఖర్ రావును, మిగతా కార్య నిర్వాహక పదవులకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో పెన్షనర్లకు సంబంధించిన దీర్ఘకాలికంగా ఉన్న పలు సమస్యలపై సమగ్రంగా చర్చించి పలు తీర్మానాలు ఆమోదించారు. సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించిన విధంగా ఈహెచ్ఎస్‌ను పూర్తి స్థాయిలో అమలు చేస్తూ ట్రస్ట్ లో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో పాటు టీఎస్‌జీఆర్‌ఈఏ సంఘ ప్రతినిధులను సభ్యులుగా చేర్చాలని కోరారు. కమ్యూటేషన్(సీవీపీ)ని 15 సంవత్సరాల నుంచి 12 సంవత్సరాలకు కుదించాలన్నారు. పెన్షనర్లకు 2డీఆర్ లను వెంటనే ప్రకటించి బకాయిలను ఏక మొత్తంలో చెల్లించాలన్నారు. ప్రతీ నెల ఒకటో తేదిన పెన్షన్ చెల్లించాలని చెప్పారు. టీఎస్‌జీఆర్‌ఈఏకు ప్రభుత్వ గుర్తింపు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. టీఎస్‌జీఆర్‌ఈఏ భవన నిర్మాణానికి నగరంలో వెయ్యి గజాల స్థలం కేటాయించాలన్నారు. సీపీఎస్ విధానం రద్దు చేస్తూ రెగ్యులర్ పెన్షన్ మంజూరు చేయాలన్నారు. అసోసియేట్ అధ్యక్షులుగా వి.విశ్వనాథం, ఉపాధ్యక్షులుగా జి.మోహన్ రెడ్డి, జి.శ్రీనివాస్‌రెడ్డి, పిఆర్.మోహన్, పి.శ్రీహరిరెడ్డి, ఆర్.సీతారామయ్య, వి.భాగ్యలక్ష్మి, కార్యదర్శులుగా పి.శ్యామ్ రావు, టి.ప్రభాకర్, ఎస్.విష్ణువర్ధన్ రెడ్డి, పి.శరత్‌బాబు, ఎబి.విజయలక్ష్మి ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా జి.బక్కారెడ్డి, ఎం.ఈశ్వరయ్య, రఘునాథ్ రెడ్డి, పి నాగేశ్వరరావు, ఎ.లక్ష్మీనరసింహారావు, ట్రెజరర్‌గా ఎ.గంగారెడ్డి, జాయింట్ సెక్రటరీలుగా చందూలాల్ శ్రీవత్సవ్, ఎం.రవీందర్ రెడ్డి, ఎం శంకర్ రెడ్డి, పి.పెంటయ్య, పబ్లిసిటీ సెక్రటరీ బి.ప్రహ్లాద్ రావులను ఎన్నుకున్నారు.

300కు పైగా పాఠశాలలకు విస్తరించాలని యోచిస్తోన్న యులిప్స్

నవతెలంగాణ-హైదరాబాద్: భారతదేశపు ప్రప్రథమ బహుముఖ, బహుళ సామర్థ్య ఒటిటి తరహా శిక్షణా వేదిక యులిప్స్ రాబోయే 3 నెలల్లో భారతదేశం అంతటా 300 ప్లస్ పాఠశాలలను కలుపుకోవడం ద్వారా గొప్ప మైలురాయిని సాధించడానికి సిద్ధంగా ఉంది. ఈ బ్రాండ్ ఇప్పటికే కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ వ్యాప్తంగా 200కు పైగా పాఠశాలలతో చేయి కలిపింది. ఈ సందర్భంగా యులిప్స్ వ్యవస్థాపకుడు, సిఇఒ సుమంత్ ప్రభు మాట్లాడుతూ... విద్యార్థులను అభ్యాసం దిశగా నిమగ్నం చేయడానికి, వారి అభిరుచులను పెంపొందించడానికి భవిష్యత్తులో వారు విజయవంతం కావడానికి అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో సహాయపడటానికి యులిప్స్ డిజైన్ చేయడం జరిగిందన్నారు. ఈ విజయానికి నిదర్శనమన్నారు. విద్యా రంగానికి వినూత్నమైన, సమర్థవంతమైన పరిష్కారా లను అందించడంలో తమ అచంచలమైన నిబద్ధత అన్నారు. ఎప్పటికప్పుడు మారుతున్న లెర్నింగ్ మార్కెట్ దోరణులకు అనుగుణంగా తమ వృద్ధి ప్రణాళికలు ఉంటాయని, తాము చవి చూసిన సానుకూల ఫలితాలు తాము సరైన మార్గంలో ఉన్నామనేదానికి స్పష్టమైన సూచన అన్నారు.

సిటీ చాంఫియన్స్‌ను ప్రారంభించిన జోష్ టాక్స్

నవతెలంగాణ-హైదరాబాద్: ప్రాంతీయ కంటెంట్, అప్‌స్కిల్లింగ్ వేదిక జోష్ టాక్స్ ఇప్పుడు సిటీ చాంఫియన్స్‌ను ప్రారంభించింది. ప్రభావం చూపడంపై దృష్టి సారించిన పెట్టుబడుల సంస్థ ఒమిడ్యార్ నెట్‌వర్క్ ఇండియా (ఓఎన్ఐ) మద్దతు కలిగిన కార్యక్రమమిది. బహుళ మాధ్యమాల ద్వారా చేసే ప్రచారంతో, ఈ కార్యక్రమం ద్వారా అర్బన్ ఛేంజ్‌మేకర్స్, భారతీయ నగరాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తోన్న గ్రాస్ రూట్ సంస్థలను కనుగొనడం, గుర్తించడం, ప్రోత్సహించడం లక్ష్యంగా చేసుకున్నారు.

కుక్కల దాడిలో బాలుడు చనిపోతే కనీసం పట్టించుకోలేదు

నవతెలంగాణ-సిటీబ్యూరో



కుక్కల దాడిలో బాలుడు చనిపోతే ప్రభుత్వం, జీహెచ్ఎంసీ కనీసం పట్టించుకోలేదని కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. అంబర్‌పేట బాలుడిపై కుక్కల దాడి ఘటనపై కాంగ్రెస్ కార్పొరేటర్లు బుధవారం జీహెచ్ఎంసీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేటీఆర్ కుక్క చనిపోతే ఇద్దరి డాక్టర్లని సస్పెండ్ చేసిన ప్రభుత్వం ఒక బాలుడు చనిపోతే కనీసం పట్టించుకోలేదన్నారు. మేయర్ కుక్కలకు తిండి లేకుండా ఉండడం వల్లే కరుస్తున్నాయి అనడం సరికాదన్నారు. కుక్కల నివారణకు జీహెచ్ఎంసీ సరైన చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రభుత్వం, జీహెచ్ఎంసీ వెంటనే స్పందించి బాలుడి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

తొట్టెల కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

నవతెలంగాణ-దుండిగల్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లిలో బుధవారం జరిగిన మల్లంపేట్‌కు చెందిన లావణ్య నీలంరెడ్డి దంపతుల కుమార్తె తొట్టెల కార్యక్రమానికి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, బీఆర్ఎస్ గాజులరామారం డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, నాయకులు జెమ్మి దేవేందర్, లింగం గౌడ్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

కూల్చివేసిన గుడిసెవాసులకు ప్రత్యామ్నాయ ఇండ్లివ్వాలి

నవతెలంగాణ-బంజారాహిల్స్



కూల్చివేసిన గుడిసెవాసులకు ప్రత్యామ్నాయం ఇండ్లు ఇవ్వాలి సీపీఐ(ఎం) ఖైరతాబాద్ జోన్ కార్యదర్శి గోపాస్ కిరణ్ అన్నారు. ఎర్రమంజిల్ లోని రామకృష్ణనగర్‌లో గత 50 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న పేదల ఇండ్ల కూల్చివేత విషయం తెలుసుకొని అక్కడికి సీపీఐ(ఎం) బందం వెళ్లి కూల్చివేసిన ప్రదేశాన్ని పరిశీలించింది. అలాగే బాధితులతో మాట్లాడి పరిస్థితులను తెలుసుకున్నారు. అనంతరం కిరణ్ మీడియాతో మాట్లాడుతూ.. ఇండ్లలో పనులు చేసుకుంటూ,ఆటో డ్రైవర్లుగా రోజువారీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటుంటే మంగళవారం అర్ధరాత్రి పోలీస్ బేటాలియంతో అధికారులు వచ్చి పిల్లలు,అనారోగ్యం తో ఉన్నా చూడకుండా, వృద్ధులు, మహిళలను విచక్షణా రహితంగా బయటికి ఈడ్చి పడేసి ఇండ్లను కూల్చడం దుర్మార్గం అన్నారు. కరెంట్, వాటర్ కనెక్షన్ ఉన్నాయన్నారు. మూడు తరాలుగా ప్రజలు ఉంటున్న ఈ బస్తీకీ ప్రభుత్వం 58 జీవో ప్రకారం రెగ్యులరైజేషన్ చేసి సర్టిఫికెట్స్ ఇచ్చిన తరువాత కూడ ప్రత్యామ్నాయం ఇండ్లు ఇవ్వకుండా ఎలా కూల్చుతారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కూల్చివేతకు ప్రత్యామ్నాయం ఇండ్లు స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ ఇచ్చేవరకు బాధితులను అదే స్థలం లో ఉంచాలని డిమాండ్ చేశారు. లేకుంటే న్యాయం జరిగేవరకు సీపీఐ(ఎం) అండగా ఉండి పోరాడుతుందని హెచ్చరించారు. బాధితులకు ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జోన్ నాయకులు పి శ్రీనివాస్, ఎన్ కొండల్ రావు,రమణ,లింగం,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఐడియల్ కిచెన్ వెజ్ రెస్టారెంట్ ప్రారంభం



నవతెలంగాణ-దుండిగల్

కుతుబుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతినగర్‌లో ఐడియల్ రియల్ కిచెన్ వెజ్ రెస్టారెంట్‌ను స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద, మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ చిట్ల దివాకర్ 3వ డివిజన్ పరిధిలో కిచెన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శివారెడ్డిని అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వెంకట రామయ్య, బాలాజీ నాయక్, జి.శ్రీనివాస్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ జనరల్ సెక్రెటరీ నాగరాజ్ యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సాంబశివ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ దండుగుల స్వామి, బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ దశరథ్, మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి పాల్గొన్నారు.

పార్టీకి నష్టం కలిగిస్తే కఠిన చర్యలు



నవతెలంగాణ-శామీర్‌పేట

పార్టీకి నష్టం కలిగిస్తే ఎంతటి వారికైనా కఠిన చర్యలు తప్పవని కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు నర్సింహారెడ్డి పార్టీ శ్రేణులను హెచ్చరించారు. బుధవారం మూడు చింతలపల్లి మండలం కొల్తూరు గ్రామంలో పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్త పురెల్లి సంతోష్ రెడ్డిని పార్టీ నుంచి గ్రామశాఖ ముక్తకంఠంతో బహిష్కరిస్తున్నట్టు తీర్మానించి మండల అధ్యక్షుడు బొమ్మలపల్లి నర్సింలు యాదవ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు పి.నర్సింహారెడ్డి, సర్పంచ్ నల్ల శిల్పా యాదగిరి, వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి. ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడు పురెల్లి జైపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు అనంత రెడ్డి, వెంకటేష్, సురేష్, మల్లేష్, సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా మాధవరం కాంతారావు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని వివేకానంద నగర్ లో గల చిత్తారమ్మ ఆలయ ప్రాంగణంలో జరిగిన జన్మదిన వేడుకలకు కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ బీజేపీ అధ్యక్షులు హరీష్ రెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు అడ్వైజర్ కమిటీ సభ్యులు, బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు మాధవరం కాంతారావును గజమాలతో సత్కరించారు. అనంతరం శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, పిట్ల మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

టీవీఆర్ మోడల్ స్కూల్‌లో కవలల దినోత్సవం

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



టీవీఆర్ మోడల్ హై స్కూల్ అపురూప కాలనీలో బుధవారం కవలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ టి.వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. కవలలుగా పుట్టడం అదృష్టమన్నారు. మనసులు మనుషులు ఒకే పోలుతో ఉండి ప్రేమాభిమానాలను ఎదుటివారి మనసుని గెలుచుకునే మనస్తత్వాన్ని ఎక్కువగా కలిగి ఉంటారని హితవు పలికారు. కవలలుగా పుట్టినా విద్యార్థిని విద్యార్థులు అందరూ ఆరోగ్యంగా ఉండాలని చక్కటి విద్యావంతులుగా ఎదగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయుల బృందం చప్పట్లతో అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

సూరారం డివిజన్‌లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద పర్యటన

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోనే సూరారం 129 డివిజన్‌లోని "ప్రగతి యాత్ర"లో భాగంగా బుధవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద పర్యటించారు. ఈ మేరకు టీఎస్ఐఐసి కాలనీ మీదుగా పాదయాత్ర చేస్తూ రాజీవ్ గాంధీ నగర్, స్కందనగర్‌లలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి, అక్కడక్కడా నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారు అందుకోవాలని సూచించారు. టీఎస్ఐఐసీ కాలనీలో రూ.3.05 కోట్లతో చేపడుతున్న మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ పనులు, పూర్తయిన రోడ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు చోడ శ్రీనివాస రావు, మన్నే బాలేష్, ప్రధాన కార్యదర్శి సిద్దిక్, మధుమోహన్, ఫెరోజ్, రెహమాన్, నేతిరాజ, దొడ్ల శ్రీనివాస్, ముకుందరావు, సాజిద్, ప్రభుదాస్, మునీర్, బస్తీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి ఎల్లవేళలా ముందుంటా



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధిలోని కైసర్ నగర్ లో శ్రీ రేణుకా ఎల్లమ్మ నల్ల పోచమ్మ ఆలయ అభివృద్ధికి ఎల్లవేళలా ముందుంటానని స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. బుధవారం ఆలయాన్ని దర్శించి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ఆలయ కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఆలయ అభివృద్ధికి తనవంతుగా రూ.2.50 లక్షల విరాళం ప్రకటించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సాయి బాబా, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వాక్య ఆలయ ప్రతిష్ట పండుగలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం 129 డివిజన్ పరిధిలోని స్కంద నగర్ లో పునర్ నిర్మిస్తున్న వాక్య ఆలయం ప్రతిష్ఠలో బుధవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పాల్గొని ఎమ్మెల్సీ రాజేశ్వరరావుతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం క్రైస్తవ సోదరులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కిషన్‌రావు, స్థానిక డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు చౌడ శ్రీనివాస్ రావు, మన్నే బాలేష్, ప్రధాన కార్యదర్శి శిద్దిక్, మధుమోహన్, ఫెరోజ్, రెహమాన్, దొడ్ల శ్రీనివాస్, ముకుందరావు, సాజిద్, ప్రభుదాస్, మునీర్, పాస్టర్ జగన్, తదితరులు పాల్గొన్నారు.

రోజువారీ వాయిదా రుణాలను అందించేందుకు వ్యాపార మిత్ర విడుదల

నవతెలంగాణ-అంబర్‌పేట

సూక్ష్మ చిరు వ్యాపారుల కోసం కొల్లాట్రల్ ఫ్రీ రోజువారీ వాయిదా రుణాలను అందించేందుకు ముత్తూట్ ఫిన్‌కార్ప్ వ్యాపార్ మిత్రను విడుదల చేసింది. ఈ రుణాలను వ్యాపార్ మిత్ర వ్యాపార రుణాలతో వాణిజ్యవేత్తలు, వ్యాపార యజమానులు, స్వీయ ఉపాధి పొందుతున్న వ్యక్తులు వ్యాపార రుణాలను తమ రోజువారీ నగదు ప్రవాహం ఆధారంగా ఎలాంటి అదనపు హామీ అందించనవసరం లేకుండా పొందవచ్చు.ఆదాయ పన్ను రిటర్న్‌పత్రాలను సమర్పించాల్సిన అవసరం లేకుండానే, గతంలో సిబిల్ స్కోర్ రికార్డ్స్ లేకుండానే వ్యాపార రుణాలను పొందవచ్చు. రోజువారీ చెల్లింపు అవకాశంతో రోజువారీ ఆదాయ ప్రయోజనాలను సైతం షాప్ యజమానులు పొందవచ్చు. వడ్డీ కూడా తగ్గించుకునే సదుపాయం ఉండటం వల్ల బ్యాంకు రుణాలతో పోలిస్తే మరింత ఆకర్షణీయంగా వ్యాపార్‌మిత్ర రుణాలను పొందవచ్చు. ఈ నూతన ఉత్పత్తిలో ముందస్తు చెల్లింపు చార్జీలు లేవు. ఏడాదికి మూడుసార్లు రుణాలను రెన్యువల్ చేసుకోవచ్చు. అతి సరళమైన, వేగవంతమైన డాక్యుమెంటేషన్‌తో పాటు రుణాలను వేగవంతంగా వితరణ చేయడం కూడా ఉంటుంది. వ్యాపార మిత్రను ఈ నెల 15వ తేదీన విడుదల చేశారు. దేశవ్యాప్తంగా 3600కు పైగా ముత్తూట్ ఫిన్‌కార్ప్ శాఖల వద్ద ఇది లభ్యమవుతుంది.

26న బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక

నవతెలంగాణ-సిటీబ్యూరో

బ్రైట్‌వే మ్యాట్రీమోని ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీన బ్రహ్మణ వివాహ పరిచయ వేదిక నిర్వహించనున్నట్టు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గల దొడ్డి కొమరయ్య హాల్‌లో నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఆదివారం మధ్యాహ్నం 1.30గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఉంటుందని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఈ కింది నెంబర్లకు 8074129635. 9059797459,7993510091 నెంబర్లను సంప్రదంచాలని నిర్వాహకులు తెలిపారు.

ఏబీఏఎం పూర్వ విద్యార్థులతో జేమ్స్ మాక్ ఇనెర్నిని సమావేశం

నవతెలంగాణ-అంబర్‌పేట



నగరంలోని అలియా బేగ్ అకాడమీ ఆఫ్ మేకప్ (ఏబిఏఎం)కు ప్రముఖ మేకప్ ఆర్టిస్ట్ జేమ్స్ మాక్ ఇనెర్నిని సీనియర్ ఫాకల్టీగా నియమితులయ్యారు. జేమ్స్ ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన మేకప్ ఆర్టిస్టులతో ఒకరు. ఇవా లాంగోరియా, క్యాట్ గ్రహం, యాస్మిన్ ఫిని తదితర హాలీవుడ్ ప్రముఖుల అందరికీ ఆయనే అందాలకు మెరుగులు దిగారు. బీబీసీ, నెట్ఫ్లిక్స్ లాంటి సంస్థలలో గ్లో అప్ సీజన్ 2 విజేతలలో ఆయన ఒకరు. జేమ్స్ మాక్ ఇనెర్నిని మాట్లాడుతూ 'నాకు హైదరాబాద్ అంటే చాలా ఇష్టం. హైదరాబాద్ ఫుడ్ అన్నా. హైదరాబాద్ ప్రాంతం అన్నా.. నాకు చాలా నచ్చుతుంది. ఈరోజు హైదరాబాద్‌లోని అలియా బేగ్ అకాడమీ ఆఫ్ మేకప్ వాళ్ళతో అసోసియేషన్ కావడం నాకు చాలా సంతోషంగా ఉంది' అని తెలిపారు. ఏబీఏఎం పూర్వ విద్యార్థులతో ఈ సందర్భంగా ఆయన బంజారాహిల్స్‌లోని కార్యాలయంలో సమావేశమయ్యారు. నాలుగు రోజుల పాటు 23వ బ్యాచ్ కు మాస్టర్ ప్రోగ్రాం పేరుతో ప్రత్యేక తరగతులను ఇక్కడ నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు ఫిల్మ్/థియేటర్, మేకప్‌లలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఇక్కడ వివరిస్తారు.

కుషాయిగూడ మార్కెట్ వీధిలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్

నవతెలంగాణ-కాప్రా

బీజేపీ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు శక్తి కేంద్రం ఇన్‌చార్జి చల్లా ప్రభాకర్ ఆధ్వర్యంలో చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ మార్కెట్ వీధిలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ పాల్గొని తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో చేసిన అభివృద్ధి పనులను వివరించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో కాప్రా సర్కిల్‌లో దాదాపుగా 12 వాటర్ రిజర్వాయర్లు నిర్మించి ప్రతి వీధికీ, ప్రతి ఇంటికీ మంచినీరు అందేలా చూశారని తెలిపారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణానికి స్థల సేకరణ చేసి నిర్మాణం ప్రారంభించినప్పటికీ పూర్తయిన ఇండ్లను ఇప్పటికీ లబ్ధిదారులకు ఇవ్వలేదన్నారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్ కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులను తీసుకొచ్చి అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని చెప్పారు. చర్లపల్లిలో ఆర్‌ఓబీ నిర్మాణం 2015లో శంకుస్థాపన చేస్తే ఈ రాష్ట్ర ప్రభుత్వం చేతగానితనం వల్ల ఇంకా నిర్మాణం పూర్తికాలేదన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు డి.నాదం సీనియర్ నాయకులు ఎం.లక్ష్మణ్ గౌడ్, ఉప్పల్ మీడియా సెల్ కన్వీనర్ తాళ్ల ఆనంద్ గౌడ్, చర్లపల్లి డివిజన్ మహిళా అధ్యక్షురాలు చంద్రకళ, కుషాయిగూడ పాతబస్తీ చుట్టుపక్కల కాలనీల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

గ్లోబల్ బ్యూటీ బ్రాండ్ రెవ్లాన్ కొత్త ప్యాకేజీ

నవతెలంగాణ-అంబర్‌పేట

గ్లోబల్ బ్యూటీ బ్రాండ్ రెవ్లాన్ హెయిర్ కలర్ ఫిబ్రవరి-మార్చిలో కొత్త ప్యాకేజీని దేశం అంతటా విడుదల చేయనుంది. ఈ కొత్త ప్యాకేజింగ్‌పై మిస్టర్ విల్ పగ్, వైస్ ప్రెసిడెంట్ - ఉమేష్ మోదీ గ్రూప్ (రెవ్లాన్) మాట్లాడుతూ " మూడు దశాబ్దాలుగా రెవ్లాన్ టాప్ స్పీడ్ దేశం అంతటా మిలియన్ల మంది వినియోగదారుల విశ్వసనీయతను పొందింది. పరిశోధన, మా ప్యాకేజింగ్ పునర్ రూపకల్పన ప్రక్రియ వారి అవసరాల పట్ల మా నిబద్ధతకు నిదర్శనం. క్లాస్ మేకప్, పర్సనల్ కేర్ ప్రోడక్ట్‌లను అత్యుత్తమంగా అందిస్తూనే విస్తృత మార్కెట్ వాటాను సాధించడంలో మాకు సహాయపడే సుస్థిరమైన, సానుకూల అభిప్రాయం ద్వారా వినియోగదారుల మద్దతు కోసం మేం ఎదురు చూస్తున్నాం" అని తెలిపారు. టాప్ స్పీడ్ కొత్త ప్యాకేజింగ్ క్యూఆర్ కోడ్‌ను కూడా అందిస్తుంది. ఉత్పత్తి వినియోగ సూచనలు, ముఖ్య ఫీచర్లు, ప్రయోజనాలపై మరింత వివరణాత్మక అవగాహన కోసం దీన్ని స్కాన్ చేయవచ్చు. బ్రాండ్ ఎల్లప్పుడూ వినియోగదారులకు పూర్తి కిట్ - 2 రకాల దువ్వెనలు, గ్లోవ్స్‌తో పాటు కలర్, డెవలపర్, కండీషనర్‌తో అత్యుత్తమ కలరింగ్ అనుభవాన్ని అందించడానికి ప్రయత్నిస్తుంది. కొత్త కష్టమర్లను ఎంచుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు.

రైల్వేల ప్రయివేటీకరణను ఆపాలి

కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలివ్వాలి • హైదరాబాద్ రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ డిమాండ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

భారతీయ రైల్వేలను ప్రయివేటుపరం చేయడాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని హైదరాబాద్ రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు ఎం.వెంకటేష్ డిమాండ్ చేశారు. నేషనల్ పెన్షన్ స్కీమ్ 2004ను రద్దు చేయాలని, పాత పెన్షన్స్ స్కీమ్‌ను అమలు చేయాలని, రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం చట్ట ప్రకారం రూ.18,486 ఇవ్వాలని కోరారు.

సీఐటీయూ జాతీయ కమిటీ పిలుపులో భాగంగా హైదరాబాద్ రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో బుధవారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. స్టేషన్ డిప్యూటీ మేనేజర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎం.వెంకటేష్ మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్దది.. ప్రజల ఆస్తి అయిన భారతీయ రైల్వేను అదానీ, అంబానీ వంటి కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ప్రయత్నాలను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. రైల్వేలు ప్రయివేటుపరం అయితే, ఉద్యోగులకే కాకుండా సామాన్య ప్రజలపై తీవ్రమైన భారాలు పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వే చార్జీలు పెరుగుతాయని, ప్యాసింజర్ రైళ్లను తగ్గించి వందేభారత్ లాంటి ట్రైన్లు పెంచి సామాన్య ప్రజలు రైళ్లల్లో ప్రయాణం చేయలేని పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.

గూడ్స్ రైళ్లను ప్రయివేటు పరం చేయడం వల్ల సిమెంటు, పెట్రోలు, డీజిల్, గ్యాస్, ఎరువులు, పప్పులు, బియ్యం, పండ్లు తదితర నిత్యావసర సరుకుల ధరలు కూడా ఆకాశాన్ని అంటే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రైల్వే కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చట్ట ప్రకారం ప్రతినెలా 7వ తేదీన వేతనాలు ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, సంవత్సరానికి ఈఎల్ లీవులు 18, సీఎల్ లీవులు 12, పండుగ జాతీయ సెలవులు 12 ఇవ్వాలని, ప్రతి కార్మికునికీ పేస్లిప్ ఇవ్వాలని కోరారు. చట్టపర సౌకర్యాలు అమలు చేయని కాంట్రాక్టర్ల లైసెన్సులు రద్దు చేయాలని, వారిని బ్లాక్ లిస్టులో పెట్టాలని అన్నారు. రైల్వేల రక్షణ కోసం రైల్వే ఉద్యో గులు, కాంట్రాక్ట్ కార్మికులు, ప్రజలు ఒక్కతాటిపైకి రావాలని కోరారు. ఈ ధర్నాలో సీఐటీయూ నగర సహాయ కార్యదర్శులు ఎం.సత్యనారాయణరాజు, మధు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ల కోసమే...

- కేంద్రం సహకార సంఘాల ముసాయిదా బిల్లు
- తక్షణమే ఉపసంహరించుకోవాలి: రౌండ్‌టేబుల్ సమావేశంలో టి సాగర్, నంద్యాల డిమాండ్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

దేశంలోని సహకార వ్యవస్థ మొత్తాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకే కేంద్ర ప్రభుత్వం 'బహుళ రాష్ట్ర సహకార సంఘాల బిల్లు-2022ను తీసుకొచ్చిందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్, ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి విమర్శించారు. దాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆ బిల్లులోని సహకార సంఘాల నమూనా నియమ నిబంధనలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా రూపొందించారని విమర్శించారు. బుధవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఇదే అంశంపై రౌండ్ టేబుల్ నిర్వహించారు. ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంతల చంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సాగర్, నంద్యాల మాట్లాడుతూ రాష్ట్ర జాబితాలో సహకార సంఘాలను తమ చేతిల్లోకి లాక్కునేందుకు మోడీ సర్కారు ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. ఇది రాజ్యాంగంలోని ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఇప్పటికే అనేక రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకించాయని గుర్తు చేశారు. ఉనికిలో ఉన్న ప్రాథమిక సహకార సంఘాలు బహుళ రాష్ట్ర సహకార సంఘాల్లో కలిసేలా ఈ బిల్లు అవకాశం కల్పించిందన్నారు. సహకార సంఘాల ఎన్నికలకు కేంద్రమే యంత్రాంగాన్ని సిద్ధం చేస్తుందన్నారు. ఈ నిర్ణయం తీసుకునేటప్పుడు కనీసం రాష్ట్రాలను సంప్రదించలేదని విమర్శించారు. సహకార బ్యాంకుల్లో ఉన్న లక్షల కోట్ల డిపాజిట్లను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు అప్పజెప్పేందుకు ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. వ్యవసాయ, మత్స్య, గొర్రెల మేకల పెంపకం, పాడి రైతుల సహకార సంఘాలన్నింటిలోనూ సామాన్య రైతులు భాగస్వాములుగా ఉన్నారని తెలిపారు. రిజర్వ్ బ్యాంక్ నిబంధనల ప్రకారం 18శాతం వ్యవసాయ రంగానికి రుణాలు ఇవ్వాలనే నిబంధన ఉన్నప్పటికీ కనీసం 10 నుంచి 12శాతం కూడా ఇవ్వడం లేదన్నారు. ఈనేపథ్యంలో రైతులకు ఉపయోగకరంగా ఉన్న సహకార బ్యాంకులను కార్పొరేట్లకు అప్పజెప్పేందుకు కేంద్రం కుట్ర చేస్తున్నదని ఆందోళన వెలిబుచ్చారు. ఇలాంటి బిల్లులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై జిల్లా, మండల స్థాయిలో రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సులు, సభలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ అరిబండి ప్రసాదరావు, సహకార విద్యాపీఠం నాయకులు భూమన్న, డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శంకర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్‌రాములు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు ఎండీ సర్దార్,ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం. ధర్మానాయక్, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి అమీర్‌పేట్ మల్లేష్ తదితరులు మాట్లాడారు.

సమిష్టిగా రాణిస్తేనే..

నేడు ఆస్ట్రేలియాతో సెమీస్‌లో ఢీ
ఐసిసి మహిళల టి20 ప్రపంచకప్

కేప్‌టౌన్: దక్షిణాఫ్రికా వేదికగా జరుగుతున్న ఐసిసి మహిళల టి20 ప్రపంచకప్‌లో భారత జట్టు కఠిన పరీక్షను ఎదుర్కోబోతోంది. గురువారం జరిగే తొలి సెమీస్‌లో భారత మహిళలజట్టు ఐదుసార్లు టైటిల్ విజేత, డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాతో తలపడనుంది. గ్రూప్-1 నుంచి ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, గ్రూప్-2 నుంచి ఇంగ్లండ్, భారత్‌జట్లు సెమీస్‌కు చేరాయి. దీంతో గ్రూప్-2లో రెండోస్థానంలో ఉన్న భారతజట్టు గ్రూప్-1లో అగ్రస్థానంలో నిలిచిన ఆస్ట్రేలియాతో అమీతుమీ తేల్చుకోనుంది. భారత మహిళలజట్టు తొలిసారి టైటిల్‌ను చేజిక్కించుకోవాలంటే ప్రధాన అడ్డంకిగా ఉన్న ఆస్ట్రేలియాను సెమీస్‌లో ఓడిస్తేనే ఆ ఛాన్స్ దక్కనుంది. ఇక టి20 ప్రపంచకప్‌లో భారత్ సెమీస్‌కు చేరడం ఇది నాల్గోసారి మాత్రమే. 2020లో రన్నరప్‌గా నిలిచిన భారత్.. 2009, 2010లలో సెమీస్‌లో ఓటమిపాలైంది.

దక్షిణాఫ్రికాకు జాక్‌పాట్..

గ్రూప్-1 ఆఖరి లీగ్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా జట్టు బంగ్లాదేశ్‌పై 10వికెట్ల తేడాతో గెలిచి సెమీస్‌కు చేరింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన బంగ్లా మహిళలజట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 113పరుగులు చేసింది. ఛేదనలో దక్షిణాఫ్రికా మహిళలజట్టు 17.5ఓవర్లలో 117పరుగులు చేసి ఘన విజయం సాధించింది. దీంతో ఈ గ్రూప్‌లో దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ 4పాయింట్లతో సమంగా నిలిచాయి. కానీ దక్షిణాఫ్రికా(+0.738) రన్‌రేట్‌తో 2వ స్థానంలో, న్యూజిలాండ్(+0.138) రన్‌రేట్‌తో 3వ స్థానంలో నిలిచాయి. 24న జరిగే రెండో సెమీస్‌లో దక్షిణాఫ్రికా జట్టు ఇంగ్లండ్‌తో తలపడనుంది.

ఇంగ్లండ్ ప్రపంచ రికార్డు

ఇంగ్లండ్ జట్టు పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో ప్రపంచ రికార్డు నమోదుచేసింది. టి20 ప్రపంచకప్ చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన జట్టుగా రికార్డు నెలకొల్పింది. గ్రూప్-2 ఆఖరి లీగ్ మ్యాచ్‌లో భాగంగా మంగళవారం రాత్రి తొలిగా బ్యాటింగ్ దిగిన ఇంగ్లండ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 213పరుగులు చేసింది. నాట్ స్కీవర్ బ్రంట్(81), వ్యాట్(59) అర్ధ సెంచరీలతో మెరిసారు. ఛేదనలో పాక్ జట్టు నిర్ణీత ఓవర్లు పూర్తయ్యేసరికి 9వికెట్లు కోల్పోయి 99పరుగులు మాత్రమే చేయగల్గింది. దీంతో ఇంగ్లండ్ 114పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

డబ్ల్యూపిఎల్ టైటిల్ స్పాన్సర్‌గా టాటా గ్రూప్

ముంబయి: మహిళల ప్రిమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్) టైటిల్ హక్కులను టాటా గ్రూప్ దక్కించుకుంది. ఈ లీగ్ ఐదు సీజన్లకు కూడా ఈ కంపెనీయే స్పాన్సర్‌గా ఉండనుది. 2027 జూలై వరకు టాటా గ్రూప్ టైటిల్‌స్పాన్సర్‌గా కొనసాగుతుంది. డబ్ల్యూపీఎల్ టైటిల్ స్పాన్సర్‌షిప్ హక్కులను టాటా కంపెనీ దక్కించుకున్న విషయాన్ని బుధవారం బిసిసిఐ అధికారింగా ధ్రువీకరించింది. ఈమేరకు ట్విట్టర్‌లో పోస్ట్ చేసింది. 'మహిళల ప్రీమియర్ లీగ్ ఆరంభ సీజన్ టైటిల్ స్పాన్సర్‌షిప్ హక్కులను టాటా గ్రూప్ దక్కించుకుందని చెప్పడానికి చాలా సంతోసిస్తున్నా. వాళ్ల మద్దతుతో మహిళా క్రికెట్‌ను మరో స్థాయికి తీసుకెళ్తామనే నమ్ముతున్నాం' అని బిసిసిఐ సెక్రటరీ జై షా ట్వీట్ చేశారు. టాటా గ్రూప్ ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్) టైటిల్ స్పాన్సర్‌గా ఉన్న విషయం తెలిసిందే. డబ్ల్యుపిఎల్ మీడియా హక్కులను ఐదేళ్ల కాలానికి వైకోమ్-18 సంస్థ చేజిక్కించుకుంది.

యుపి వారియర్స్ కెప్టెన్‌గా హీలీ

డబ్ల్యుపిఎల్ ఆరంభ సీజన్ యుపి వారియర్స్ జట్టు కెప్టెన్‌గా ఆస్ట్రేలియాకు చెందిన అలేసా హీలీ ఎంపికైంది. ఈ విషయాన్ని యుపి వారియర్స్ ఫ్రాంఛైజీ ట్విటర్ వేదికగా వెల్లడించింది. ఇక ఆస్ట్రేలియా వికెట్ కీపర్, బ్యాటర్ అయిన హీలీ.. 139 టి20ల్లో ఆస్ట్రేలియా తరఫున ప్రాతినిధ్యం వహించి 2,500కు పైగా పరుగులు చేసింది. ఇందులో ఒక సెంచరీ సహా 14 అర్ధసెంచరీలు ఉన్నాయి. అలాగే వికెట్ కీపర్‌గా 110మంది ప్లేయర్స్‌ను ఔట్ చేసింది.


యుపి జట్టు: హీలీ(కెప్టెన్), ఎక్లేస్టోన్, దీప్తి శర్మ, మెక్‌గ్రాత్, ఇస్మాయిల్, అంజలి శర్వాణి, రాజేశ్వరి గైక్వాడ్, పార్శవీ చోప్రా, శ్వేతా సెహ్రావత్, యశశ్రీ, కిరణ్ నావ్‌గేర్, హర్రిస్, దేవిక వైద్య, లారెన్ బెల్, లక్ష్మీ యాదవ్, సిమ్రన్ షేక్.



జడేజాకు అగ్రస్థానం

ఐసిసి టెస్ట్ ఆల్‌రౌండర్ల జాబితా విడుదల

దుబాయ్: అంతర్జాతీయ క్రికెట్‌మండలి (ఐసిసి) తాజా ఆల్‌రౌండర్ల జాబితాలో రవీంద్ర జడేజా అగ్రస్థానానికి ఎగబాకాడు. అలాగే టాప్-5లో ఏకంగా ముగ్గురు ఆల్‌రౌండర్లు దక్కించుకున్నారు. ఐసిసి తాజా ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో రవీంద్ర జడేజా(406 పాయింట్లు) టాప్‌లో నిలువగా.. రవిచంద్రన్ అశ్విన్(376 పాయింట్లు)2వ స్థానంలో నిలిచాడు. ఇదే క్రమంలో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో నిలకడగా రాణిస్తున్న అక్షర్ పటేల్(283 పాయింట్లు) ఐదో స్థానానికి ఎగబాకాడు. ఐసిసి ఆల్‌రౌండర్ ర్యాంకింగ్స్‌లో ముగ్గురు భారత క్రికెటర్లు చోటు దక్కించుకోవడం ఇదే తొలిసారి. ఐసిసి టెస్టు బౌలర్ల జాబితాలో అశ్విన్ (864 పాయింట్లు) రెండో స్థానంలో ఉండగా.. ఇంగ్లండ్ పేసర్ జేమ్స్ ఆండర్సన్ (866 పాయింట్లు)కు అగ్రస్థానానికి ఎగబాకాడు.



పవన్‌కళ్యాణ్, సాయిధరమ్ తేజ్

మెగా మల్టీస్టారర్ మొదలైంది

టాలీవుడ్‌లో ఓ క్రేజీ మెగా మల్టీస్టారర్ ప్రాజెక్ట్ స్టార్ట్ అయ్యింది. దీంతో మెగా అభిమానులు ఫుల్ ఖుషీలో ఉన్నారు. పవన్‌కళ్యాణ్, ఆయన మేనల్లుడు సాయిధరమ్ తేజ్ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న ఈ సినిమాని దర్శకుడు, నటుడు సముద్రఖని దర్శకత్వం వహిస్తున్నారు. తమిళంలో ఘన విజయం సాధించిన 'వినోదాయ సిద్ధం' చిత్రానికి రీమేక్‌గా ఈ ప్రాజెక్ట్‌ని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై నిర్మాతలు టి.జి.విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల నిర్మిస్తున్నారు. బుధవారం ఈ చిత్ర షూటింగ్‌లో పవన్‌కళ్యాణ్, సాయిధరమ్ తేజ్ కాంబినేషన్‌లో కొన్ని కీలక సన్నివేశాల చిత్రీకరణను ఆరంభించారు.

పోలీస్ ఫ్యామిలీని టచ్ చేస్తే..

అల్లరి నరేష్ హీరోగా విజయ్ కనకమేడల దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'ఉగ్రం'. 'నాంది' వంటి సూపర్ హిట్ తర్వాత ఈ ఇద్దరి క్రేజీ కాంబినేషన్‌లో వస్తున్న రెండో చిత్రమిది. షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి, హరీష్ పెద్ది నిర్మిస్తున్నారు. సమ్మర్‌లో సినిమాను విడుదలకు సన్నాహాలు చేస్తున్న మేకర్స్ బుధవారం టీజర్‌ను విడుదల చేసి, ప్రమోషన్స్‌ను ప్రారంభించారు. టీజర్ లాంచ్ ఈవెంట్‌కి ముఖ్య అతిథిగా విచ్చేసిన హీరో నాగ చైతన్య టీజర్‌ని రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా నాగచైతన్య మాట్లాడుతూ,"ఉగ్రం' టీజర్ చూసిన వెంటనే అదిరిపోయిందనిపించింది. నరేష్‌ని చూసి స్టన్ అయిపోయాను. 'నాంది' తర్వాత నరేష్ మళ్ళీ అలాంటి ఇంటెన్స్ రోల్ చేయడం చాలా ఆనందంగా ఉంది. 'అల్లరి'తో మొదలుపెట్టి ఈ రోజు 'ఉగ్రం'తో వస్తున్నారు. ఇదొక అద్భుతమైన ప్రయాణం. ఆయనకి అభినందనలు. విజయ్, నరేష్ కాంబినేషన్ ఒక బ్రాండ్‌లా పడిపోయింది. ఈ టీజర్ చూస్తే నెక్స్ట్ లెవల్ అనిపించింది. వీరి కాంబినేషన్‌లో మరిన్ని సినిమాలు రావాలి. అన్ని డిపార్ట్‌మెంట్స్ అద్భుతంగా పని చేశారు. ఈ సినిమా పెద్ద బ్లాక్ బస్టర్ కావాలి' అని చెప్పారు. 'ఒక నటుడిని దర్శకుడు ఎంత నమ్మితే అన్ని మంచి విజయాలు వస్తాయి. మా నాన్నగారు నన్ను నమ్మినపుడు వరుస విజయాలు వచ్చాయి. క్రిష్ నమ్మినపుడు గమ్యం, సముద్రఖని నమ్మినపుడు శంభో శివ శంభో.. ఇలా మంచి సినిమాలు వచ్చాయి. దీని తర్వాత 'నాంది'తో విజయ్ నాకు కొత్త రూటు చూపించారు. మా కాంబినేషన్‌లో సినిమాలు వస్తూనే ఉంటాయి' అని హీరో అల్లరి నరేష్ చెప్పారు. 'మనకు తెలియకుండానే కన్నీళ్ళు వచ్చే సినిమా, ఆనందం ఇచ్చే సినిమా, కోపం తెప్పించే సినిమా' అని రచయిత అబ్బూరి రవి తెలిపారు.

> 'నాంది' మాదిరిగానే ఈ సినిమా కూడా అంతే నిజాయితీగా ఉంటుంది. ఒక నిజాయితీ గల పోలీసు అధికారి కుటుంబాన్ని టచ్ చేస్తే ఎలా ఉంటుందో ఈ సినిమాలో చూపిస్తున్నాం. మరోసారి నమ్మి అవకాశం ఇచ్చిన నరేష్‌కి, కథని నమ్మి ఎక్కడా రాజీపడకుండా నిర్మిస్తున్న సాహుకి, హరీష్‌కి, కథ ఇచ్చిన వెంకట్‌కి, సంగీతం అందించిన శ్రీ చరణ్‌కి, డైలాగ్స్ రాసిన అబ్బూరి రవికి, డీవోపీ సిద్‌కి, ఆర్ట్ బ్రహ్మకడలికి థ్యాంక్స్.
>
> **- దర్శకుడు విజయ్ కనకమేడల**



అల్లరి నరేష్, నాగ చైతన్య

అలరిస్తున్న మళ్ళీ.. మళ్ళీ

అఖిల్ అక్కినేని, దర్శకుడు సురేందర్ రెడ్డి క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'ఏజెంట్'. ఈ వేసవి సీజన్‌లో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌లో ఒకటిగా ఏప్రిల్ 28న ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతున్నారు.

హిప్ హాప్ తమిళ సంగీతం సమకూరుస్తున్న ఈ చిత్రంలోని మొదటి సింగిల్ 'మళ్ళీ మళ్ళీ' పాటని మేకర్స్ బుధవారం విడుదల చేయగా, ఈ పాటను అక్కినేని ఫ్యాన్స్ ట్విట్టర్ ద్వారా రిలీజ్ చేశారు. ఈ పాట విడుదల నేపథ్యంలో మొదటిసారిగా అఖిల్ ట్విట్టర్ స్పేస్‌లలో అభిమానులతో ఇంటరాక్ట్ అయ్యారు.

'యూనిక్ స్టయిల్‌లో లాంచ్ చేసిన ఈ పాట ఇప్పటికే ప్రోమో వెర్షన్‌తో ప్రజాదరణ పొందింది. పూర్తి వెర్షన్ విన్నర్‌గా నిలిచింది. ఈ ఫుట్-ట్యాపింగ్ నెంబర్‌కి క్లాసిజం టింజ్ ఉంది. మైల్డ్ బాస్ వర్క్ పాటకు హైలెట్. హిప్-హాప్ తమిళ వినగానే, ఆకట్టుకునే నెంబర్‌ని కంపోజ్ చేశారు. అఖిల్ ఈ పాటలో లవ్లీ ఎక్స్ ప్రెషన్స్, ఎట్రాక్టివ్ డ్యాన్స్‌మూవ్స్‌తో ఆకట్టుకుంటే, సాక్షి వైద్య అందంగా కనిపించింది. బ్యూటీఫుల్ ఫారిన్ లోకేషన్స్‌లో షూట్ చేసిన విజువల్స్ కళ్లు చెదిరేలా ఉన్నాయి. సురేందర్ రెడ్డి మునుపెన్నడూ చూడని క్యారెక్టర్‌లో అఖిల్‌ని ప్రెజెంట్ చేస్తున్నారు. మమ్ముట్టి కీలక పాత్ర చేస్తున్నారు. సురేందర్ 2 సినిమా పతాకాలపై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేస్తున్నారు' అని చిత్రయూనిట్ తెలిపింది.



అఖిల్, సాక్షి వైద్య

నవచిత్రం

ట్రెండ్ క్రియేట్ చేసే సినిమా



గీతానంద్, విశ్వక్‌సేన్

గీతానంద్, నేహా సోలంకి హీరో, హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 'గేమ్ ఆన్'. ఏ కస్తూరి క్రియేషన్స్ ప్రొడక్షన్, గోల్డెన్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై దయానంద్ దర్శకత్వంలో రవి కస్తూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు.

మంగళవారం ఈ చిత్ర టీజర్ రిలీజ్ ఈవెంట్‌లో ముఖ్య అతిథిగా హాజరైన విశ్వక్ సేన్ టీజర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్మాత రవి కస్తూరి మాట్లాడుతూ, 'ఈ సినిమాను ఓ పాపలాగా కేర్ తీసుకుని మరీ సినిమా చేశాం. టీజర్‌లోని విజువల్స్ మీకు నచ్చాయని భావిస్తున్నాను. మూవీ ఓ ట్రెండ్ క్రియేట్ చేస్తుందనే నమ్మకం ఉంది' అని తెలిపారు.

'ఇది రెగ్యులర్ మూవీ కాదు. సినిమా తప్పకుండా హిట్ అవుతుందనే కాన్ఫిడెంట్‌గా ఉన్నాం. మా మూవీ ఓ మార్క్ క్రియేట్ చేస్తుందని అనుకుంటున్నాను. ఇందులో ఉన్న యాక్షన్, రొమాన్స్, ఎమోషన్స్ ఆకట్టుకుంటాయి. యూనిక్ పాయింట్ ఉన్న కథ' అని డైరెక్టర్ దయానంద్ అన్నారు. విశ్వక్ సేన్ మాట్లాడుతూ, '2013 టైమ్‌లో నేను, దయానంద్ 5డీ కెమెరాలతో షార్ట్ ఫిలింస్ చేసి మా ఐడియాస్‌ను షేర్ చేసుకుంటుండేవాళ్లం. ఇప్పుడు తను కూడా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టాడు. గీతానంద్, దయానంద్‌లకు ఈ సినిమా చాలా పెద్ద విజయాన్ని సాధించాలి. నిర్మాత రవి మా కాలేజ్‌లోనే చదివారు. టీజర్ చాలా ఉంది. రొటీన్ సినిమా అయితే కాదు. కచ్చితంగా ప్రేక్షకులు థ్రిల్ అవుతారు' అని తెలిపారు.

'ఈ చిత్ర టీజర్ చూడగానే విశ్వక్ ఫోన్ చేసి టీజర్ లాంచ్ చేస్తానని అన్నారు. అందుకు ఆయనకు స్పెషల్ థాంక్స్. ఈ సినిమా ఫలానా అని స్పెషల్ లేబుల్స్ అని ఇవ్వలేను. ఎందుకంటే ఇదొక కంప్లీట్ ప్యాకేజ్ మూవీ. ఇన్‌టెన్స్ క్యారెక్టర్స్ మధ్య జరిగే ఎమోషనల్ జర్నీ ఇది' అని హీరో గీతానంద్ అన్నారు.

అమ్మ.. నువ్వే కావాలి

ఆమని, మానస్ తల్లీకొడుకులుగా నటించిన ఎమోషనల్ హార్ట్ టచింగ్ సాంగ్ 'నువ్వే కావాలి అమ్మ'. మౌనీస్ కుమార్ కల్ల సంగీత సారథ్యంలో, సందీప్ సన్ను దర్శకత్వంలో ఈ పాటను జ్యోతి కున్నూరు నిర్మించారు.

'మా' ఇసి మెంబర్ శైలజ, ఆమని, పద్మిని నాగులపల్లితోపాటు నిర్మాత జ్యోతి కున్నూరు ఈ పాటను నివ్రితి వైబ్స్ యూట్యూబ్ ఛానల్ ద్వారా విడుదల చేశారు.

మాదాల రవి, ఫిల్మ్ ఛాంబర్ ప్రెసిడెంట్ బసిరెడ్డి, నిర్మాత బెక్కం వేణుగోపాల్, మ్యూజిక్ డైరెక్టర్స్ రఘు కుంచె, మదీన్, కాశర్ల శ్యామ్, హీరో సుధాకర్, ఈ సి మెంబర్ శ్రీనివాస్, కాసర్ల శ్యామ్, శ్రీని ఇన్ఫ్రా శ్రీను, బిగ్ బాస్ ఫేమ్ హారిక, సింగర్ మధు ప్రియ, హాక్సా ఖాన్, తదితరులతో పాటు సాంగ్ చేసిన టీం అందరూ ఈ వేడుకలో పాల్గొన్నారు.

నివృతి వైబ్స్ నిర్మాత జ్యోతి కున్నూరు మాట్లాడుతూ, 'మానస్‌తో మేం చేసిన "జరీ జరీ" సాంగ్ చాలా బాగా హిట్ అయింది. ఆమని, మానస్‌తో తాజాగా మేం తీసిన ఈ 'అమ్మ..' పాటను అందరూ ఆదరించాలని కోరుతున్నాను. మా ద్వారా ఇంత మంచి పాటలు రావడానికి కారణం మా టీమ్ ఎఫెర్ట్. మరిన్ని మంచి పాటల కోసం ప్రయత్నిస్తున్నాం' అని చెప్పారు. 'అమ్మ సెంటిమెంట్‌తో సాగే ఈ పాట చాలా బాగా వచ్చింది' అని ఆమని అన్నారు.

దర్శకుడు సందీప్ మాట్లాడుతూ,'ఆమని, మానస్ బాగా చేశారు. మంచి లిరిక్స్ ఇచ్చిన రంజిత్‌కి, నివృతి వైబ్స్‌వారికి థ్యాంక్స్' అని చెప్పారు.



మానస్, ఆమని, జ్యోతి కున్నూరు

ఘనంగా కె. విశ్వనాథ్ జయంతి

'తెలుగు చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వ సహకారం ఎప్పటికీ ఉంటుంది' అని తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.

బుధవారం హైదరాబాద్‌లోని సాంస్కృతిక కళా సంస్థ ఆకృతి నిర్వహణలో, వెస్ట్ మారేడ్ పల్లిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో దర్శక దిగ్గజం కె.విశ్వనాథ్ 93వ జయంతిని వైభవంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,'కె విశ్వనాథ్ తెలుగు చలన చిత్ర దశ, దిశలను మహోన్నత శిఖరాలకు చేర్చిన మహనీయుడు. ఎందరో కళాకారులు విశ్వనాథ్ చిత్రంలో ఒక్కసారైనా నటించాలని కలలు కంటారు. అలాగే ఒక్క చిత్రంలో నటించిన 'సప్తపది' సబితకు ఆయనతో పనిచేసిన మధుర స్మృతులు ఎల్లకాలం గుర్తుండి పోతాయి' అని అన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన తెలంగాణ చలన చిత్ర అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ కూర్మా చలం మాట్లాడుతూ,'స్వతహాగా మంచి నర్తకి అయిన సబిత 'సప్తపది' చిత్రంలో తమ సహజ నటనను ప్రదర్శించారు. 'శంకరా భరణం', 'సప్తపది' చిత్రాల తరువాత సంప్రదాయ కళలైన నృత్యం, సంగీతాలను కళాకారులు తమ వృత్తిగా స్వీకరించి ముందుకు వెళ్ళడం విశేషం' అని చెప్పారు. ఈ వేడుకకు ఆకృతి సుధాకర్ స్వాగతం పలుకగా, పలువురు సినీ, రాజీకయ కళాభిమానులు పాల్గొని, దర్శక దిగ్గజం కె.విశ్వనాథ్ ప్రతిభని కొనియాడారు.

ఈ వేడుకలో 'సప్తపది' చిత్ర కథానాయిక సబితను మంత్రి శాలువా, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు.



సబిత, మంత్రి తలసాని, అనిల్ కూర్మాచలం

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.